ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, ONGOLE, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-8-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 189, పేజీలు : 12 వెల : 6.50

## కేబినెట్ విస్తరణకు షిండే నిర్ణయం
9లో

## కొత్త ఉపరాష్ట్రపతి 11న ప్రమాణం



ఆదివారం శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఎస్‌ఎస్‌ఎల్‌వీ డీ1 రాకెట్ దూసుకెళుతున్న దృశ్యం

# దూసుకెళ్లింది.. దిశ మారింది

### ఎస్‌ఎస్‌ఎల్‌వి డి-1 ప్రయోగం విఫలం
### సిరీస్‌లో తొలి గండం తప్పలేదు
### సెన్సార్ సమస్యల వల్లే ఫెయిల్యూర్
### సరిదిద్దుకొని ఎస్‌ఎస్‌ఎల్‌వి డి-2 త్వరలో ప్రయోగిస్తాం
### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడి

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/ శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలకు ఇది ఎదురుదెబ్బ. బాహుబలి వంటి అతిపెద్ద రాకెట్లను అలవోకగా అంతరిక్షంలోకి పంపించిన శాస్త్రవేత్తలు ఒక స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను గురితప్పకుండా ప్రయోగించలేకపోయారు. భారత్‌కే కాకుండా విదేశీ ఉపగ్రహాలను తక్కువ ఖర్చుతో ప్రయోగించి ఎక్కువ ఆదాయం సమకూర్చుకోవచ్చన్న శాస్త్రవేత్తల కృషి మొదటి ప్రయత్నంలో విఫలమైంది. అయితే ఈ సమస్యను అతి త్వరలోనే అధిగమించి మరో రాకెట్‌ను ≫2

# రాష్ట్రంలో సాగు కీలకం

### పేదరిక నిర్మూలనలో విద్య, వైద్యానికి ప్రాధాన్యం
### ఆ రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చాం
### నీతిఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి జగన్



**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా వ్యవసాయాధారితంగా మారిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వ్యవసాయ రంగం కీలక ఆదాయ వనరుగా గుర్తించినందునే ఆ రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామని తెలిపారు.విద్యా,వైద్యం పేదరికాన్ని నిర్మూలించే దిశలో అత్యంత కీలక అంశాలుగాను గుర్తించామన్నారు.ఆ రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు.వైద్యం అందక మరణించారనే ప్రశ్నలు తలెత్తకుండా గ్రామీణ స్థాయి నుంచి అత్యాధునీక వైద్యసేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విద్యావ్యవస్థ పూర్వ ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యవరకు మార్పులు తీసుకుని వచ్చామన్నారు.చదువును పూర్తి చేసిన వెంటనే విద్యార్థికి ఉపాధి,ఉద్యోగావకాశాలను కల్పించే దిశలో సంస్కరణలు తెచ్చామన్నారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన నీత ఆయోగ్ పాలక మండలి సమావేశానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హాజరయ్యారు.ఈ సమావేశంలో ప్రత్యామ్నాయ పంటల సాగు, నూనె,పప్పు పంటల సాగులో స్వయం సమృద్ధి,జాతీయ విద్యా విధానం అమలు, పట్టణాభివృద్ధి,వివిధ రంగాల్లో ఆత్మనిర్భర్ సాధించేందుకు కేంద్ర,రాష్ట్రాల మధ్య సహకారంపై చర్చించారు.సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను సీఎం జగన్ ప్రస్తావిస్తూ వ్యవసాయ రంగంలో ఉన్న రిస్క్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకునేందుకు వైఎస్సార్ రైతుభరోసా-పీఎం కిసాన్, ఉచిత పంటల బీమా పథకం, సకాలంలో రుణాలు చెల్లించిన వారికి వడ్డీ రాయితీ వర్తింపు, తొమ్మిదిగంటల పాటు ఉచితంగా కరెంటు తదితర పథకాలు,కార్యక్రమాలను రైతులు ఆదుకునేందుకు అమలు చేస్తున్నామన్నారు. రైతులకు మరింత అండగా నిలవడానికి వారికి భరోసా నిచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 10,778 రైతు భరోసా కేంద్రాలను కుడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.వ్యవసాయ అవసరాలకు ఒన్‌స్టాప్ సొల్యూషన్ కింద ఈ రైతు భరోసాకేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. నాణ్య ≫2

## దిగుమతులను తగ్గించి ఎగుమతులు పెంచాలి

### నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** దేశంలోని అన్ని రాష్ట్రాల సమిష్టికృషి, సహకార సమాఖ్య తత్వంతో భారత్‌లో కొవిడ్‌వ్యాప్తిని అరికట్టగలిగామని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. నీతి ఆయోగ్ ఏడో పాలకవర్గ మండలి సమావేశంలో మాట్లాడుతూ మహమ్మారి ఉధృతి కాలంలోప్రతి రాష్ట్రంకూడా కీలకపాత్రపోషించిందని, క్షేత్రస్థాయికి ప్రభుత్వసేవలు అందేటట్లు ప్రతి ఒక్క రాష్ట్రంలోను కృషిజరిగిందని అన్నారు. ఈక్రమంలోనే భారత్ అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఒక ఉదాహరణగా నిలిచిందని, కొవిడ్ కట్టడి కార్యాచరణలో గ్లోబల్‌లీడర్‌గా నిలిచిందన్నారు. ఈ ఏడాది పాలకమండలిలో నాలుగు కీలక అంశాలను చర్చించింది. వైవిధ్యభరితమైన పంటల సాగు, పప్పుదినుసుల్లో స్వయం సమృద్ధి, నూనెగింజలు, ఇతర అగ్రి ఉత్పత్తుల పరంగా స్వయంసమృద్ధిని సాధించాలన్న లక్ష్యంతో పని చేయాలన్నారు. అలాగే జాతీయ కొత్త విద్యా విధానంపాఠశాల విద్యలోకూడా అమలు చేసేందుకు కృషిచేయాలని, ఉన్నత విద్యలో కూడా జాతీయ విద్యావిధానం అమలుకు రావాలని, పట్టణపరిపాలన మరింత మెరుగుపర్చాలన్నారు.

# విశాఖలో భారీగా డ్రగ్స్ పట్టివేత

### ఐదుగురు నిందితుల అరెస్ట్

**విశాఖక్రైమ్,ప్రభాతవార్త:** విశాఖ నగరంలో భారీఎత్తున డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయి. విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్స్ ముఠా చెలరేగిపోతున్నారు. గోవా కేంద్రంగా జరుగుతున్న డ్రగ్స్ కార్యకలాపాలపై యాంటీ నార్కోటిక్ సెల్ ద్వారా నిఘా పెట్టిన పోలీసులు డ్రగ్స్ ముఠాను అరెస్ట్ చేశారు. డ్రగ్స్ కేసుకు సంబంధించిన వివరాలను ఆదివారం మధ్యాహ్నం పోలీస్ కమిషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సీపీ సిహెచ్.శ్రీకాంత్ వెల్లడించారు. ఎన్ఎడి కొత్తరోడ్డు, బుచ్చిరాజుపాలెం ప్రాంతానికి చెందిన పాంగి రవికుమార్ (23) ఇక్కడి నుంచి గంజాయి తీసుకొని వెళ్ళి గోవాలో దీలిప్, అతని స్నేహితులకు అమ్ముతూ ≫2



సీఎం జగన్‌ను భుజం తట్టి అభినందిస్తున్న ప్రధాని మోడీ

# ఏపి అభివృద్ధికి పూర్తి సహకారం

### సిఎం జగన్‌కు ప్రధాని మోడీ ప్రశంస

**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్‌ను భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు.ప్రధాని మోడీ అధ్యక్షతన ఆదివారం ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం జగన్ హాజరయ్యారు.సమావేశంలో ఆయన ప్రధాని మోడీకి అభివాదం చేసిన సందర్భంలో జగన్‌ను మోడీ దగ్గరకు తీసుకున్నారు.ఆయన భుజం తడుతూ ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న తీరుపట్ల సీఎంను అభినందించారు.మరింత మెరుగ్గా అభివృద్ధి కార్యక్రమాలను చేయాలన్నారు.ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండటం నాయకులకు మంచి లక్షణమని ప్రధాని వ్యాఖ్యానించినట్లు సమాచారం.జగన్ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి పరిస్థితులను అధిగమించి ముందుకు సాగిపోవడం హర్షించదగిన విషయమని సీఎంతో అన్నట్లు సమాచారం ప్రచారంలోకి వచ్చింది.రాజకీయాలకతీతంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తమ ప్రభుత్వం సహకరిస్తుందని ప్రధాని సీఎంకుచెప్పినట్లు సమాచారం.తమ రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు,ముఖ్యంగా పోలవరం,పోర్టు,విభజనసందర్భంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు,రాయితీల విషయంలో సహకరించాలని సీఎం, ప్రధానికి విజ్ఞప్తి చేసారు. పోలవరం పూర్తి చేయడానికి సహకరిస్తామని సీఎంకు ప్రధాని తెలిపారంటున్నారు.లక్ష్యాలన్ని పూర్తవుతాయని పీఎం మోడీ సీఎం జగన్‌తో అన్నట్లు సమా చారం. ప్రధాని మోడీ సీఎం జగన్‌తో హుషారుగా,ఉత్సాహంగా మాట్లాడారంటున్నారు.



# 'పసిడి' పంచ్

### బాక్సింగ్‌లో నిఖత్‌జరీన్‌కు గోల్డ్ మెడల్

**బర్మింగ్‌హామ్:**కామన్వెల్త్‌క్రీడల్లో తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్ స్వర్ణ పతకం సాధించింది. ఆదివారం జరిగిన స్వర్ణపతకపోరులో జరీన్ సంపూర్ణ ఆధిపత్యం చూపించింది. మెక్‌నౌల్ (నార్త్ ఐర్లాండ్)తో ఫైనల్‌లో జరీన్ విజయం సాధించి స్వర్ణపతకం అందుకుంది. బాక్సింగ్‌లో ఒకేరోజు భారత్‌కు మూడు బంగారుపతకాలు రావడం విశేషం. మూడు రౌండ్ల పాటు జరిగిన ఫైనల్‌పోరులో నిఖత్ జరీన్ ప్రత్యర్థికి ఎలాంటి ఛాన్స్ ఇవ్వలేదు. ఆరంభంనుంచే ప్రత్యర్థిపై పిడిగుద్దులవర్షంకురిపించింది. జరీన్ పంచ్‌లకు మెక్‌నౌల్ కంటికి గాయం కూడా అయిం ది. ఏదశలోనూ ఆమె నిఖత్ దూకుడును కట్టడి చేయలేకపోయింది. నిఖత్‌జరీన్ ఇటీవలేప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఛాంపియన్‌గా నిలిచింది. అదే దూకుడు ఇక్కడకూడా ప్రదర్శించింది. హాట్‌ఫేవరేట్‌గా ఈమెగా ఈవెంట్‌లో అడుగుపెట్టిన నిఖత్‌జరీన్ అంచనాలకు మించి రాణించింది. ప్రతిభ ఉన్నప్పటికీ తాను ఎంచు కున్న కేటగిరీలో అప్పటికే భారత్‌కు మేరీకామ్ లాంటివారు కొనసాగుతుండటంతో నిఖత్‌కు తొలినాళ్లలో అవకాశాలురాలేదు.ప్రపంచఛాంపియన్‌గా నిలవడంతోపాటు కామన్వెల్త్‌లో తొలిసారి గోల్డ్ సాధించింది.

# దేశంలో తాజా కేసులు 18,738

### మరో 40 మంది మృతి

**న్యూఢిల్లీ,ఆగస్టు 7:** ప్రపంచదేశాలకు పోటీగా భారత్‌లోకూడా కేసులు పెరుగుతున్నాయి. గడచిన రెండురోజులుగా 20వేలకు చేరువగా వచ్చినకేసులు ఆదివారం ఉదయానికి 18,738 కొత్తకేసులునమోదయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. 40 మందిమృతిచెందారు. క్రియాశీలకేసులు కూడా 140 పెరిగి 1,34,933కి చేరాయి. ఒక్కరోజులోనే రికవరీలు 18,858వరకూ ఉన్నాయి. కొత్తగా సంభవించిన 40 మంది మరణాలతో 5,26,689కి మృతులు పెరిగారు. క్రియాశీలకేసులు మొత్తం వైరస్ కేసుల్లో 0.31శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.50శాతంగా ఉంటే మరణాల రేటు 1.19శాతంగా ఉన్నట్లు తేలింది. రోజువారి పాజిటివిటీరేటు 4.96 శాతంగా ఉంది. వారం ప్రాతిపదికన చూస్తే 4.63శాతంగా ఉన్నట్లు తేలింది. ఇక మరణాలసందర్భంగా మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్‌లు ఐదుగురుచొప్పున, ఛత్తీస్‌ఘర్‌లో ముగ్గురు, ఢిల్లీ, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్; రాజస్థాన్, త్రిపురల్లో ఇద్దరేసి చొప్పున మృతిచెందారు. అలాగే హర్యానా, కేరళ, మధ్యప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, ఒడిశా,పంజాబ్, సిక్కిమ్, ఉత్తరాఖండ్, ≫2





కొత్త ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌కు ఇచ్చే సర్టిఫికెట్లను చూపుతున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కమిషనం అనూప్ చంద్రపాండే

# రాష్ట్రంలో సాగు కీలకం

≫ మైన,ధృవీకరించిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు వివరించారు.విత్తనంనుంచి పంట కొనుగోలు వరకు ఆర్బీకె ల ద్వారా రైతులకు తోడుగా నిలుస్తున్నామన్నారు. డిజిటల్ టెక్నాలజీని విస్తృతంగా వాడుకుంటూ సీఎం యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.మొత్తం పంటల కొనుగోలు ప్రక్రియను రోజువారిగా ఆర్ ్బకెల స్థాయిలో ఈ యాప్ ద్వారా నిరంతరం పరిశీలన, పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.అవసరమైన పక్షంలో ప్రభుత్వం తరుపున పంటల కొనుగోళ్ళు చేస్తూ రైతులకు మద్దతు ధరను ఇస్తూ అండగా నిలుస్తున్నామన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును వివరించారు.గామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు.ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రా ష్ట్రం నిలుస్తోం దన్నారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు,తద్వారా వారి బిడ్డలు మధ్యలో చదువు నిలిపివేయకుండా ఆయా బిడ్డల అమ్మలు చర్యలు తీసుకుంటారని భావిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. మనబడి.,నాడు,నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు,471 జూనియర్ కళాశాలలు,151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరిం చారు. జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్ధులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాక్విట్లును ఇస్తున్నామన్నారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలనాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.ఈ చట్టపరిధిలో చోటు చేసుకునే నేరాలను 21రోజుల లోపు విచారించి,దర్యాప్తు చేసి,శిక్షను విధించడం జరుగుతుందన్నారు.ఇక సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశ్లీంశాలపైన కేసుల నమోదవుతాయన్నారు.బాలికలపై జరిగే నేరాల విషయంలోనో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు.విభిన్నజాతులు,భాషలు సంస్కృతులు కలిగిన 1.3 బిలియనుల మందిని ఐక్యంగా నిలిపిందన్నారు.పటిష్టమైన రాజ్యాంగం,తనదనుగుణంగా సార్వభౌమం ఏర్పడ్డాయన్నారు.ఇంతటి ఆదర్శనీయ ప్రజస్వామిక దేశమైనందునే భారత్ ప్రపంచదేశాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు.ప్రతిమనిషి రాజ్యాంగం కల్పించిన పౌరవిధులను,హక్కులను,స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. విద్యాసంస్కరణలు,మౌలికంగా చేపడుతున్న మార్పులకు సంబంధించి ఉపాధ్యాయుల సూచనలు,సలహాలు అవసరమన్నారు.వారు ఇచ్చే ప్రతి సలహా.సూచనలు,మార్గదర్శకాలను కీలకంగా తీసుకోవాలన్నారు.విద్యార్ధులతో నిత్యం ఇంటారాక్ట్ అయ్యేది ఉపాధ్యాయులన్నారు.వారికి అన్ని అంశాలపై అవగాహన ఉంటుందన్నారు,వారిని సమన్వయ పర్చుకుంటునే నూతన విద్యా విధానం అమలులో ముందుకు వెళ్ళాలన్నారు.ఉన్నత విద్యా విధానంలోను ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుందన్నారు.ఉన్నత విద్యను అభ ్యసించే విద్యార్ధులకు పూర్తి స్ధాయిలో ఫీజు ఎంబర్సు మెంటుద్వారా అందిస్తున్నామన్నారు.విదేశీ విద్యకోసం విదేశీవిద్యా దీవెన పథకాన్ని ప్రతిభ ఆధారంగా కల్పిస్తున్నామన్నారు.రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం జగన్ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగితో సహా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు,కేంద్రమంత్రులతో సమావేశమయ్యారు.

# దూసుకెళ్లింది..దిశ మారింది

≫ తయారు చేసి ప్రయోగిస్తామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9.18 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి ఎస్ఎస్ఎల్‌వీ డీ-1 రాకెట్‌ను ప్రయోగించారు. ఈ ప్రయోగంలో మొదటి మూడు దశలు నిర్విఘ్నంగా కొనసాగాయి. శాస్త్రవేత్తలు నిర్దేశించిన మేరకు ఘన ఇంధన బూస్టర్లు కలిగిన మూడు దశలు సెకన్ల తేడా కూడా లేకుండా వడివడిగా రాకెట్‌ను అంతరిక్షం వైపు నడిపించాయి. ఈ రాకెట్‌లో భారత భూ పరిశీలన ఉపగ్రహం ఈవోఎస్-02తో పాటు 750 మంది విద్యార్థినులు తయారు చేసిన ఆజాది శాట్ ఉపగ్రహం కూడా ఉంది. ఈ ఆజాది శాట్ ఉపగ్రహం ప్రయోగాన్ని తిలకించేందుకు దీన్ని తయారు చేసిన పిల్లలతో పాటు వారి కుటుంబ సభ్యులు వందల సంఖ్యలో శ్రీహరికోటకు తరలివచ్చారు. దీనికితోడు కనీసం పదివేల మంది సందర్శకులు షార్‌లోని విజిటర్స్ గ్యాలరీ నుంచి రాకెట్ ప్రయాణాన్ని చప్పట్లతో తిలకించారు. వీరి ఆశలకు తగ్గట్లే మొదట సక్రమమైన దారిలోనే రాకెట్ నడిచింది. భూమికి 356 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యకు చేరినప్పుడు ఇక ఉపగ్రహాలను విడిచిపెట్టడమే మిగిలింది. మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో శాస్త్రవేత్తలు, మీడియా సెంటర్‌లో పాత్రికేయులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్న సమయాన ఉన్నట్లుండి ఉపగ్రహాల నుంచి సంకేతాలు అందడం లేదన్న సమాచారం వచ్చింది. కొద్దిసేపు అయోమయం. వీక్షకులు, బడి పిల్లలు మాత్రం రాకెట్ 13 నిమిషాల 12 సెకన్లకు తన పని విజయవంతంగా పూర్తి చేసినట్లే భావించారు. అయితే ఆఖరు సమయాన అంతా తారుమారయ్యింది.

**సెన్సార్ సమస్య వల్లనే:** రాకెట్ ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టేటప్పుడు సెన్సార్ సమస్య వల్ల ఉపగ్రహాలు సక్రమమైన కక్ష్యలో చేరలేకపోయినట్లు తెలుస్తోంది. సెన్సార్ అంటే తప్పులు ఉన్నప్పటికీ కనుక్కొని సరిచేసే సామర్థ్యం కలిది. అయితే ఉపగ్రహాలు కక్ష్యలో చేరేటప్పుడు ఆ పొరపాటును అవి గుర్తించలేకపోయాయి. దీంతో వృత్తాకార కక్ష్యలో తిరగాల్సిన ఉపగ్రహాలు దీర్ఘ వృత్యాకార కక్ష్యలోకి మళ్లడంతో ఈ ప్రయోగం వృధా అయ్యింది. అనంతరం ఇస్రో ప్రకటించిన ప్రకారం భూమికి 756 కిలోమీటర్ల దూరంలోని భూమికి దగ్గరగా ఉండే ఆర్బిట్‌లో పరిభ్రమించాల్సిన ఉపగ్రహాలు కక్ష్యను మార్చుకోవడంతోనే ప్రయోగం ఫెయిలైంది. 356/356 కిలోమీటర్ల దూరంలోని



ఎస్ఎస్ఎల్‌వీ డీ1 ప్రయోగ వైఫల్యం అనంతరం మాట్లాడుతున్న ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్

వృత్యాకార కక్ష్యలోతిరగాల్సి ఉండగా, 356/76 కిలోమీటర్ల దీర్ఘవృత్యాకార కక్ష్యలో ఇవి తిరగడాన్ని గుర్తించారు. అయితే అప్పటికే రెండు ఉపగ్రహాలు ఒకసారి భూమిచుట్టూ తిరిగి ఉండవచ్చని కూడా భావిస్తున్నారు. రెండోసారి తిరిగేటప్పటికే కక్ష్య మారిన కారణంగా అవి పేలి పోయి ఉండొచ్చని అనుమానం.ఈ ఉపగ్రహాలను క్షేమంగా కక్ష్యకు చేర్చాల్సిన సమయంలో తలెత్తిన సాంకేతిక లోపమే దీనికి కారణంగా అనుమానిస్తున్నారు. వాస్తవానికి ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ మూడు ఘన ఇంధన దశలతో నిర్మించి నప్పటికీ ఉపగ్రహాలను అమర్చిన చోట వీటీఎం అనే వ్యవస్థను ఏర్పాటుచేశారు. ఈ వీటీఎం నుంచి క్షేమంగా ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యకు చేరలేదు.

**సమస్యలను అధిగమిస్తాం: ఇస్రో చైర్మన్ సోమనాథ్:** ఎస్ఎస్ఎల్‌వీ డీ-1 రాకెట్ ప్రయోగ వైఫల్యం తర్వాత ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ నిరాశగా కనిపించారు. ప్రయోగం అనంతరం ఆయన మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి మాట్లాడుతూ ఉపగ్రహాల నుంచి సిగ్నల్స్ అందడం లేదని, త్వరలోనే కనుక్కుంటామని చెప్పారు. అయితే అనంతరం ఆయన ఒక ప్రకటన చేస్తూ ఉపగ్రహాలు సక్రమమైన కక్ష్యలో నడవకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తాయని స్పష్టం చేశారు. ఈ ప్రయోగ వైఫల్యానికి కారణాలను లోతుగా విశ్లేషిస్తామని, ఇది సెన్సార్ ఫెయిల్యూర్ వల్లే జరిగిందని ప్రాథమికంగా అనుకుంటున్నామని చెప్పారు. రాకెట్ నిర్మాణంలో చేసిన ప్రతి దశలోనూ, ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలలోనూ అన్నీ సక్రమంగా పనిచేసినప్పటికీ ప్రయోగం విఫలం కావడం నిరాశ కలిగించిందని అన్నారు. చిన్న మార్పులతో ఎస్ఎస్ఎల్‌వీ డీ-2 రాకెట్‌ను త్వరలోనే నిర్మించి ప్రయోగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇదిలావుంటే ఇస్రోకు ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలలో మొట్టమొదటి ప్రయోగాలు కలిసి రావడం లేదు. గతంలో ఎస్ఎల్‌వీ-3, ఎఎస్ఎల్‌వీ డీ-1, పీఎస్ఎల్‌వీ డీ-1 రాకెట్లు మొదటిసారి విఫలమయ్యాయి. జీఎస్ఎల్‌వీ డీ-1 రాకెట్ సైతం ఆఖరిక్షణాల్లో మొరాయించింది. భారీ రాకెట్ జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ ప్రయోగం ఒక్కటే తొలిసారి గురితప్పకుండా దూసుకెళ్లింది.




ఆదివారం రాకెట్ ప్రయోగాన్ని జాతీయ జెండాలు చేతబట్టి వీక్షిస్తున్న సందర్శకులు

# రాకెట్ కేంద్రంలో బుల్లి శాస్త్రవేత్తల సందడి

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 7 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో ఆదివారం బుల్లి శాస్త్రవేత్తలు సందడి చేశారు. భారత ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఆజాది శాట్ పేరుతో 750 మంది విద్యార్థినులు 8 కిలోల బుల్లి ఉపగ్రహాన్ని రూపొందించిన విషయం తెలిసిందే. అంతరిక్షంలో అతివ అనే నినాదంతో మహిళా ప్రాధాన్యాన్ని కల్పిస్తూ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ, స్పేస్ కిడ్స్ సంయుక్తంగా ఈ ఆజాది శాట్ ఉపగ్రహాన్ని రూపొందించాయి. కేరళ నుంచి కన్యాకుమారి దాకా 75 ఎంపిక చేసిన పాఠశాలల నుంచి 750 మంది బాలికలు ఆజాది శాట్ ఉపగ్రహాన్ని రూపొందించారు. ఇందులో ఏకంగా 75 పేలోడ్లను అమర్చారు. స్వయంగా సోలార్ ప్యానళ్ల సాయంతో పనిచేసే కెమెరాలను ఇందులో పొందుపరిచారు. ఈ ఉపగ్రహం అంతరిక్షం నుంచి ఆరునెలల పాటు పనిచేస్తుందని ముందుగా ప్రకటించారు. ఈ ప్రయోగం వీక్షించడానికి అందరు పిల్లలను ఆహ్వానించడంతో షార్‌లో సందడి చోటుచేసుకుంది. వీరిలో సగంమంది స్థానిక బ్రహ్మప్రకాష్ హాలులోనూ, మిగిలిన వారిని విజిటర్స్ గ్యాలరీలోనూ ఉంచి రాకెట్ ప్రయోగ వీక్షణకు అవకాశం కల్పించారు. వీరిలో ఒకరిద్దరిని కీలకమైన మిషన్ కంట్రోల్ సెంటర్ వద్దకు కూడా తీసుకెళ్లినట్లు తెలిసింది. అయితే రాకెట్ ప్రయోగాన్ని ఆనందంగా వీక్షించినప్పటికీ మధ్యాహ్నం తర్వాత ప్రయోగం వైఫల్యం చెందిందని, దానితో పాటే ఆజాది శాట్ ఉపగ్రహం సైతం సంకేతాలు అందించలేదని తెలిసి ఈ బుల్లి శాస్త్రవేత్తలు నిరాశ చెందారు.

# దేశంలో తాజా కేసులు 18,738

≫ ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కరుచొప్పున చనిపోయారు. కేరళలో 11 మంది చనిపోయినట్లు ప్రకటించింది. 70శాతానికి పైగా మరణాలు వైరస్‌తో పాటు ఇతత్రా దీర్ఘకాలిక వ్యాధులతో బాధప డుతు మృతిచెందినవారే అధికంగా ఉన్నట్లు ఐసిఎంఆర్‌ప్రకటించింది. ఆదివారం నాటికి మొత్తం 205.92 కోట్లమందికి కరోనా టీకాలు వేసినట్లు కేంద్రంప్రకటించింది. అలాగే దేశం మొత్తంగా 87.75 కోట్లమందికి పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలికంగా కరోనా లక్షణాలు ప్రతి ఎనిమిది మందిలో ఒకరికి కనిపిస్తున్నట్లు లాన్‌సెట్ అధ్య యనంలో తేలింది. అత్యధికంగా కొత్తకేసులు నమోదయిన రాష్ట్రాల్లో మహారాష్ట్రలో 1931, కేరళలో 1113, కర్ణాటకలో 1694, తమిళనా డులో 1094,ఢిల్లీలో 2311,ఒడిశాలో 836, రాజస్థాన్‌లో 500,గుజరాత్‌లో 965,హర్యానాలో 907, తెలంగాణలో652,అస్సాంలో 796,జమ్ముకాశ్మీర్‌లో 796, హిమాచల్‌ప్రదేశ్‌లో686కొత్తకేసులు నమోదయ్యాయి.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 58.91 కోట్లు
మరణాలు-64.36 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 18,738
మరణాలు - 40

**తెలంగాణలో**

తాజా కేసులు- 396
మృతులు -0

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:07/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 679821
2nd Prize Rs.7000/- 88934
3rd Prize Rs.3500/-
07311 25933 41101 46261 60673
61470 71958 72885 93325 93540
4th Prize Rs.200/-
0793 1455 1507 1838 2073 3107 4536
6714 7122 8496
5th Prize Rs.100/-
0642 1266 1438 1760 4581 6556 6938
7219 7554 7892
6th Prize Rs.50/-
0046 1471 3346 5047 6248 7680 9113
0154 1720 3374 5133 6256 7692 9176
0184 2001 3395 5300 6302 7988 9317
0289 2210 3551 5330 6313 8126 9447
0415 2239 3677 5338 6351 8235 9508
0424 2412 3719 5431 6428 8241 9561
0452 2416 3773 5450 6518 8268 9623
0517 2512 3931 5538 6629 8349 9786
0748 2551 3976 5899 6718 8466 9805
0829 2553 4230 5954 6919 8512 9899
0960 2586 4243 6008 7049 8559
1114 2595 4331 6009 7340 8652
1209 3186 4489 6112 7476 8736
1217 3318 4566 6151 7488 8896
1338 3321 4832 6212 7589 9059

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 228264
2nd Prize Rs.7000/- 07135
3rd Prize Rs.3500/-
01952 05114 20341 21585 44622
54300 81777 86578 87637 94703
4th Prize Rs.200/-
0165 4021 4092 4600 6047 6256 6719
7987 9227 9288
5th Prize Rs.100/-
0888 2641 2714 2799 3975 4892 7053
7403 7726 9908
6th Prize Rs.50/-
0214 1647 3327 4073 5799 7148 9012
0275 1848 3400 4183 5819 7226 9037
0468 1918 3417 4209 5949 7258 9208
0485 2192 3513 4273 6013 7320 9335
0564 2194 3544 4405 6114 7416 9371
0687 2304 3553 4436 6180 7518 9415
0753 2665 3568 5094 6354 7555 9624
0885 2731 3594 5147 6433 7621 9835
0906 2781 3732 5326 6435 7984 9923
0953 2797 3743 5407 6710 8110 9928
0996 2810 3752 5430 6789 8166
1049 3063 3785 5444 6866 8330
1496 3269 3866 5628 6921 8761
1538 3278 3879 5730 7071 8988
1636 3308 4069 5780 7123 8997

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:07/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 815973
2nd Prize Rs.7000/- 28796
3rd Prize Rs.3500/-
01399 09077 45152 55343 63463
64049 65821 67208 72663 98954
4th Prize Rs.200/-
0477 0727 2980 4151 4161 6244 6391
7044 8509 8811
5th Prize Rs.100/-
0381 1681 2803 4298 5097 5247 6604
6813 7502 9750
6th Prize Rs.50/-
0203 1495 2905 4119 5519 7180 9112
0230 1559 2973 4150 5549 7195 9190
0373 1614 3221 4241 5707 7257 9310
0421 1729 3300 4490 5898 7296 9435
0521 1901 3323 4505 6204 7634 9472
0553 2016 3373 4514 6292 7826 9567
0679 2145 3673 4679 6293 8393 9572
0831 2151 3761 4856 6328 8495 9764
0861 2228 3763 4892 6366 8746 9877
0881 2408 3817 4959 6413 8761 9888
0892 2497 3893 4963 6491 8853
1080 2607 3894 4982 6530 8909
1112 2674 3939 4988 6745 8984
1142 2685 4015 5004 6824 9075
1429 2690 4074 5167 7148 9083

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 784359
2nd Prize Rs.7000/- 88208
3rd Prize Rs.3500/-
00409 24743 37154 43498 47758
48131 59369 72060 78237 85637
4th Prize Rs.200/-
0494 1059 5195 6389 6764 7655 8439
8752 9184 9969
5th Prize Rs.100/-
2918 3306 3340 3756 4821 5838 6017
6243 7202 8855
6th Prize Rs.50/-
0058 0964 2822 4500 5683 7464 8738
0108 1229 2883 4574 5856 7493 8741
0129 1426 3017 4634 6019 7518 8757
0180 1427 3136 4683 6190 7588 9177
0205 1631 3228 4868 6199 7660 9246
0231 1694 3231 4965 6516 7777 9436
0249 1845 3313 4975 6555 7803 9555
0345 2185 3332 4997 6618 8031 9725
0447 2220 3370 5133 6676 8039 9888
0514 2250 3426 5205 7009 8063 9997
0527 2311 3637 5376 7014 8078
0638 2323 3700 5381 7157 8206
0725 2668 3837 5408 7324 8300
0828 2771 4231 5445 7414 8502
0921 2774 4322 5495 7433 8616

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:07/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 625936
2nd Prize Rs.7000/- 69721
3rd Prize Rs.3500/-
28057 36164 36749 42086 54687
54704 57710 74617 75667 81549
4th Prize Rs.200/-
1201 2090 3581 3755 4080 4444 7598
8259 8430 9265
5th Prize Rs.100/-
2797 3711 4634 5587 6489 7474 7994
8009 8421 8759
6th Prize Rs.50/-
0205 1908 2979 5020 6151 7668 9327
0420 1981 3092 5063 6176 7708 9396
0424 2059 3259 5151 6244 7798 9415
0747 2077 3272 5272 6388 7820 9569
0760 2121 3292 5300 6670 7886 9575
0904 2130 3355 5371 6814 7932 9587
1136 2192 3637 5375 6929 8013 9744
1324 2308 3700 5469 6970 8214 9818
1331 2331 3750 5684 6987 8317 9830
1345 2586 3766 5746 7098 8321 9951
1402 2603 4028 5872 7186 8357
1575 2604 4042 5960 7281 8526
1695 2617 4193 5997 7303 8557
1731 2739 4446 6011 7309 8937
1856 2913 4661 6058 7400 9072

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 487695
2nd Prize Rs.7000/- 98739
3rd Prize Rs.3500/-
11369 12357 13031 30413 41180
67443 73441 82671 87685 89506
4th Prize Rs.200/-
0103 0220 0729 2716 3495 3518 4468
8547 8857 9951
5th Prize Rs.100/-
0054 1375 1619 1725 2443 3250 4532
6457 6718 8037
6th Prize Rs.50/-
0142 1341 2279 4031 5444 7348 8923
0175 1409 2311 4051 5623 7349 9067
0192 1412 2416 4133 5655 7363 9295
0488 1416 2447 4146 5690 7447 9304
0592 1446 2547 4266 5815 7555 9546
0632 1476 3046 4593 5894 7569 9588
0835 1506 3181 4661 5923 7753 9688
0888 1561 3245 4707 6042 7827 9706
0890 1653 3465 4856 6278 8020 9813
0994 1768 3629 4985 6441 8194 9961
1148 1837 3678 5086 6707 8272
1266 1868 3774 5090 6713 8450
1269 1924 3853 5217 6892 8558
1314 2230 3925 5218 7217 8678
1337 2250 3930 5413 7321 8746

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:07/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 334331
2nd Prize Rs.7000/- 65842
3rd Prize Rs.3500/-
03052 18951 47910 56965 64212
74658 95648 99189 99242 99350
4th Prize Rs.200/-
0790 1529 1618 1769 2816 3585 4804
5702 6103 7069
5th Prize Rs.100/-
1670 2198 2484 3250 3278 5629 7771
7840 7912 8700
6th Prize Rs.50/-
0011 2046 3337 4606 5847 7323 8862
0407 2100 3505 4787 6029 7397 8921
0450 2137 3583 4812 6032 7468 9042
0572 2194 3612 4970 6342 7472 9101
0711 2202 3699 5013 6419 7795 9124
0718 2251 3750 5037 6669 7806 9629
0811 2260 3861 5048 6741 7885 9810
0862 2411 3875 5151 6742 7962 9816
1134 2487 4072 5263 6776 7974 9827
1170 2881 4093 5277 6918 8065 9985
1406 2980 4126 5555 7112 8238
1433 3022 4221 5560 7132 8393
1795 3039 4222 5722 7134 8646
1849 3225 4280 5731 7166 8728
1952 3273 4561 5793 7317 8785

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 669753
2nd Prize Rs.7000/- 74289
3rd Prize Rs.3500/-
02734 07340 10554 18239 28539
31123 42218 46914 80521 99800
4th Prize Rs.200/-
0046 0701 0733 1339 3449 4023 4478
6413 8311 9444
5th Prize Rs.100/-
0146 1278 1313 1828 2087 6369 6884
7114 8173 9520
6th Prize Rs.50/-
0074 1711 2964 4879 6495 7593 9254
0374 1920 2972 5132 6589 7736 9272
0458 1982 2983 5148 6607 7827 9383
0629 2021 3114 5242 6650 7931 9384
0652 2174 3195 5435 6652 8121 9404
0704 2312 3454 5454 6713 8152 9514
0790 2390 3487 5486 6848 8243 9656
0891 2394 3665 5495 7062 8399 9733
1019 2573 3865 5559 7131 8410 9913
1042 2761 3931 5981 7168 8479 9919
1268 2806 3964 6023 7173 8527
1518 2824 4009 6114 7279 8737
1657 2846 4104 6256 7328 9052
1666 2902 4655 6454 7379 9109
1674 2925 4732 6467 7452 9117

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:07/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 135846
2nd Prize Rs.7000/- 27748
3rd Prize Rs.3500/-
02461 20441 21045 31631 38681
46890 58779 67935 70247 83994
4th Prize Rs.200/-
0343 1353 1997 3553 4156 4681 4773
6073 6141 6706
5th Prize Rs.100/-
0079 1482 2406 5094 5893 6242 6505
7023 8275 9011
6th Prize Rs.50/-
0349 1433 3178 5631 6600 7718 9095
0417 1751 3256 5782 6657 7792 9318
0531 1850 3645 5868 6758 8039 9356
0564 1922 3668 5875 6759 8107 9478
0634 2138 4176 5905 6866 8357 9539
0666 2173 4286 5949 6931 8380 9547
0721 2320 4315 5972 7007 8454 9590
0750 2434 4377 6069 7098 8479 9892
0776 2439 4770 6146 7136 8800 9934
0939 2473 4868 6296 7313 8816 9987
0992 2621 4880 6326 7324 8839
1160 2743 4928 6402 7415 8841
1178 2771 5239 6429 7436 8875
1189 2821 5302 6521 7594 8989
1345 3116 5516 6547 7632 9038

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 472479
2nd Prize Rs.7000/- 56339
3rd Prize Rs.3500/-
15506 17389 37687 54516 54715
54945 82317 88172 91654 96013
4th Prize Rs.200/-
0527 1430 1611 2241 4147 4720 6438
7695 7837 8036
5th Prize Rs.100/-
2384 4154 5375 5979 6846 8047 8093
9167 9383 9504
6th Prize Rs.50/-
0076 1787 2610 4761 5669 7432 8950
0136 1818 2817 4771 5712 7496 9136
0205 1855 3315 4786 6017 7637 9346
0281 1874 3346 4802 6030 7859 9358
0712 1899 3717 4883 6500 7956 9462
0724 1927 3921 4916 6609 8153 9464
0731 1945 4244 5082 6614 8215 9542
0906 2013 4292 5094 6624 8264 9615
0914 2042 4345 5125 6646 8365 9702
1069 2148 4371 5229 6685 8462 9797
1101 2249 4379 5277 6739 8521
1268 2366 4466 5282 6817 8590
1414 2395 4637 5334 6941 8703
1431 2420 4669 5357 7031 8704
1650 2562 4713 5481 7241 8821

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:07/08/22

SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 527295
2nd Prize Rs.7000/- 73597
3rd Prize Rs.3500/-
16540 27410 38289 49129 51648
51939 62301 62807 84975 95749
4th Prize Rs.200/-
0094 0560 0669 4625 4997 5044 5204
5854 6645 7773
5th Prize Rs.100/-
0034 0059 0475 1112 3038 5782 6864
7085 8419 9829
6th Prize Rs.50/-
0022 1427 2789 4318 5845 7420 8738
0217 1597 2896 4342 5958 7640 8823
0240 1616 2921 4459 6056 7778 8837
0270 1769 2991 4477 6089 7984 8838
0491 1804 3109 4497 6203 8063 8925
0525 1807 3209 4543 6232 8143 9131
0573 1813 3310 4615 6335 8153 9272
0668 1844 3400 4632 6375 8173 9843
0721 1941 3636 4884 6509 8212 9912
0728 1980 3882 4985 6557 8244 9916
1135 2116 3987 5252 6643 8285
1188 2188 4011 5410 6859 8327
1282 2529 4124 5529 7146 8345
1359 2687 4193 5800 7261 8471
1373 2724 4272 5844 7343 8580

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 672170
2nd Prize Rs.7000/- 48199
3rd Prize Rs.3500/-
15167 26428 37532 48729 59259
61624 72815 83320 83975 94562
4th Prize Rs.200/-
0243 1389 2804 3395 5528 6046 7120
7208 8031 8520
5th Prize Rs.100/-
0844 4436 5918 6979 8316 8511 8823
9037 9085 9885
6th Prize Rs.50/-
0035 1342 2567 4290 5889 7869 9045
0094 1390 2671 4374 6081 7923 9070
0101 1434 2931 4644 6205 7939 9199
0318 1670 3052 4683 6247 8007 9202
0330 1672 3216 5061 6288 8045 9403
0454 1674 3524 5105 6690 8246 9426
0480 1731 3551 5124 6947 8333 9515
0482 1749 3646 5363 7023 8494 9569
0550 1846 3835 5438 7044 8503 9771
0560 1898 3924 5535 7352 8540 9833
0601 1972 4024 5546 7515 8551
0609 2176 4068 5553 7532 8627
0705 2214 4124 5607 7571 8777
0909 2263 4261 5813 7826 8793
1075 2534 4273 5818 7868 8859



సీఎం జగన్‌కు రాఖీ కడుతున్న వైఎస్సార్సీ మహిళా ఎంపీలు


# సీఎం జగన్‌కు రాఖీలు కట్టిన మహిళా ఎంపీలు

విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి చెందిన వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన మహిళా ఎంపీలు రాఖీలు కట్టారు.ఆయనకు మిఠాయిలు తిన్పించారు.ఢిల్లీలోని సీఎం జగన్ నివాస గృహానికి ఆదివారం ఉదయం రాష్ట్రానికి చెందిన అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, కాకినాడ ఎంపీ వంగా గీత, అమలాపురం ఎంపీ చింతా అనురాధలు ఉన్నారు.ఈ సందర్భంగా మహిళా ఎంపీలు సీఎం జగన్‌కు తీపిని తిన్పించారు.ఆయన నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని దీవించారు.ఒక అన్నగా మహిళా ఎంపీలు చూపించిన ఆప్యాయతకు ఆయన ఆనందాన్ని వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా సీఎం జగన్ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పార్లమెంటులో గట్టివాదన విన్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల అమలుకు నిధుల రాబట్టడం,విభజన చట్టాన్ని అనుసరించి రాష్ట్రానికి రావాల్సిన మిగులు నిధులు,ప్రత్యేక హోదా,పోలవరం ప్రాజెక్ట్ అంశాలపైన మహిళా ఎంపీలు గట్టిగా తమ వాణి విన్పించాలన్నారు.ఇప్పటికే వారు పార్లమెంటులో రాష్ట్ర పక్షాన వాదిస్తున్న తీరును సీఎం జగన్ ప్రశంసించారు.సీఎం జగన్ శనివారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు.ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో జరిగిన నీతి ఆయోగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విశాఖలో భారీగా డ్రగ్స్‌పట్టివేత

≫ ఉంటాడు. రవికుమార్ గంజాయిని దినేష్ అనే వ్యక్తి నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, బయటి ప్రాంతాల్లో విక్రయిస్తూ ఉంటాడు. ఈ తరుణంలో నాలుగు సార్లు గంజాయి కేసుల్లో రవికుమార్ అరెస్ట్ అయ్యాడు. ఇటీవల జైలు నుంచి విడుదలైన అతను, ఆర్థిక ఇబ్బందులు రీత్యా దిలీప్‌ను కలిశాడు. దిలీప్ నుంచి డ్రగ్స్ తీసుకొని ఎన్ఎడి పెట్రోల్ బంక్ సమీపంలో సిగరెట్ ప్యాకెట్స్ రూపంలో దిలీప్ ఫ్రెండ్స్‌కి హోలీ పండుగ రోజున విక్రయించాడు. మరలా అదేవిధంగా స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని 50 ఎల్ఎస్‌డి బ్లోట్స్‌ను విక్రయిస్తుండగా రవికుమార్‌తో పాటు వాసుదేవా కాటయ్య, మోజేష్, యాడ కిషోర్, మర్రే సందీప్‌లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి మత్తునిచ్చే 50 ఎల్ఎస్‌డి బ్లాట్స్, 4.4 గ్రాముల ఎండిఎంఏ తెల్లని పొడర్, ఐదు మొబైల్స్, కారును స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ పెడలర్స్ వాట్స్ యాప్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా గ్రూపులను ఏర్పాటుచేసుకొని డార్క్ వెబ్ సైట్స్ ద్వారా అమ్ముతున్నట్టు పోలీసులు గుర్తించారు. అంతా ఆన్‌లైన్ ద్వారా జరుగుతుందని, వీటి కొనుగోలుకు క్రిప్టో కరెన్సీ, యుపిఐ పెమెంట్స్ చేస్తున్నట్టు సిపి శ్రీకాంత్ తెలిపారు. డ్రగ్స్ అమ్ముతున్న, అలవాటున్న వారందరిపై యాంటీ నార్కోటిక్ సెల్ ద్వారా నిఘా ఉంచామని పేర్కొన్నారు. ఈ కేసులో దిలీప్‌ను అరెస్ట్ చేయాల్సి ఉందని సీపీ తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి సుమిత్ సునీల్, స్పెషల్ బ్రాంచ్ ఏడీసీపీ ఆనందరెడ్డి, టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసీపీ వై.గోవిందరావు, ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ హర్షిత చంద్ర, ఫోర్ట్ టౌన్ సిఐ ఎన్.సాయి, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**పిల్లలపై తల్లిదండ్రులుగా నిఘా ఉండాలి :** సీపీ శ్రీకాంత్ కళాశాలలకు, ఉన్నత పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులపై తల్లిదండ్రులు నిఘా ఉండాలని సీపీ శ్రీకాంత్ సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను సేవిస్తున్నట్టు గుర్తించినట్టయితే వెంటనే పోలీ సులకు సమాచారం అందిస్తే కౌన్సెలింగ్ ద్వారా వారిని సాధారణ స్థితికి తీసుకురావచ్చన్నారు. చాలా మంది తెలియక ఈ ఉచ్చులో పడిపోతున్నారని, ఈ కేసుల్లో అరెస్ట్ అయితే ఏడేళ్ల దాటి కఠిన జైలు శిక్ష ఉంటుందని, ఫలితంగా భవిష్యత్ అంధకారం అవుతుందని



హెచ్చరించారు. గత రెండేళ్లుగా వీటిపై స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని, దిగువ తరగతి వారు గంజాయికి బానిసైతే, మధ్య, ఉన్నతి తరగతికి చెందినవారు డ్రగ్స్‌కి బానిసవుతున్నారని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వారం - వర్జ్యం

8-8-2022 సోమవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష
ఏకాదశి సా.5-01; జ్యేష్ఠ ఉ.11-40
వర్జ్యం లేదు
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వానుభవంతో తెలుసుకుంటారు.

**వృషభం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**కర్కాటకం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి సామాన్యం.శుభ వార్తలు వింటారు.

**సింహం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు.

**కన్య:** కుటుంబంలో ఐక్యత లోపిస్తుంది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**తుల:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు. గృహ యోగం.

**వృశ్చికం:** చిరకాల వాంఛ నెరవేరుతుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**ధనుస్సు:** ఆకస్మిక ఖర్చులు వచ్చి పడతాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**మకరం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారులకు రుణాలు మంజూరు.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణం లాభిస్తుంది. శత్రువులు మిత్రులవుతారు.

**మీనం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మల్లన్న చెంత కృష్ణమ్మ పరవళ్లు



## 3 రేడియల్ క్రస్ట్‌గేట్లతో కొనసాగుతున్న నీటి విడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు 7,ప్రభాతవార్త:** శ్రీశైలం మల్లన్న చెంత కృష్ణమ్మ పరవళ్ల త్రొక్కుతుంది. పాల నురుగల జలధారలతో డ్యాం నుండి రివ్వున ఎగసి పడుతు సంద ర్శకులను పులకింపజేస్తుంది.అదే విధంగా శ్రీశైలం జలశ యంకు పరుగుపరుగునా కృష్ణమ్మ సందడి చేసుకుంటూ వాగులు వంకలను సైతం ఒక్కటిగా కలుపు కుంటూ వడివడిగా సాగి వస్తుంది.ఎగువ నుండి తరలి వస్తున్న జల ఉధృతితో శ్రీశైలం డ్యాం తొనికిసులా డుతుంది. ఈక్రమం లోనే రిజర్వాయర్ వద్ద కృష్ణమ్మ జల్లులతో సందడి చేస్తుం డడంతో యాత్రికుల రద్ది పెరు గుతుంది.ఈ నేపథ్యాంలోనే ఎగువ ఉన్నా జలశయాల నుండి వచ్చిచేరుతున్న నీటిని జలవనరులశాఖ అధికారులు అంచనాలు వేస్తు అప్రమత్తంగా ఉన్నారు.ఈక్రమంలోనే జలశయం క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచుతూ,తగ్గిస్తు గరిష్టస్థాయి నీటినిల్వలను మెయింటినేన్స్ చేస్తున్నారు.అదే విధంగా శనివారం రాత్రి క్రస్ట్‌గేట్లను మూసివేసిన జలశయం అదికారులు తిరిగి నీటి ప్రవాహ వేగం పెరగడంతో ఆదివారం ఉధయం మరోమారు 3 రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరుగుతుంది.ఈ నేపథ్యాంలోనే శ్రీశైలం 3 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒకోక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 83,673 క్యూసేక్కుల నీరు సాగిపోతుంది.కాగా వరద నీరు అత్యదిక క్యూసేక్కులు చేరడంతో డ్యాం జలకళను సంతరించుకుంది.ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను మూసివేసి కేవలం విద్యుత్ ఉత్పత్తి ద్వారా 41,389 క్యూసేక్కుల నీరు,సుంకేసుల నుండి 50,904 క్యూసేక్కుల నీరు, మొత్తం 92,293క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వ యర్ ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.60 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 213.4011 టియంసిలుగా నమొదు అయింది. అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విద్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 31,658 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.



## పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

### నేటి నుంచి మూడురోజులు ఉత్సవాలు

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే వైదిక కార్యక్రమాలలో యాత్రికులు, సిబ్బంది వల్ల తెలిసీతెలియక చేసిన దోషాల నివృత్తికి చేపట్టే పవిత్రోత్సవాలకు ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయం నుంచి ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు తదితరులు విశ్వక్సేనుల వారితో వసంతమండపానికి వెళ్ళి అక్కడ ఆగమోక్తంగా అం కురార్పణ నిర్వహించి పుట్టమన్ను సేకరించారు. దీంతో మూడురోజుల పవిత్రోత్స వాలకు ఆరంభమైంది. సోమవారం ఉదయం నుంచి ఆలయంలోని సంపంగిప్రాకా రంలో విశేష కైంకర్యాలు, పూజలు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారికి నిర్వహిస్తారు. సాధారణంగా ప్రతిఏడాది ఈ పవిత్రోత్సవాలను ఆలయంలో శాస్త్రో క్తంగా అర్చకులు జరిపిస్తారు. ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఇప్పటికే ఈ మూడురోజుల ఉత్సవాలకు సంబంధించి 600 సేవా టిక్కెట్లను గృహస్థ భక్తులు అందుకున్నారు. 1962వ సంవత్సరం నుంచి టిటిడి ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది. పవిత్రో త్సవాల్లో తొలిరోజు నేటి ఉదయం 9నుంచి 11గంటల వరకు ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభర ణాలతో శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామి ఆలయ మాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. నేడు పవిత్రాల ప్రతిష్ట, రేపు పవిత్ర సమర్పణ, 10న పూర్ణాహుతి కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి. ఆలయంలో మూడు రోజులు ఆర్జితసేవలను టిటిడి రద్దు చేసింది.



ప్రమాణం చేయిస్తున్న హోంమంత్రి తానేటి వనిత

## రైతుల అభివృద్ధికై సొసైటీలు పనిచేయాలి

**కొవ్వూరు (నరసాపురం) - ప్రభాతవార్త :** రైతులు ఆర్థికంగా ముందంజ వేయ డంకోసం రాష్ట్రప్రభుత్వం పలు చర్యలు చేపట్టి అమలుచేస్తుందని రాష్ట్ర హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. కొవ్వూరు మండలం, మద్దూరు గ్రామంలో వ్యవసాయ శాఖ పరపతి సంఘం త్రిసభ్య కమిటి ప్రమాణ స్వీకా రోత్సవంలో ఆమె మాట్లాడారు. త్రిమెన్ కమిటీకి నామినెట్ అయిన తోట నారాయణరావు, చైర్మన్‌గా డైరెక్టర్ వేల్పూరి సత్యనారాయణ, ఇంజేటి గణేష్ లచే మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వి. గంగాధర శ్రీనివాస్, జెడ్పి వైస్‌చైర్మన్ శ్రీలేఖ, మున్సిపల్ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి, ఎంపిడివో పి.జగదాంబ, బండి పట్టాభిరామారావు, సుంకర సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 10 వరకు ఘాట్ రోడ్డు మూసివేత

## అమ్మవారి నివేదనకు 4 కేజీల 390 గ్రాముల గంగాళం బహూకరణ




4 కేజీల 390 గ్రాముల వెండి గంగాళాన్ని ఇఒకు అందచేస్తున్న దాతలు, భక్తుల రద్దీ దృష్ట్యా సౌకర్యాలు పరిశీలిస్తున్న ఆలయ ఇఒ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 7, ప్రభాతవార్త:** దేవాలయ అభివృద్ధి పనులు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం దేవస్థాన మునకు మంజూరు చేసిన రూ.70కోట్ల రూపాయల ఆలయ అభివృద్ధి పనులలో భాగముగా ఘాట్‌రోడ్డు ద్వారా దర్శనమునకు వచ్చు భక్తుల భద్రత దృష్ట్యా కొండచరియలు విరిగిపడే ప్రమాద నివారణ చర్యల తీవ్రతను తగ్గించుటకు జరుగుచున్న రాక్ మిటిగేషన్ పనులలో భాగంగా మెటీరియల్ కారణంగా పనులకు ఆటంక ఏర్పడి, ప్రస్తుతం పనులు నిర్వహించుచున్నందున ఆగష్టు 1 నుండి 3 వరకు 80% పనులు నిర్వహించగా మిగిలియున్న పనులు పూర్తిచేయుటకు ఆగస్టు 8 నుండి 10 వరకు ఘాట్ రోడ్డు నందు వాహనముల రాకపోకలు కూడా నిలుపుదల చేయడమైనది. కనకదుర్గా నగర్ నుండి లిఫ్ట్ మరియు మెట్ల మార్గములలో భక్తులను దర్శనమునకు అనుమతించడం జరుగుతున్నదని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరంబ తెలిపారు.

**అమ్మవారి నివేదనకు 4 కేజీల 390 గ్రాముల గంగాళం బహూకరణ:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానమునకు ఆదివారం హైదరాబాద్‌కి చెందిన హ్యాపీ మొబైల్స్ వారు మరియు కుటుంబ సభ్యులు అమ్మవారి నివేదనకు సుమారు 4 కేజీల 390 గ్రాముల గంగాళం బహుకరించారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారి వేదాశీర్వ చనం లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం అందచేశారు.

**నిత్యాన్నదాన విరాళం:** దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడ, అయోధ్య నగర్‌కు చెందిన తాయి కాత్యాయని, తాయి శేషగోపాల్ కుటుంబం రూ.1,00,116ల విరాళాన్ని, ఖమ్మంకు చెందిన కెవి కృష్ణ మోహన్ కుటుంబ సభ్యులు రు1,00,116ల విరాళాన్ని ఆలయ అధి కారులకు అందజేశారు. వారికి అమ్మవారి దర్శనం కల్పించి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపం డితులు వేదాశీర్వచనం పలికారు.

**దుర్గమ్మ సేవలో ప్రముఖులు :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము శ్రీ స్వామిఅమ్మవారల దర్శనార్థం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవి రవీంద్రబాబు దంపతులు రాగా, వారికి అమ్మ వారి దర్శనం కల్పించి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## తప్పని తేలితే ఎంపి మాధవ్‌పై సిఎం జగన్ చర్యలు తీసుకుంటారు: మంత్రి రోజా



**తిరుపతి,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ ఎంపి గోరంట్ల మాధవ్ వీడియో ఘటనపై తప్పని నిరూ పితమైతే, ఆయనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటా రని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా అన్నారు. విచారణ చేయడానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. అసలు ఆ వీడియో నిజమైందో?కాదో?తెలుసుకో కుండా తెలుగుదేశం నేతలు విమర్శలు చేయడాన్ని రోజా మండిపడ్డారు. ఈ ఘటనపై విచారణ జరుగుతుంటే అప్పుడే అంత తొందర దేనికని ఆమె ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ వీడియోపై తేల్చడానికి సమయం పడుతుందని, తప్పుచేస్తే జగన్ వదలిపెట్టరని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా టిడిపి, జనసేన నాయకులు తన నామజపం చేస్తున్నారని, దీన్ని బట్టి తనమీద వారికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని రోజా కౌంటర్ ఇచ్చారు. కాయలున్న చెట్టుకే దెబ్బలు తప్పవని వ్యాఖ్యానించారు.టిడిపి ప్రభుత్వహయాంలో ఎంతోమంది మహిళలపై దారుణాలు జరిగినా పట్టించుకోలేదని మంత్రి రోజా విమర్శలు గుప్పించారు.ఆదివారం తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలుసుకున్న మంత్రి రోజా ఈ సందర్భంగా వెలుపల మీడియాతో మాట్లాడారు. ఎంపి మాధవ్ వ్యవహారంపై ముఖ్యమంత్రి కూడా సీరియస్‌గానే ఉన్నారని తెలుస్తోందన్నారు. టీవీకార్యక్రమాలకు లక్షల్లో రెమ్యూనరేషన్ తీసుకునే తాను కారు కొనుగోలు చేయడంపై టిడిపి, జనసేన నాయ కులు విమర్శలుచేయడం విడ్డూరంగా వుందన్నారు. ఈ రోజుల్లో చిన్నచిన్న యాం కర్లు,నటులు కార్లు కొంటున్నారని,అయితే తాను కారు కొనడం తప్పేమీకాదన్నారు.

## నెల్లూరు జిల్లాలోని ఇస్కపాళెంలో దారుణం భార్యా, బిడ్డని హతమార్చి, భర్త ఆత్మహత్య



**అల్లూరు(నెల్లూరు), ఆగస్టు 7 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అల్లూరు మండల పరిధిలోని ఇస్కపాళెం గ్రామంలో ఆదివారం ఉదయం భార్యా, బిడ్డని హత మార్చి భర్త ఆత్మహత్య చేసుకున్న దారుణ మైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు ఇలావు న్నాయి. ఆవుల మురళి, ఆవుల స్వాతికి ఒకటిన్నర సంవత్సరం వివాహమైంది. వారికి ఐదు నెలల చంటి బిడ్డ వున్నాడు. అయితే స్వాతిపై భర్తకు అనుమానం ఏర్ప డింది. ఈ అనుమానంతో స్వాతిని, ఐదు నెలల చంటి బిడ్డను భర్త మురళి, ఆయన తల్లిదండ్రులు, సోదరి కలిసి హత మార్చారు. భర్త మురళికూడా ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. మృతురాలు తండ్రి తిరుపతి ఫిర్యాదు మేరకు భర్త ఆవుల మురళి,ఆయన తల్లిదండ్రులు,సోదరిపై కేసు నమోదు చేశామని తెలి పారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలిం చారు. పోస్ట్‌మార్టమ్ నివేదిక వస్తేవివరాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు.





జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో 16 పతకాలు సాధించిన డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్స్ స్విమ్మర్లు

## 16 పతకాలు కొల్లగొట్టిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్లు

**జగ్గయ్యపేట, ఆగస్టు7, ప్రభాతవార్త :** ఫస్ట్ స్పోర్ట్స్ ఎంగేజెస్ వారు ఆదివారం హైదరాబాద్‌విజయనగర్ కాలనీలోని జిహెచ్‌ఎంసి స్విమ్మింగ్‌పూల్‌లో నిర్వ హించిన జాతీయస్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్-2022 పోట ీల్లో తలపడిన ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు 16 పతకాలు కొల్లగొట్టారు. వయసు పరిధితో నిర్వ హించిన బ్రెస్ట్‌స్ట్రోక్, బ్యాక్ స్ట్రోక్, బటర్‌ఫ్లై, ఫ్రీస్టైల్ విభాగాల్లో ఎనిమిది మంది స్విమర్లు పాల్గొని 10 స్వర్ణపతకాలు, 4 రజిత పతకాలు, 2 కాంశ్య పతకాలను సాధించి తమ ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎనిమిది మం దిలో ఇరువురు మహిళలు చెరిమూడు వంతున ఆరు బంగారు పతకాలను కైవశం చేసుకుని సత్తాచాటారు. జగ్గయ్యపేటలో స్విమ్మింగ్‌పూల్ సదుపాయం లేకపోయినా పాలేటిలోనే శిక్షణ పొంది అక్కడే సాధనచేసి జాతీయస్థాయిలో 45-55 ఏండ్ల వయసులో ఇరువురు గృహిణులు లక్ష్మి, రమాదేవి ఆరు స్వర్ణపతకాలను గెలుచుకోవటం విశేషం. కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు తెలిపిన వివరాల ప్రకారం విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. పొట్టాబత్తిన లక్ష్మి (54) 50-55 ఏండ్ల వయసు కేటగిరిలో 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లై,బ్యాక్‌స్ట్రోక్‌లలో మూడుస్వర్ణపతకాలు సాధించారు. అలాగే 45-50 ఏండ్ల కేటగిరిలో పరిణం రమాదేవి (47) 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లై, బ్యాక్‌స్ట్రోక్‌లలో మూడు స్వర్ణపతకాలు గెలుచుకున్నారు.

## దాయాదుల మధ్య ఘర్షణ: ఒకరు మృతి, పలువురికి గాయాలు





మృతి చెందిన దేవపుత్రుడు, ఘర్షణలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళలు, అకుమల్ల చేరుకుని కాలనీవాసులతో మాట్లాడుతున్న డిఎస్‌పి

**అకుమల్ల(కోవెలకుంట్ల) ఆగస్టు7,ప్రభాతవార్త:** ఫ్యాక్షన్ బూతం అంతం అయిన కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఘర్షణలు నిత్యకృత్యమయ్యాయి. చిన్న చిన్న వివాదాలే పద్దెవి కావడంతో ఏకంగా హత్యలు చేసుకునే స్థాయికి చేరుకుంటున్నాయి.అలాంటిదే అకుమల్లలో చోటు చేసుకుంది. ఓ వ్యక్తిని హత్య చేసిన సంఘటన శనివారమ రాత్రి పొద్దు పోయిన పిదప జరిగింది.వివరాలోకి వెల్లితే సంజామల మండలంలోని అకుమల్ల గ్రామంలో ఎస్సి కాలనీలోనే దాయాదుల మధ్య చాలా కాలం నుండి ఇంటి వద్ద స్థలంల వివాదం జరుగుతుంది. ఇది చిలికి చిలికి గాలివానగా మారినట్లు శనివారం సాయంత్రం నుండి వివాదం అధికమైంది. అందులో బాగాం దేవపు త్రుడు అనే వ్యక్తి వారి దాయాదుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.ఈ ఘర్షణలో దేవపుత్రుడు మృతి చెందగా మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. డిఎస్‌పి వెంకటరామయ్య తెలిపిన వివరాల మేరకు దేవపుత్రుడు అతిని సమీప బంధువులు రాజన్నలకు గత కొంత కాలం ఇంటి వద్ద ఉన్న స్థలం విష యంలో గొడవలు జరుగుతున్నాయి.అయితే ఉన్న పలంగా శనివారం రాత్రి మరొక మారు ఘర్షణ చోటు చేసుకుంది.దీనితో ఒకరి నొరకు తోచుకుంటు ఘర్షణ పద్దారని చెప్పారు. అనంతరం ఒకరిపై మరొకరు సంజామల పోలీసుల స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకు న్నారని చెప్పారు.అనంతరం రాత్రి చాలా ప్రొద్దు పోయిన పిదప తిరిగి ఘర్షణ పద్దారని చెప్పారు. ఈ ఘర్షణలో దేవపుత్రుడిపై,రాజన్న ఓబులేసు,తానిస్ సంపత్, స్టీఫన్‌లు కర్రలు, కత్తులతో దాడి చేశారని చెప్పారు.ఈ దాడిలో దేవపుత్రుడు(35) అక్కడిక్కడే మృతి చెందగా అతని భార్య అరుణకుమారి, కుమా రుడు సామ్సన్ వంశీ, చెల్లెలు జయమ్మకు తీవ్రగా యలు అయ్యాయని చెప్పారు. వీరిని కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి చెప్పారు.



పోలవరం ప్రాజెక్టులో ఎగువ కాఫర్ డ్యాంను పరిశీలించిన మంత్రి అంబటి రాంబాబు

## పోలవరం త్వరితగతిన పూర్తి: మంత్రి అంబటి

**పోలవరం- ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టును చిత్తశుద్ధితో పనిచేస్తు ఇరిగేషన్, పోలవరం ప్రాజెక్టు అథారిటీ సభ్యుల సూచనలు సలహాలు మేరకు ప్రతి ఇష్టంగా కాకుండా త్వరత గతిన పూర్తి చేస్తామని జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.ఆదివారం పోలవరం ప్రాజెక్టులోని ఎగువ కాపర్ డ్యాం ఎత్తుచేసిన ప్రాం తాన్ని, దిగువ కాపర్ డ్యాం, స్పిల్‌వేను చూశారు.ఈ సందర్భంగా విలేకర్లతో మా ట్లాడుతూ గొప్పలు చెప్పుకోకుండా సమయానికి పూర్తిచేస్తామని,ఇది నేషనల్ ప్రాజెక్టు అని మంత్రి అన్నారు. డయాఫ్రమ్ వాల్ 100మీటర్లు లోతున ఎక్కడా వేయడం చూడలేదని, ఎక్కడైన వేస్తె 30మీటర్లు వేయడం మాత్రం చూశామన్నారు. దివం గత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కలలుకన్న ప్రాజెక్టు ఇది, దీనిని నెర వేర్చ వలిసినబాధ్యత మా భుజస్కంధాలపై ఉందని ఇది ఒక అదృష్టమన్నారు.దిగువ కాపర్‌డ్యాం ద్వారా ఎంత నీరు ప్రవహిస్తుందో చూసి దిగువ కాపర్ డ్యాం నిర్మిం చుకుంటూ వెళతామని దీనికొరకు సీడబ్ల్యూసి,పిపిఏ నిర్ణయం మేరుకు పని చేసు కుంటూ ఒక ప్లాన్ ప్రకారం ముందుకుపోతామని చెప్పారు.డయాఫ్రమ్ వాల్ ఎంత వరుకు పోయింది,నేషనల్ హైడ్రో కార్పొరేషన్ వాళ్లు చూడాలని ఆ ప్రాంతంలో వరద నీరు ఎక్కువుగా ఉండటం వల్ల సాధ్యం కావడం లేదన్నారు.పిపిఏ మెంబర్ సెక్రటరీ రఘురామ్ డైరెక్టర్ దేవేంద్రరావు,ఛీఫ్ ఇంజనీరు రాజేష్ కుమార్ ఉన్నారు.

# పట్టించుకోకుంటే..కూలడానికి సిద్ధం!

## చారిత్రక టిటిడి పురాతన భవనాన్ని కాపాడుకోరా!?





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దాదాపు నూటఇరవై సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన భవనం కూలడానికి సిద్ధంగా ఉన్నా దానివైపు కన్నెత్తిచూసే పాలకమండలి, యాజమాన్యంగానీ, అధికారులు గానీ లేరా?అనే ప్రశ్నలు తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగుల్లోనేగాక తిరుపతి వాసుల్లో వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు ప్రముఖ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం పరిపాలన పూర్తిగా ఈ భవనం నుంచే సాగింది. ఎందరో కార్యనిర్వహణాధికారులు, సమర్థులైన అధికారులు, ఉద్యోగులు పలు విభాగాల్లో సేవలందించారు. అంతటి చరిత్ర ఉన్న టిటిడి ఈ భవనాన్ని ఇప్పుడు విస్మరించడం అటు టిటిడి ఉద్యోగుల్లో ఇటు శ్రీవారి భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ భవనం తిరుపతి నగరనడిబొడ్డున శ్రీగోవిందరాజస్వామి ఆలయానికి పడమరవైపు ఉంది.

సుమారు నూట ఇరవైసంవత్సరాల చరిత్ర ఉన్న ఈ భవనాన్ని మర మ్మతులు చేయడంకంటే మళ్ళీ దానిస్థానంలో కొత్త భవనం నిర్మించడమో లేక వాహనాల పార్కింగ్ స్థలంగా వినియో గించుకున్నా టిటిడికి ఆదాయం సమకూరుతుందని పలువురు తిరుపతివాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనం వెనుకవైపు అతిపెద్ద రాగిచెట్టు కూడా ఉండటంతో బాటు భవనంపై చిన్నచిన్న చెట్లు కూడా ఉన్నాయి. ఈ చెట్లు విరిగిపడితే భవనం కూలిపోతుంది. ఇప్పటికే భవనం పై స్లాబ్ పెచ్చులూడటం, భవనం చుట్టూ బీటలు వారడం కనిపిస్తోంది. నిత్యం నగరవాసులతో రద్దీగా ఉండే ఈ పాత టిటిడి హుజూర్ కార్యాలయం(టిటిడి పాత పరిపాలనభవనం)భారీ వర్షాలు కురిస్తే భవనం కూలితే ప్రమాదం లేకపోలేదు. తాత్కాలికంగా ఈ భవనంలో ట్రాన్స్‌కో విభాగం శాఖ కూడా ఉంది. గతంలో టిటిడి హిందూ ధర్మ ప్రచారపరిషత్ కార్యాలయం కూడా నిర్వహించారు. ఎంతో విలువైన బంగారుమెరుగులు దిద్దే భవనం కూడా ఇందులోనే నిర్వహిస్తున్నారు. కోట్లరూపాయలు వ్యయంతో ప్రస్తుతం టిటిడిపరిపాలన భవనంలో ఆధునీకరణ,మర మ్మతులు,సుందరీకరణ చేస్తున్నటిటిడి అధికారులు పాత హుజూర్ కార్యాలయం మరచిపోవడం మరీ విడ్డూరంగా ఉంది.

**శ్రీవారి పంచలోహ విగ్రహాలు,బంగారుతాపడం ఇక్కడే!:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతిదేవస్థానం ధార్మిక సంస్థ కావడం, తిరుమల ఏడుకొండల వెంకన్న ఆలయంతోబాటు తిరుపతి,తిరుచానూరు, అప్పలాయగుంట, శ్రీనివాసమంగాపురం,కార్వేటినగరం, నాగలాపురం తదితర టిటిడి అనుబంధ ఆలయాలకు పంచలోహ విగ్రహాలు ,బంగారు తాపడం పనులు వంటి అవసరమైతే ఈ పాత హుజూర్ కార్యాలయంలోని భవనంలోనే జరుగుతాయి. అంతేగాక దేశం నలుమూలల వున్న పలు హిందూ ఆలయాలకు ఏదేని పంచలోహ విగ్రహాలు, బంగారుతాపడం పనులు అవసరమైతే ఆర్డర్ చేసిన వాటికి తిరుపతి నగరంలోని ఈ భవనంలోనే తయారీ పనులు చేస్తున్నారు. ఎంతో విలువైన జ్యువలరీవిభాగం కూడా ఇందులోనే ఉండటం విశేషం.

ఎంతో చారిత్రకమైన రాతికట్టడాలుతో నిర్మి తమైన పాత హుజూర్ కార్యాలయం, ప్రాంగణంలో అభయ ఆంజనేయస్వామి ఆలయం ఉంది. జ్యువలరీ విభాగం పనులు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న పురాతన భవనాన్ని టిటిడి పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని టిటిడి వర్గాలతోబాటు శ్రీవారి భక్తులు కోరుతున్నారు. ఏటా 3వేల కోట్లరూపాయల వరకు ఆదాయం చేకూరే టిటిడికి ఈ చిన్నభవనం పునఃనిర్మించడం ఒక లెక్కకాదని అంటున్నారు. మరీ ఈ పురాతన భవనం ఇలాగేవదిలేస్తారా?లేక బాగోగులు పట్టించుకుని ఆదాయం వచ్చేలా చూస్తారా? అనేది పాలకవర్గం నిర్ణయంపై ఆధారపడనుంది.



## వెంకన్నపై భక్తివిశ్వాసాలు: హైదరాబాద్ భక్తుల గంగాళం హుండీ విరాళం

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో దేశంలోని భక్తులు పలు రకాలుగా, విధాలుగా విరాళాలు ఇస్తుంటారు. ఆదివారం సాయంత్రం తెలంగాణా హైదరాబాద్‌కు చెందిన గంజి రమేష్ దంపతులు 14లక్షలు రూపాయలు విలువైన హుండీకి ఉపయోగించే రాగి గంగాళాలలను 11వాటిని విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాలను ఆదివారం రాత్రి తిరుమలలోని వసంతమండపంలో ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబుకు అందజేశారు. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో సమర్పించే వాటిని హుండీల్లో వేయడం పరిపాటి. ఈ హుండీ కోసం వినియోగించే రాగి గంగాళాలను తిరుపతి సమీపంలోని రంగంపేటకు చెందిన భక్తులు సమర్పించుకోవడం ఆనవాయితీ. అయితే ఈ సారి హైదరాబాద్ భక్తులకు అవకాశం వచ్చింది.

వార్త

అన్ని సంపదలకన్నా అమూల్యమైనది కాలం.
-జెఫర్‌సన్

# తైవాన్‌పై సైనికచర్యకు చైనా సంకేతాలు!

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం నెలలుగా కొనసాగుతూ ప్రపంచదేశాలను కలవరపెడుతున్న సందర్భాలు మరవకముందే మరోయుద్ధం తెరపైకి వస్తోంది. అదే తైవాన్‌పై చైనా యుద్ధవిన్యాసాలు ఈ వాతావరణాన్ని సృష్టంచేస్తున్నాయి. అమెరికా ప్రతినిధుల చట్టసభ స్పీకర్ నాన్సీ పెలోసీ తైవాన్ పర్యటన ఇందుకు ఆజ్యంపోసిందనే చెప్పాలి. ముందునుంచే దశాబ్దాలుగా వాణిజ్యపరంగాను, ఆర్థికంగాను ఆధిపత్యం కోసం పాకులాడుతున్న ఈరెండు దేశాల మధ్య ఇపుడు పెలోసీ పర్యటన మరింత అగ్గిని రాజేసింది. తన పర్యటనను ఎవ్వరూ ఆపలేరని చెప్పిన పెలోసీ తన ఆసియా పర్యటనలో భాగంగా మలేసియా, జపాన్‌ల నుంచి అటుగా తైవాన్‌లో పర్యటించారు. తైపీ విమానాశ్రయంలో తైవాన్‌నుంచి ఆమెకు అపూర్వ స్వాగత సత్కారాలు లభించాయి. అక్కడి పాలక ప్రతినిధులతో చర్చలు జరిపి తైవాన్ నుంచి బయలుదేరిన పెలోసీ తైవాన్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఆసియా పసిఫిక్‌ప్రాంతంలో ఉద్రిక్తతలు రెచ్చగొట్టే శక్తులను తీవ్రంగా అణిచివేయాల్సిన అవసరం ఉందని కూడా చైనాపై పరోక్ష ప్రకటనలు గుప్పించారు. మరోపక్క చైనా మరో అడుగుముందుకేసి యుద్ధ విన్యాసాలను చేపట్టింది. వాస్తవానికి తైవాన్‌ను ఆక్రమించుకోవడం చైనాకు పెద్ద సమస్యేమీ కాదు.కానీ అటుగా తైవాన్ జలసంధి గుండా జరుగుతున్న అంతర్జాతీయ జలవాణిజ్యంపరంగా ఇతర ప్రపంచదేశాలు తైవాన్‌కు మద్దతుగా నిలుస్తాయని చైనాకు ముందుగానే తెలుసు. అందుకనే తైవాన్‌చుట్టూ యుద్ధ విన్యాసాలు జరిపి తమ ఆయుధ సంపత్తి సత్తాను ప్రపంచదేశాలకు చాటిచెప్పి ఇకపై ఎలాంటి ఏకపక్ష పర్యటనలు జరపకుండా చేయాలన్నది వ్యూహంగా ఉంది. తైవాన్‌చుట్టూ సైనిక ఉద్రిక్తతలు పెంచడంద్వారా సముద్రరవాణాపై కూడా తమ పట్టును నిలుపుకోవాలన్నదే చైనా వ్యూహంగా ఉంది. వాస్తవానికి దక్షిణచైనా సముద్రజలాలు చైనాతోపాటుగా పదిదేశాలకు సరిహద్దులున్నాయి. బ్రూనై,కాంబోడియా,ఇండోనేసియా, మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, తైవాన్,థాయిలాండ్, వియత్నాం దేశాలకు ఈ దక్షిణ చైనా సముద్రజలాలపై అధికారం, హక్కులున్నాయని వాదిస్తుంటే వాటన్నింటినీ కాదని చెపుతున్న చైనా అసలు తైవాన్ తమ అంతర్భాగమని మొత్తం హక్కులు ఆధిపత్యం అంతా తమదేనన్నట్లు వ్యవహరిస్తోంది. అందుకు తగినట్లుగానే ఇపుడు నాన్సీ పెలోసీ పర్యటన ముగిసిన వెంటనే తైవాన్ చుట్టూ మొత్తం 70కిపైగా యుద్ధవిమానాలు నలుదిక్కులా విన్యాసాలు చేపట్టాయి. అలాగే తైవాన్ జలసంధి సరిహద్దుల్లోకి చైనా యుద్ధనౌకలు చొచ్చుకువచ్చి తమ ఆధిపత్య ధోరణిని ప్రదర్శించాయి. తైవాన్ విషయంలో ఎవరు జోక్యం చేసుకున్నా ఇదే పరిస్థితి ఎదురవుతుందని చెప్పే ప్రయత్నంచేసినా యుద్ధానికి మాత్రం దిగడంలేదు. దీని వల్ల చైనాకే ముప్పు ఎదురవుతుందని కూడా జిన్‌పింగ్ పాలకవర్గానికి తెలుసు. అందువల్లనే యుద్ధవిన్యాసాలతో తైవాన్‌ను తమదారికి తెచ్చుకోవడం ఒక ఎత్తు అయితే, తైవాన్ చుట్టూ సైనిక ఉద్రిక్తతలను రెచ్చగొట్టి సముద్ర రవాణాపై ప్రభావం చూపించి తమ పట్టునిరూపించుకోవాలని మరో వ్యూహంతో చైనా ముందుకువెళుతోంది. దక్షిణచైనా సముద్రజలరవాణాపై ఆధారపడిన అమెరికా మిత్రదేశాల అంతర్జాతీయ వ్యాపారాలను దెబ్బతీయాలన్నది చైనా దీర్ఘకాలిక వ్యూహంగా ఉంది. ఆ ఆటలు సాగనీయకుండా ఉండేందుకే ఇపుడు క్వాడ్‌కూటమి గట్టి ప్రయత్నాలు చేస్తోంది. వాటిలో అమెరికా,జపాన్, ఆస్ట్రేలియా, భారత్‌లు కూటమి కడితే ఇపుడు ఆ కూటమిలో తాముసైతం సిద్ధమేనని బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు ముందుకువస్తున్నాయి. రానున్న భవిష్యత్ పరిస్థితులను పరిగణనలోనికి తీసుకునే అమెరికా ముందస్తు వ్యూహంతో వ్యవహరిస్తు నాన్సీ పెలోసీ పర్యటనకు ఆమోదం తెలిపింది. ఎప్పటినుంచో కొరకరాని కొయ్యగా మారుతున్న తైవాన్‌ను దారికితెచ్చుకోవడం చైనాకు సైతం సమస్యగానే ఉంది. పైగా అమెరికాతో అంటకాగడం ఎంతమాత్రం ఇష్టంలేదు. అలాగని దక్షిణచైనా సముద్రంలోని వ్యూహా త్మక ప్రాంతంలో ఉన్న తైవాన్‌ను ఆక్రమించుకోవడం అంటే చైనాకు అంత సులువేమీ కాదు. ఆక్రమణకు పాల్పడేందుకు ముందు తైవాన్‌కు చుట్టూ ఉన్న దేశాల మద్దతును కూడగట్టాలి. ఆదేశాలు ఇప్పటికీ సముద్ర జలాలపై హక్కులపరంగా చైనాను తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నాయి. క్వాడ్ దేశాలకు మద్దతునిస్తున్నాయి. స్వయం ప్రతిపత్తితో కొనసాగుతున్నా హాంకాంగ్ తరహా భూభాగ మేనని, తమ భూభాగంలోనిదేనని తైవాన్‌పై ప్రకటిస్తున్న చైనా తమను కాదని అమెరికా స్పీకర్‌ను ఆహ్వానించి అక్కున చేర్చుకోవడంపై కుతకుతలాడుతోంది. అందుకే యుద్ధవాతావరణం, ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు ఈ విన్యాసాలు చేపట్టింది. అటు అమెరికా అధ్యక్షుడు బైడెన్ సైతం చైనా సైనిక చర్యకు పాల్పడితే తైవాన్‌కు అండగా నిలుస్తామని ముందే ప్రకటించారు. అలాగే అమెరికా మిత్రదేశాలు కూడా తైవాన్‌కు మద్దతిస్తున్నాయి. వీటన్నింటినీ పరిగణనలోనికి తీసుకున్న చైనా తన దూకుడు పెంచకపోతే భవిష్యత్తులో దక్షిణచైనా సముద్ర జలాలపై హక్కులు సైతం కోల్పోతామని,తద్వారా జలవాణిజ్యంలో ఇకతాము నిమిత్తమాత్రులం అవుతామన్న భావనతోనే తైవాన్‌పై తమ హక్కులు వదులుకునేందుకు సిద్ధంగాలేదని తెలుస్తోంది.అయితే యుద్ధానికి సన్నద్ధం అయితే మరో ఉక్రెయిన్ తరహాలో ఇపుడు తైవాన్ చుట్టూ ఉన్న దేశాలే కాకుండా అమెరికా మిత్రదేశాలుసైతం ముందుకు రావచ్చని తైవాన్‌స్పష్టమైన సంకేతాలు పంపిస్తోంది.ఈ వాతావరణంలో ఇపుడు చైనా వేస్తున్న అడుగులు ఆసియా పసిఫిక్‌ప్రాంతంలో అత్యంత కీలకం అవుతున్నాయి.

కష్టమేమిటో ఎరుగనివాడికి సుఖం విలువ తెలియదు.




కె.స్టాన్ స్లావిస్కి

తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.



విలియం కాంటన్

## ప్రజావాక్కు



### బిజెపి కపట నాటకాలు!

అమరావతే రాజధాని అని అందుకు బిజెపి కట్టుబడి ఉందని ఆపార్టీ రాష్ట్రనేతల ప్రకటనలు, యాత్రలు నమ్మశక్యంగా లేవు. రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చినప్పుడే ప్రధాని, కేంద్ర హోంమంత్రి అది తగదని, ఆచరణ సాధ్యం కాదని ఒక మాట చెబితే రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. ఈ నిజం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి తెలుసు. కేంద్ర,రాష్ట్ర నేతలుఇప్పటివరకూ మౌనంగా ఉండటం అసలు కేంద్రమే వెనుక నుండి ఈ నాటకాలు ఆడిస్తున్నదని ప్రజలు అనుకోవడంలో తప్పులేదు. ఎందుకంటే గత ప్రభుత్వం అమరావతిలో కేంద్ర, కేంద్ర సంస్థల కార్యాలయాలకు తగు భూమి కేటాయించినా, ఆయాశాఖల వారిని ఉపరాష్ట్రపతిగారు కోరినా నిర్మాణాలు ప్రారంభించలేదు. అలాగే రాష్ట్ర హైకోర్టుకు రాజధాని విషయంలో తమకు బాధ్యత, సంబంధం లేదన్నట్లు కప్పదాటు అఫిడవిట్ ఒకటి ఇచ్చి చేతులు దులుపుకున్నారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెడపోకడలకు పరాకాష్ఠ!

రాష్ట్రంలోఅధికారపార్టీ నేతలనుంచి వాలంటీర్ల వరకు అసభ్య, జుగుప్సాకర, అసాంఘిక కార్యకలాపాలు,అత్యాచారాల వార్తలు, వీడియోలు నిత్యం మీడియాలో వస్తున్నాయి. హత్యలు చేసి శవాలను డోర్ డెలివరీ చేస్తున్నారు. పోలీసు వ్యవస్థ కూడా వీరికి వెన్నుదన్నుగా నిలవడంతో పోలీసులపై నమ్మకం లేక బాధితులు సి.బి.ఐ విచారణ కొరకు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఆ సి.బి.ఐ. విచారణలను సజావుగా సాగనివ్వక అడుగడుగునా అడ్డుపడుతున్నారు. తాజాగా ఓ పార్లమెంట్ సభ్యుని వీడియో ఈ దుశ్చర్యలకు పరాకాష్ఠగా నిలిచింది! ఈ అరాచకాలకు అడ్డుకట్టపడేదెలా?

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళీనగర్, విశాఖపట్నం

### సత్వర న్యాయం అవశ్యం!

రాష్ట్ర హైకోర్టులో ఖాళీగా ఉన్న ఆరు జడ్జీపోస్టుల భర్తీకి కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలి. అలాగే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిపాదనను ముఖ్యమంత్రి తిరస్కరించడం సరికాదు. రాష్ట్ర హైకోర్టులో ఇప్పటికే రెండు లక్షల ముప్పై అయిదువేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 45వేల కేసులు పది సంవత్సరాలు పైబడినవే! ప్రజలు ఇప్పటికే లోపభూయిష్ట పాలనతో పెద్దయెత్తున న్యాయస్థానాల నాశ్రయిస్తున్నారు. ఆపైనకోర్టు ధిక్కరణ కేసులూ పెరిగిపోతున్నాయి కొత్త జిల్లాలు, గ్రామ సచివాలయాలతోనే పాలన మెరుగుపడలేదు. సత్వర న్యాయం కూడా అవశ్యం. పాలనకు కొలబద్ధ కూడా!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అప్రమత్తంగా ఉండాలి

దేశంలో మంకీపాక్స్ కేసులు ఒకటిరెండు బయటిపడిన రోజుల వ్యవధిలోనే త్రిస్సూర్‌లో ఒక మరణం కూడా సంభవించిన నేపథ్యంలో మంకీపాక్స్ కలిగించే ముప్పుపై సర్వత్రా ఆందోళనలు పెరుగుతున్నాయి. అయితే మంకీపాక్స్ వల్ల మరణాలు చాలా అరుదే అయినప్పటికీ జనాభాపై ఆధారపడి కూడా ఇది మారే అవకాశముందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంటోంది. గతంలో మంకీపాక్స్ కేసులు నమోదయిన 20 సంవత్సరాల తర్వాత మరలాఇప్పుడు తాజాగా ఈవ్యాధి విస్తరిస్తోంది. తొలుత ఆఫ్రికా ఖండానికే పరిమితం అనుకునే మంకీపాక్స్ ఇప్పుడు కొత్తగా అనేక దేశాలకు విస్తరిస్తున్నట్లు తెలుస్తోంది. బ్రిటన్, అమెరికా, స్పెయిన్, ఇజ్రాయిల్‌తోసహా 12 దేశాలలో ఈ వైరస్ వేగంగా విస్తరిస్తోందని, 100 శాతం మరణాలకు కారణమయ్యే ఈ వైరస్ భారత్‌లో కూడా అతి త్వరలోనే వచ్చే అవకాశాలు ఎక్కువ అన్న వార్తల పట్ల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇ-పోస్టు ద్వారా ఇంటికే జెండా!

ఈపోస్ట్ ద్వారా తపాల శాఖ ఇంటి వద్దకే జాతీయజెండాను అందచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం. దేశం 75ఏళ్ల స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకుంటున్న వేళ ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా తపాలాశాఖ ఈ పోస్ట్ వెబ్‌సైట్‌లో కేవలం 25 రూపాయలు చెల్లిస్తే పోస్ట్‌మెన్ మనం తెలియచేసిన చిరునామాకు జాతీయ జెండాను అందచేస్తారు.అలాగే దేశవ్యాప్తంగా1.6లక్షల తపాల కార్య కలాపాల్లో కూడా జాతీయ జెండాలను విక్రయిస్తున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### క్షీణదశకు చేరిన నాటకరంగం

ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలలో నాటకరంగం అద్వితీయంగా వెలుగొంది. యావత్ దేశానికే తలమాణికంగా నిలిచింది. మన నాటకరంగం నుండి రచయితలు, నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతో మంది సినీరంగంలో ప్రవేశించి తమ అద్భుత పనితీరుతో ప్రపంచఖ్యాతి పొందారు. నాటకరంగానికి తెలుగు రాష్ట్రాలలో ఆదరణ బాగా ఉండేది. కాలక్రమేణా పెరిగిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వలన కంప్యూటర్లు, మొబైల్స్‌తోపాటు టి.వి ఛానెల్స్ విరివిగా అందుబాటులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో తన ప్రభావాన్ని కోల్పోతూ క్షీణదశకు వచ్చింది.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

# భావితరాల భవిష్యత్తుకు భద్రత ఏది?

**గతంలో ఒక్కొక్క రకం గురుకులంలో ఒక్కోరకంగా డైట్ విధానం అమల్లో ఉండేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని గురుకులాలో ఒకే రకమైన డైట్‌ని విద్యార్థులకు అందిస్తున్నారు. భవిష్యత్ తరాలపట్ల బాధ్యత లేకుండానిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దేశాభివృద్ధికి విఘాతం.ఇప్పటికైనా పాలకవర్గాలు కళ్లుతెరిచి, విద్య, వైద్యరంగాలపై అత్యధిక నిధులు కేటాయించి నాణ్యమైన సమాన విద్యను, నాణ్యమైన సమాన చికిత్సలను అంతరాలు లేకుండా అందించినప్పుడే భవిష్యత్ తరాలు ఆరోగ్యకరంగా బాగుంటాయి. ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి.**



తండా సదానందం

విద్య ద్వారానే వికాసం, వికాసం ద్వారానేమేధస్సు అభివృద్ధి చెందుతుంది. తద్వారానే మనిషి మహోన్నతుడుగా తీర్చిదిద్దబడతాడు. మానవ సమూహం ఆదర్శవంతంగా తయారవుతుంది. అప్పుడే సమాజం ఆరోగ్యకరంగా పురోగామించబడుతుంది. మానవ ప్రవర్తనలో మార్పు తెచ్చేది విద్య మాత్రమే. విద్యలేని వాడు వింతపశువు అన్నారు పెద్దలు. ప్రస్తుత సమాజంలో విద్యకు అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. ఏ దేశమైన, ఏరంగమైనా అభివృద్ధి చెందాలంటే విద్య మాత్రమే సాధనం. అందుకే అన్నిదేశాల్లో విద్యావిధానం పట్ల అత్యంత శ్రద్ధ వహిస్తారు. అధిక నిధులు కేటాయించి కామన్ స్కూల్ విద్య, ఉచిత విద్యను అందిస్తున్నారు. కానీ అత్యంత కీలక రంగమైన విద్యారంగాన్ని భారత పాలకులు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. అధికనిధులు కేటాయించి ప్రభుత్వవిద్యను బలోపేతం చేసి గ్రామీణ విద్యజీవితాన్ని పరిరక్షించి ఆదుకోవాల్సిన పరిస్థితులలో అశ్రద్ధ చేయడం యావత్ భారత జాతికి ద్రోహం తలపెట్టినట్లే. 75 సంవత్సరాల నుండి వందలాది కమీషన్లు వేయడం జరిగింది. కానీ భారతీయ విద్యావిధానం ఫలితాలు ఇవ్వని ప్రయోగశాలగానే మారింది. ఇప్పటికినీ వందశాతం అక్షరాస్యత రేటు సాధించబడలేదు. సాధించినదని చెబుతున్న అక్షరాస్యత శాతంకూడా వట్టి డొల్లతనమే.స్వాతంత్ర్యం వచ్చేనాటికి అక్షరాస్యత 12శాతం మాత్రమే. ప్రస్తుతం 74శాతం అక్షరాస్యులుగా ఉన్నారు. ఇంకా 26 శాతంమంది అనగా ముప్పైఐదు కోట్ల మందికిపైగా నిరక్షరాస్యులుగానే ఉన్నారు.ప్రపంచవ్యాప్తంగా 78.1కోట్లమంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. అనగా ప్రపంచ నిరక్షరాస్యులలో సగం మంది మన దేశంలోనే ఉన్నారు. దేశంలో అందిస్తున్న విద్య కూడా నాణ్యమైనది కాదు. నాసిరకం విద్య అరకొర వసతులతో కొద్ది మందికి మాత్రమే అందుతుంది. విద్యగంధం లేని బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఇంకానూ బడిబయటే ఉన్నారు. బాలకార్మికులుగా తమ తల్లిదండ్రులకు ఆర్థికంగా సహాయపడుతున్నారు. ప్రభుత్వరంగంలోని విద్యాలయాలు అన్ని నిర్వీర్యం చేయబడుతున్నాయి. విద్యను అందించే సామాజిక బాధ్యత నుండి ప్రభుత్వాలు పూర్తిగా వైదొలుగుతున్నాయి. విద్యావ్యాపారం మరింతగా ప్రోత్సహించబడి మూడు పువ్వులు ఆరు కాయలుగా దినదినాభివృద్ధి జరుగుతుంది. ఇదిలా ఉండగా పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో బాసర ట్రిపుల్ ఐటీలో గురుకుల పాఠశాలలో, కస్తూరిబా గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలలో మెడికల్ కాలేజీలలో, ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లల్లో సైతం నాణ్యమైన పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన భోజన సదుపాయాలు అందించడం లేదు. పెరిగేవయసులో నాణ్యమైన ఆహారాన్ని అందించి వారి పెరుగుదలకు,ఎదుగుదలకు తోడ్పడకుండా నాసిరకం బియ్యం సప్లయ్, కుళ్లిన కోడిగుడ్లు, కుళ్లిన కూరగాయలు, కల్తీ వంటనూనెలతో శుభ్రత,శుచి లేకుండా భోజన సదుపాయాలు కల్పించడం మూలంగా ఈ మధ్యకాలంలో వాటిని ఆరగించిన పలువురు విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఆస్పత్రుల పాలయ్యారు. దీంతో నాణ్యమైన ఆహారం పెట్టాలని డిమాండుతో గత కొద్దిరోజులుగా రాష్ట్రంలో తరుచుగా విద్యార్థులు రోడ్లు ఎక్కుతున్నారు. మంచి భోజనం, మంచి వసతుల కోసం గత జూన్‌నెలలో వారం రోజుల పాటు నిరసనదీక్ష చేపట్టిన తర్వాత కూడా బాసర ట్రిపుల్ ఐటీలో ఎటువంటి ఫలితం కానరాలేదు. ప్రభుత్వం తీరు మారలేదు. జులై 15వ తేదీన అదే బాసరలో మధ్యాహ్నం పెట్టిన ఫ్రైడ్‌రైస్ తిని 600 మంది విద్యార్థులు వాంతులు విరోచనాలతో ఆస్పత్రి పాలయ్యారు. అదే జిల్లాలో ముధోల్ ట్రైబల్ రెసిడెన్షియల్ పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని ఐదు రోజులుగా తాగేందుకు మంచినీళ్లు కూడా ఇవ్వడం లేదని ధర్నా నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇచ్చోడ మండలంలో మహాత్మ జ్యోతి



బాపూలే బిసి వెల్ఫేర్ హాస్టల్లో నాణ్యమైన భోజనంపెట్టడం లేదని పిల్లతోపాటు తల్లిదండ్రులు కూడా ఆందోళన చేశారు. విశ్వవిద్యాలయాలలో సైతం క్వాలిటీ ఫుడ్ అందించడం లేదని కాకతీయ, తెలంగాణ యూనివర్సిటీలో మెస్‌కు తాళంవేసి నిరసన చేపట్టారు. గద్వాల జిల్లా గట్టుసోషల్ వేల్ఫేర్ గురుకులంలో చికెన్ తిన్న 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో హుటాహుటిన సిబ్బంది హాస్పిటల్‌కి తరలించారు.సిఎం ఇలాకా అయినా సిద్ధిపేట పట్టణ కేంద్రంలో మైనారిటీ గురుకులంలో ఫుడ్‌పాయింజ్ అయినందున 128మందిని హాస్పిటల్లో అడ్మిట్‌చేశారు. ఇలా చెప్పుకుంటూపోతే రాష్ట్రంలో ప్రతిచోట ప్రతిప్రాంతంలో ఏదో ఒక రోజు ఇదేపరిస్థితి నెలకొని, వరుస సంఘటనలు జరుగుతున్నవిద్యార్థుల భద్రత గాలికి వదిలేయడంతో ఆందోళనకరంగా ఉంది. పాలకులకు విద్యపట్ల విద్యార్థులైన భావిభారత పౌరుల భవిష్యత్తుపట్ల బాధ్యత లేదు. గత జూన్‌లో వారంరోజులపాటు ప్రజాస్వామికంగా నిరసనలు తెలిపిన బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులు ఆందోళనకు దిగగా సాక్షాత్తు విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి దర్శించి నాణ్యమైన భోజనంతోపాటు అక్కడ గుర్తించిన 12 సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన వారం రోజులు తిరగకముందే ఫుడ్ పాయిజన్ సంఘటన వెలుగులోకి రావడం విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంజరిగింది. ఉజ్వల భవిష్యత్తున్న దేశంకోసం ఎన్నోఆవిష్కరణలు పరిశోధనలు చేయనున్న,ఉన్నత మేధాశక్తి కలిగిన భావి ఇంజినీర్లు ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలవడం,నాసిరకం ఆహారంవల్ల దీర్ఘకాలంలోజీర్ణకోశ సమస్యలు వస్తాయని, ప్రస్తుతం కూడా కడుపుమంట,కడుపునొప్పి వంటి సమస్యలతో కూడినగ్యాస్ట్రిక్ సమస్యలు విద్యార్థులను బాధపెడుతున్నాయని, వీటితోపాటు హైపటైటిస్ బి కూడా సోకుతుందని వైద్యనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశాభివృద్ధికి కీలకంగా పనిచేయనున్న భవిష్యత్ తరాలకు పాయిజన్ ఇచ్చి యువ సంపదను చేతులారా నాశనం చేయడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో గురుకులాలు అన్ని ప్రభుత్వ స్కూల్లో చదువుకునే విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెడదామని గొప్పలు చెప్పింది. కొన్ని నెలలు మాత్రమే సన్న బియ్యంసరఫరా చేశారు. గత ఏడాది నవంబర్ నెల నుండి అన్ని సర్కార్ పాఠశాలలు, గురుకులాలకు, హాస్టళ్లకు దొడ్డుబియ్యం సరఫరా చేస్తున్నారు. కొన్ని నెలలుగా మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ నుంచి పురుగు పట్టిన, తుట్టేలు కట్టిన, ముక్కిన బియ్యం వస్తున్నాయని ప్రిన్సిపాల్, వార్డెన్లు చెబుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరవయ్యాడు. ఫలితంగా విద్యార్థులకు నాసిరకం భోజనం దిక్కవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం 2017-18 విద్యాసంవత్సరంలో ఖరారు చేసిన ఛార్జీలను గత ఐదేళ్లుగా పెంచలేదు. ప్రస్తుత మార్కెట్ ధరలతో పోల్చుకుంటే ఇవి ఏ మూలకూ సరిపోవడంలేదు. దీంతో భోజనం నాణ్యత ప్రమాణాలు పూర్తిగా తగ్గిపోయాయి. వంట వన్డే ఏజెన్సీలకు బిల్లులు సక్రమంగా అందించక నెలలతరబడి జాప్యం చేయడంతో కిరాణా దుకాణాలలో అప్పులు చేయాల్సివస్తుండడంతో నాణ్యతలేని భోజనాన్ని తయారు చేస్తున్నారు. ఇటీవల నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడం, కూరగాయల ధరలు ఆకాశాన్నంటడంతో అదే సాకుగా నాణ్యతలేని సాధారణ కూరలు, నీళ్ల సాంబార్‌ని విద్యార్థులకు అందిస్తున్నారు.విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా హాస్టల్లో వసతి సౌకర్యం, భోజనశాల, వంట చేయడానికి అనుకూలమైన కిచెన్, సిబ్బంది, నాణ్యమైన శుభ్రమైన పాత్రలు అందుబాటులో లేకపోవడం, పర్యవేక్షణ కొరవడడం, సంఘటనలు జరిగినప్పుడే ఆ పాఠశాలను సందర్శించి హడావుడి చేసి సిబ్బంది పాత్రఉన్నా లేకున్నా అక్కడున్న ఉద్యోగులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవడం తప్పశాశ్వత పరిష్కార మార్గం కనిపెట్టకుండా పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించినట్లు తక్షణమే నాణ్యమైన సన్నబియ్యం అందించాలి. గతంలో ఒక్కొక్క రకం గురుకులంలో ఒక్కోరకంగా డైట్ విధానం అమల్లో ఉండేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని గురుకులాలో ఒకే రకమైన డైట్‌ని విద్యార్థులకు అందిస్తున్నారు. భవిష్యత్ తరాలపట్ల బాధ్యత లేకుండానిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దేశాభివృద్ధికి విఘాతం.ఇప్పటికైనా పాలకవర్గాలు కళ్లుతెరిచి, విద్య, వైద్యరంగా లపై అత్యధిక నిధులు కేటాయించి నాణ్యమైన సమాన విద్యను, నాణ్యమైన సమాన చికిత్సలను అంతరాలు లేకుండా అందించినప్పుడే భవిష్యత్ తరాలు ఆరోగ్యకరంగా బాగుంటాయి. ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి. ●

# నాయకుల తీరులో మార్పు రావాలి!



మునిగంటి శతృఘ్నచారి

మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు దేశంలో కేంద్రంలోను, చాలా రాష్ట్రాలలోను ఎక్కువకాలం అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే. 1970 వరకు కూడా బలమైన ప్రతిపక్ష పార్టీ అంటూ ఉండేది కాదు. సి.పి.ఐ, సి.పి. ఎంలున్నా కూడా నామమాత్రంగానే ఉండేవి.అప్పుడే ఆర్ఎస్ఎస్ జనసంఘం పార్టీ ఏర్పడింది. ఆ తరువాత ఇంకా కొన్నిపార్టీలతో కలిపి జనతా పార్టీగా ఏర్పడి 1977లో కాంగ్రెస్‌ను ఓడించి అధికారంలోకి వచ్చింది. కాని ఇందిరా గాంధీకుయుక్తుల,కుతంత్రాల, కుట్రల ముందు ఎక్కువ కాలం ఉండక విచ్ఛిన్నమైంది.అందులో నుండి బయటకు వచ్చిన జనసంఘ 'భారతీయ జనతా పార్టీ'గా ఏర్పడింది. అటల్‌బిహారి వాజ్‌పేయి నాయకుడు తాను ప్రధానమంత్రి అయ్యేవరకు వాజ్‌పేయి దాదాపు 30సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడు. అధికార కాంగ్రెస్ పార్టీని, ఇందిరాగాంధీని విమర్శించేవారు. అయితే ఆయన విమర్శలన్నీ కూడా సద్విమర్శలే. అందులో రాజనీతి ఆచరణయోగ్యమైన సూచనలు, సలహాలు ఉండేవి. ఒక్కొక్కసారి చతురోక్తులు, హాస్యాస్పదమైన పదప్రయోగాలు ఉండి వినసొంపుగా ఉండేవి. అంతేకాకుండా ఒక్కొక్కసారి అధికార పార్టీని ఇందిరాగాంధీని మెచ్చుకునేవారు. 1971లో పాకిస్థాన్‌పై గెలిచినప్పుడు, 14 బ్యాంకులను జాతీయం చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీని, ఇందిరాగాంధీని మెచ్చుకున్నారు. ఒకసారివాజ్‌పేయి విమర్శలపై ఘాటుగా స్పందించి ప్రతివిమర్శ చేయడానికి ఒక కాంగ్రెస్ నాయకుడు పూనుకుంటే ఇందిరాగాంధీ వారించింది. వాజ్‌పేయి గారి విమర్శలు ఎంతో లాభదాయకమైనవి, వాటిని ఆచరిస్తే పార్టీకి, దేశానికి ఎంతో మేలుచేస్తాయని చెప్పింది. ఇది నాటిరాజకీయ నాయకుల విమర్శలస్థితిగతులు. మరి ప్రస్తుత రాజకీయ నాయకుల విమర్శలు ఎంతనీచంగా ఉంటున్నాయో. 1983 నుండి రెండు రాష్ట్రాలుగా విభజించబడే వరకు అనగా 2014 వరకు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు పరిపాలించాయి. ఒకరు అధికారంలో ఉంటే, మరొకరు ప్రతిపక్షంలో ఉండేవారు. ఒకరికొకరు బాగానే విమర్శించుకునే వారు. కాని తిట్లు, బూతులు ప్రవేశించలేదు. 2019 నుండి వైసిపి అధికారంలోకి వచ్చింది. ప్రతిపక్షం వారు ఏచిన్న విమర్శచేసినా, అధికారపక్షానికి చెందిన కొంతమంది నాయకులు తిట్లతో, బూతులతో విమర్శించడంలో ప్రావీణ్యం పొందినవారు.'తోలుతీస్తా, తాట వలుస్తా' ఇలాంటివి ఎన్నో. ఇక రాయలసీమ ఫ్యాక్షన్ సినిమా డైలాగులు. ఇలాంటి విమర్శలు విని కూడా ముఖ్యమంత్రి నోరుతెరవరు. ఇక తెలంగాణ రాష్ట్ర విషయానికి వస్తే 2014 నుండి 2019వరకు అధికార పార్టీపై ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బిజెపి విమర్శలు, ప్రతిపక్షాలపై అధికార పార్టీ విమర్శలు ఊపందుకున్నాయి. తీవ్రంగా ఘాటుగా ఉండేవి. రెండవసారి టి.ఆర్.ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత విమర్శలు తిట్లుగా, బూతులుగా మారాయి. బిజెపి, కాంగ్రెస్‌పార్టీలు కూడా తిట్లు, బూతులలో ఆరితేరిపోతున్నాయి.చివరకు ముఖ్యమంత్రిని కూడా తిడుతున్నారు. ఏదిఏమైనా చవకబారు విమర్శలు మాని ప్రజలకు సేవచేసే విషయంపై దృష్టిపెట్టాలి. ప్రతిపక్ష నాయకులైనా, అధికారపక్ష నాయకులైనా విమర్శలు చేసేటప్పుడు ఒకటికి నాలుగుసార్లు ఆలోచించి చేయాలి. చేసే విమర్శలు కూడా హుందాగా, గౌరవంగా ఉండాలి.ఎట్టి పరిస్థితిలోనూ విమర్శలలో వ్యక్తిగతదూషణలు, తిట్లు, బూతులు ఉండకూడదు. అనవసరంగా ఒకరిని అనడం ఎందుకు? తర్వాత అనిపించుకోవడం ఎందుకు? రాష్ట్రంలో చాలా సమస్యలున్నాయి. వాటిని పరిష్కరించవలసిన బాధ్యత నాయకులపై ఉంటుంది. వాటి మీద దృష్టిపెట్టకుండా ఒకరినొకరు తిట్టుకోవడంతోనే సరిపోతుంది. ప్రజలు అసహించుకునే పరిస్థితులు తెచ్చుకోకండి. ●

(రచయిత: కార్యదర్శి, రాష్ట్ర బి.సి.సంఘం)

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి సజీవం



సుంకవల్లి సత్తిరాజు

ఎన్నో యుద్ధాలు, ఎన్నో తిరుగుబాట్లు విదేశీ దండయాత్రలతో భారతదేశం శతాబ్దాల తరబడి, పరాయి పాలకుల దాస్యశృంఖలాల్లో మగ్గిపోయింది. భారతదేశం ఎల్లప్పుడూ శాంతికాముక దేశమే. భారతీయ జీవన విధానంలో విలువలకు అగ్రతాంబూలమివ్వబడింది.శాంతి, సహనం, సౌభ్రాతృత్వం వంటి విశిష్టమైన గుణాలతో భారతదేశ ఖ్యాతి ఖండాంతరాలకు వ్యాపించిన మాట వాస్తవం. ఇదే సందర్భంలో మనశాంతి ప్రవచనాలు దేశానికి తీరని నష్టం తెచ్చిపెట్టిన మాట కూడా అంతే వాస్తవం. కుటిలత్వం,అమానుషత్వం కలగలిపిన పైశాచికత్వంతో భారతదేశాన్ని విదేశీ పాలకులు అణగదొక్కి మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను హరించి, అపారమైన ఆర్థిక వనరులను, మేధాసంపత్తిని కొల్లగొట్టారు. వ్యాపార నిమిత్తం 1608వ సంవత్సరంలో సూరత్‌లోకి అడుగుపెట్టిన ఈస్ట్ ఇండియా కంపెనీ క్రమేపీ భారత్‌పై పట్టుసాధించి, అనేక దౌర్జన్యాలకు పాల్పడింది. ప్లాసీ యుద్ధం తర్వాత భారత్‌లో 1757వ సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీ పూర్తిస్థాయిలో ఆధిపత్యం సాధించింది. ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిగాయి. 1857 సంవత్సరంలో జరిగిన తిరుగుబాటు భారత్‌లో ఈస్ట్ ఇండియా కంపెనీ 100 సంవత్సరాల చరిత్రకు చరమాంకం పలికింది. అయినప్పటికీ భారతీయులు మరో వంద సంవత్సరాలు ఆంగ్లేయుల అణచివేతకు గురికావడం జరిగింది. 1858వ సంవత్సరంలో భారత్‌లో బ్రిటిషు పాలన ఆరంభమై, భారతీయుల స్వేచ్ఛా స్వాతంత్రాలను హరించింది. 1857 సిపాయిల తిరుగుబాటు ఆంగ్లేయుల పతనానికి ఆరంభగీతం పలికింది. భారత ప్రథమ స్వాతంత్ర్య సమరంగా పిలవబడిన 1857 తిరుగుబాటు తర్వాత ఆంగ్ల వలసపాలకులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమ సంఘాలు ఏర్పడ్డాయి. కాలక్రమంలో భారతదేశంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం కోట్లాది మంది ప్రజలు ఎలుగెత్తి నినదించారు. 1857 సిపాయిల తిరుగుబాటు నుండి క్విట్ ఇండియా ఉద్యమం వరకు భారత్‌లో సాగిన అనేక ఉద్యమాలు స్వాతంత్ర్య సమరానికి ఊపిరిపోసాయి.ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ, క్విట్ఇండియా, ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాలు ప్రజల్లోకి చొచ్చుకుపోయాయి. క్విట్ ఇడియా ఉద్యమం భారత స్వతంత్రసంగ్రామ చరిత్రలో మరోమైలురాయి. దీనినే ఆగస్టు ఉద్యమం అనికూడా పిలుస్తారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి రూజ్వెల్ట్ అప్పటి బ్రిటిషు ప్రధాని విన్‌స్టన్ చర్చిల్‌పై ఒత్తిడి తెచ్చి, భారతీయుల న్యాయపరమైన కొన్ని కోరికలను నెరవేర్చాలని ఒత్తిడి తెచ్చాడు. అయితే రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మాత్రమే భారతీయులకు స్వాతంత్ర్యం ఇచ్చే విషయం పరిశీలిస్తామని తెల్లదొరలు ప్రకటించారు. దీనికి భారత స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు అంగీకరించలేదు. క్విట్ ఇండియా ఉద్యమాన్ని 1942లో ఆగస్టు 8వ తేదీన బొంబాయిలో మహాత్మాగాంధీ ప్రారంభించారు. గాంధీ ఉపన్యాసం తర్వాత స్వాతంత్ర్య పోరాట వీరులను ఎలాంటి విచారణ లేకుండా కేవలం నిమిషాల వ్యవధిలో తెల్లదొరలు అరెస్ట్‌చేశారు.గాంధీ నెహ్రూలు కూడా అరెస్టుకాబడ్డారు. క్విట్ ఇండియా ఉద్యమానికి చాలా మంది సహకరించలేదు. విద్యార్థులు సుభాష్‌చంద్రబోస్ ఉద్యమం పట్లఆకర్షితులైనారు. ఇదే సందర్భంలో కొందరిస్వార్థం అందరి ప్రయోజనాలను హరించింది. స్వార్థపరులైన వ్యక్తులు లాభాపేక్షతో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో స్వప్రయోజనాల కోసం ప్రాకులాడారు. వేలాదిమంది నాయకులను 1945 వరకు బ్రిటిషు నిర్బంధంలో ఉంచడం జరిగింది. కొంతమంది స్వార్థశక్తుల వలన, సమన్వయం లేకపోవడం వలన క్విట్ఇండియా ఉద్యమం విఫలమైంది. క్విట్ ఇండియా ఉద్యమం విఫలమైనా ఈ ఉద్యమం భారతీయులకు ఒక చారిత్రక సందేశం అందించింది. క్విట్ఇండియా ఉద్యమం అనేక ఉద్యమాలకు దారితీసి చివరకు రవిఅస్తమించని బ్రిటిషు సామ్రాజ్య పతనానికి దారితీసింది. అయితే బోస్ మాత్రం ఇండియన్ నేషనల్ ఆర్మీ ద్వారా ఆంగ్లేయులపై పోరాటం చేశారు. గాంధీ శాంతియుత ఉద్యమాలను వ్యతిరేకిస్తూ, పంజాబ్, మహారాష్ట్ర, బెంగాల్, బీహార్ తదితర ప్రాంతాల్లో పలు విప్లవ ఉద్యమాలు చెలరేగాయి. కన్నుకు కన్ను అనే రీతిలో పలు హింసాయుత ఉద్యమాలు చెలరేగాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వకపోతే భారీఎత్తున బ్రిటిష్ సైనికులు చంపబడతారని వలస ప్రభుత్వం భావించి ఇండియాను వదిలిపెట్టాలని నిర్ణయించుకుంది. రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనలు జలియన్ వాలా బాగా దురంతానికి కారణమైనది. ఎట్టకేలకు భారతదేశం 1947లో స్వేచ్ఛా వాయువులు పీల్చింది. బ్రిటిషు ఆధిపత్యం నుండి 75 సంవత్స రాల కిందట విముక్తి పొందిన భారతదేశంలో క్విట్ ఇండియా ఉద్యమ పాత్ర మరువలేనిది. తెల్లవారి స్వార్థం అమాయకుల జీవితాల్లో అలజడులు రేపింది. భారతీయుల హృదయాల్లో బ్రిటిషు పాలకుల విభజన సిద్ధాంతం అనైక్యతా బీజాలను వాటింది. దేశాన్ని పాలించుకోవడం భారతీయులకు చేతకాదని హేళన చేసి, స్వేచ్ఛకోసం తిరగబడ్డకోట్లాది గొంతులను నులిమి,అమాయక ప్రజలనువేధించి, హింసించి, విప్లవ యోధుల ప్రాణాలను హరించి, తూటాలకు, ఉరికంబాలకు ఉద్యమకారులను బలిచేసి సుదీర్ఘకాలం దేశాన్ని పాలించిన ఆంగ్లే యులకు రెండవ ప్రపంచయుద్ధం ముచ్చెమటలు పట్టించింది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో భారతీయుల సహాయం అర్థించినా, కొంతమంది ఉద్యమకారులు ఇదే అదనుగా భావించి స్వాతంత్ర్యం సమరాన్ని తీవ్రతరంచేశారు. ప్రజల్లో పెల్లుబికిన ఆగ్రహావేశాలు, మహనీయుల స్వాతంత్ర్యసమర నినాదాలు రవి అస్తమించని ఆంగ్లసామ్రాజ్యాన్ని తునాతునకలు చేసింది. నేటి తరం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు నాటితరం మహనీయుల నిస్వార్థ త్యాగాలకు ప్రతిఫలం. అయితే ఇంతటి చారిత్రాత్మక స్వాతంత్ర్యోద్యమ చరిత్ర నేటితరం యువత మస్తిష్కాలను స్పృశించకపోవడం దురదృష్టకరం. కేవలం జెండా వందనంతో దేశభక్తి పరిపూర్ణత సంతరించుకోదు. జాతీయ గీతాలాపనతో జైహింద్ నినాదాలతో మహోజ్వల స్వాతంత్ర్యసంగ్రామ చరిత్రకు అర్థం సమకూరదు. త్యాగధనుల ఘన చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని నిండైన దేశభక్తిని హృదయాంతరంగంలో రంగరించుకుని దేశాన్ని అన్నిరంగాల్లో ముందుకు నడిపించి ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించి, పేదరికాన్ని నిర్మూలించి, ఆర్థిక అంతరాలు లేని భారతదేశాన్ని నిర్మించడమే నిజమైన స్వాతంత్ర్యం. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

అమరావతి వార్త

## సిఎం పర్యటనకు
# విస్తృత ఏర్పాట్లు

**బాపట్ల, ఆగస్టు7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి పర్యటన నేపద్యంలో ఏర్పాటు చేయనున్న సభా ప్రాగణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక ఆర్ట్స్ అండ్‌సైన్సు కళాశాల్లో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఈ నెల 11వ తేదిన ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పనులను యుద్ద



ముఖ్యమంత్రి సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్అండ్ బి అధికారులకు సూచించారు. సభా ప్రాగణంలో 30 వేల మందికి తగిన విధంగా సౌకర్యాలు కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఇబ్బ ందులు లేకుండా ఆర్అండ్‌బి రోడ్ల వెంట ఉన్న అక్రమణలను తొలగించాలని మున్సిపల్ కమీషనర్‌ను అదేశించారు. అనంతరం ఎస్పీ కార్యలయం గ్రౌండ్‌లోని హెలిప్యాడ్ పనులను అమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవిన్యూ డివిజన్ అధికారి రవీంధ్ర, కమీషనర్ బానుప్రతాప్, ఆర్అండ్‌బి డీఈఈ లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలో భారీ ర్యాలీ...2కే రన్

నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఆజాది కా అమృత్ మహోత్సవ్, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్ ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ కార్యాలయ వద్ద ఉన్న గాంధీ విగ్రహం నుండి పాదయాత్ర 2 కె రన్ కార్యక్రమం కోట సెంటర్‌లోని గాంధీ విగ్రహం వరకు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద 2కె రన్ పాదయాత్రను జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్ ప్రారంభించారు. అక్కడే ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి కలెక్టర్ శివశంకర్, జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, డిఆర్ఓ వినాయకం లు పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పల్నాడు జిల్లాలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 1వతేదీ నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు వినూత్నమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ఏడవ రోజున 2 కే రన్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి చర్యలు తీసుకున్నామన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన సమరయోధులను, మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై భారత జాతీయ జెండా ని ఎగరవేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి 2 కే రన్ కార్యక్రమం ప్రారంభమై రాజా గారి కోట వరకు సాగింది. అక్కడ ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి భారత్ మాతకు జై అంటూ నినాదాలు చేశారు. విద్యార్థులు, అధికారులు అంతా వలయాకారంలో ఉండి జాతీయ గీతాలను ఆలపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 75 మొక్కలను కలెక్టర్ శివశంకర్, జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, డిఆర్ఓ వినాయకం, పలువురు జిల్లా అధికారులు నాటారు. ఈ కార్యక్రమంలో డ్వామా పి.డి. జోసఫ్‌కుమార్, ఆర్డీవో ఎం. శేషిరెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఓబుల్‌నాయుడు, డిఈఓ వెంకటప్పయ్య, డిడిఓ మహాలక్ష్మి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

## 3న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్

**గుంటూరు క్రైం, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఈనెల 13వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఇరుపక్షాల కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి సాధ్యవంతమైన మేర కేసులను తొలగించే విధంగా చూడాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికారు సంస్థల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో మెగా లోక్ అదాలత్ జరుగుతోందని సూచించారు. క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులను ఇరుపక్షాల



సమ్మతితో రాజీ మార్గం ద్వారా పరిష్కరించాల్సి ఉందన్నారు. అలాగే కోవిడ్, ఎక్సైజ్‌కేసులు కూడా వీలైనంత మేరకు ఎక్కువగా డిస్పోజల్ చేయాలని సూచించారు. రాజీ పడటానికి అవకాశం ఉన్న కేసులకు సంబందించి పోలీసులు నోటీసులు జారీ చేస్తారన్నారు. నోటీసులు అందుకున్న కక్షదారులు రాజీ ద్వారా పరిష్కరించుకొనడానికి ముందుకురావాలని చెప్పారు. కేసులు పరిష్కారం కాకుంటే ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగాల్సి ఉంటుందని వెల్లడించారు. దీని వల్ల శ్రమ, సమయం, డబ్బు ఆదా అవుతోందని, అలాగే వారి మధ్య స్నేహపూరిత సంబంధాలు ఉంటాయని ఎస్పీ వివరించారు.

## 'అజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగస్వాములు కావాలి'

**విజయవాడ కార్పొరేషన్, ఆగస్టు 7, ప్రభాతవార్త** విజయవాడ నగరపాలక సంస్థ అధ్వర్యంలో 75 సంవత్సరాల స్వాతంత్ర్య స్ఫూర్తితో సంస్కృతి, విజయాల అద్భుతమైన చరిత్రను జరుపుకోవడం దానిలో భాగంగా సంతోషకరమైన కార్యక్రమాలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ ఈవెంట్‌ల కోసం పత్రాలు, ఫైళ్ళ సమర్పణ ఈ నెల 12వ తేదీ లేదా అంతకు ముందు 5.30లోపు నమోదు లింక్ ద్వారా మాత్రమే చేయాలని, రిజిస్ట్రేషన్ లింక్ ద్వారా తిరంగాతో సెల్ఫీ యొక్క ఫోటోగ్రాఫ్‌లను సమర్పించడంతో పాటు, పాల్గొనే వారికి దిగువ తెల్పిన ట్యాగ్‌లను ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయచ్చని ఆయన తెలిపారు. ఫేస్‌బుక్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, ట్విట్టర్ అవర్ వివిఎంసి, ఇన్‌స్ట్రాగ్రాం అవర్ వివిఎంసిల ద్వారా పోస్ట్ చేయచ్చని తెలిపారు. ఆగస్టు 7న పాత బస్టాండ్ వద్ద వాల్ పెయింటింగ్స్, 11న 10 గంటలకు హెరిటేజ్ వాక్(గాంధీ కొండ), అదే రోజు 11.30కు ఆన్‌లైన్‌లో క్విజ్‌పోటీ అట్ ది రేట్ ఆఫ్ గాంధీహిల్ 2022, ఫేస్ పెయింటింగ్ పోటీ అట్ ది రేట్ ఆఫ్ గాంధీ హిల్, ఆన్‌లైన్, జింగిల్స్, స్లోగన్‌లు ఈ నెల 12 ఆగస్టుత 2022 అట్ ది రేట్ ఆఫ్ 5.30(డెడ్ లైన్)ఆన్‌లైన్, పోస్టర్ డిజైన్ 12 ఆగస్టు 2022 అట్ ది రేట్ ఆఫ్ 5.30(చివరి తేదీ) ఆన్‌లైన్, వ్యాస రచన 12 ఆగస్టు 2022 అట్ ది రేట్ ఆఫ్ 5.30 పి.ఎం(చివరి తేదీ) ఆన్‌లైన్, తిరంగాతో సెల్ఫీలు 12 ఆగస్టు 2022 అట్ ది రేట్ ఆఫ్ 5.30 పి.ఎం(ముగింపు సమయం)ఆన్‌లైన్‌ల ద్వారా అప్లై చేయాలన్నారు. ఔత్సాహికులందరూ పై కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఇది ఒక గొప్ప అవకాశమని, వివిధ ఈవెంట్‌ల ద్వారా రూ. లక్ష విలువైన నగదు బహుమతులను గెలుచుకోవచ్చని, మరిన్ని వివరాల కోసం హెచ్‌టిటిపిఎస్, బిట్, వై. ఎకెఎం ఈవెంట్స్ రిజిస్ట్రేషన్ లింక్‌ను తనిఖీ చేసుకోవచ్చని ఆయన తెలిపారు.



అజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వాల్ పెయింటింగ్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

## ప్రభుత్వవైద్యశాల కడగండ్లు
# తీరేదెన్నడు ?
### -బాలింతలు, గర్భిణీల వార్డులోకి చేరిన వర్షంనీరు

**జగ్గయ్యపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త :** కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నారు. భవనాలు నిర్మిస్తున్నారు. ఏసి సెట్స్ కూడా ఏర్పాటుచేసి ఆసుపత్రి రూపురేఖలు మార్చివేస్తున్నారు. అయితే ఇది ఎప్పటికి ఫలవంతం అవుతుందనేని ప్రశ్న. గడచిన పదేండ్లలో దాదాపు ఎనిమిది కోట్లు నిధులకుపైబడి జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలకు ప్రభుత్వం వ్యయం చేసివుంటుంది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి బాలింతలు, గర్భిణీలు ఉండే వార్డులోకి వరదలావచ్చిన నీరు అక్కడ దుస్థితిని కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది. పాదాలు మునుగుతున్న ఇంకా ఎంత వరకు నీరు చేరుతుందో తెలియని పరిస్థితుల్లో బాలింతలు మంచాలపై పొత్తిళ్ళలో శిశువులను జాగ్రత్తచేసుకుంటూ కాలం వెల్లదీస్తున్నారు. కొన్ని కట్టడాల కారణంగా దిగువుగా ఉన్నచోట వర్షం నీరు ఎందుకు రాకుండా ఉంటుందనేది విన్పిస్తున్న సమాధానం. అయితే బాలింతలు, గర్భిణీలను ఇలాంటి రూముల్లో ఉంచటం ఎంతవరకు సమంజసం అనేది ఎదురవుతున్న ప్రశ్న. ఏ ఇంట్లోనైనా ప్రసవం



జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలో బాలింతలు, గర్భిణీలు ఉండే వార్డులోకి ప్రవేశించిన వర్షంనీరు

జరిగి ఒక కొత్త బంధం ఇంటికి వచ్చిందన్న సంతోషం ఉండటం సహజం. కాని ప్రభుత్వ వైద్యశాల ఆ భరోసాను ఇవ్వలేకపోతోంది. ఇలా నీటి మడుగులో దోమలు, విషపురుగులు సంచరించే ప్రమాదంతో కూడిన వరద నీటిలో తల్లిబిడ్డలు ఏవిధంగా సురక్షితంగా ఉంటారనేది, దీనికి జవాబుదారి ఎవరనేది సమాధానం లభించని ప్రశ్న. గర్భిణీలు, బాలింతలకు అధిక ప్రాధాన్యతనిచ్చి వారికి అవసరమైన సదుపాయాలు కల్పించటం, ఇన్‌ఫెక్షన్ సోకకుండా చూసుకోవటం అత్యావశ్యమైవుంది. ఆసుపత్రిలో ఆరుగురు వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండిపోగా ఉన్న ఇరువురు వైద్యులు ఓపిలు చూడటం, ప్రమాదాలు, ఘర్షణల సంఘటనలు, పోస్టుమార్టమ్ కేసులు చూడటం కూడా వారి వంతుగానే ఉంది. ఊపిరి సలపని విధుల నిర్వహణతోవున్న వైద్యులకు కనీసం ఇక్కడ నైతిక మద్దతు కూడా లభించటంలేదని తెలుస్తోంది. ఇంకా పలు విభాగాల్లో సిబ్బంది కొరత ఇప్పటికే ఆసుపత్రికి తీరని సమస్యగా ఉంది. ఇదిలా ఉంటే జగ్గయ్యపేట ప్రభుత్వవైద్య శాలకు బదిలీపై ఎవరైనా రావాలంటే ఆలోచిస్తున్నారనేది చర్చనీయాంశంగా మారింది. నేడు కరోనా కేసులు పట్టణంలోవున్నప్పటికి ప్రభుత్వవైద్యశాలలో కరోనా ఉన్నదా లేదా అని పరీక్షలు చేసే అవకాశం కూడా లేకుండా పోయింది. అనుమానాలు, లక్షణాలు బాగా పెరిగిన తర్వాత వచ్చే రోగులను విజయవాడకు పంపటం మాత్రమే ఇక్కడ జరుగుతు ంది. నియోజకవర్గ మూలకేంద్రమైన జగ్గయ్యపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోనే ఇలాంటి పరిస్థితులు నెలకుంటే ఇక పాలకులు తమ బాధ్యతలను ఏమాత్రం సఫలం చేస్తున్నారనేది కూడా అంతుచిక్కనే ప్రశ్నగానే మిగిలిపోతోంది మరి !

## ఎంపి గోరంట్లమాధవ్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోకుంటే ఆందోళన ఉధృతం

**జగ్గయ్యపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ఉన్నతమైన పార్లమెంట్ సభ్యుని స్థానానికి మాయని మచ్చ తెచ్చిన, స్త్రీలపట్ల అసభ్యంగా ప్రవర్తించటమే కాకుండా కమ్మ సామాజిక వర్గాన్ని తూలనాడుతూ దూషించిన ఎంపి గోరంట్లమాధవ్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని కాకతీయ కమ్మ సేవా సమితి జగ్గయ్యపేట నాయకులు హెచ్చరించారు. ఆదివారం సేవా సమితి కార్యాలయం ఎదుట కండ్లకు నలుపురంగు రిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తంచేశారు. సేవా సమితి అధ్యక్షులు కళ్యాణం కోటేశ్వరరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు కనపర్తి పద్మజ, మాజీ యార్డు చైర్మన్ గింజుపల్లి రమేష్ మాట్లాడుతూ ఎంపి మాధవ్ ప్రవర్తించిన తీరుపట్ల ఆపార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి స్పందించకపోవటం అనైతికతను సమర్ధించినట్లే అవుతుందని ఆరోపించారు. పోలీసు అధికారిగా పనిచేసిన మాధవ్‌కు సమాజం పట్ల ఏవిధంగా వ్యవహరించాలో, ఎంపిగా ఎంత సభ్యత, హుందాగా ప్రవర్తించాలో తెలియకపోవటం సిగ్గుచేటన్నారు. మహిళలు అంటే ఏమాత్రం గౌరవం లేకుండా బరితెగించి ప్రవర్తించిన తీరును రాష్ట్ర ప్రజలేకాదు దేశవ్యాప్తంగా ఎంపి వ్యవహారంపై చర్చజరుగుతోందన్నారు. సమాజంలో అశాంతిని నెలకొల్పుతున్న ఇలాంటి శక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవటంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. కమ్మకులాన్ని దూషిస్తే క్షమించే ప్రసక్తేలేదని, తమ సత్తా కూడా చూపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సేవా సమితి నాయకులు, సీనియర్ నాయవాది కొల్లి మార్షల్ స్టాలిన్, ధూళిపాళ్ళ లక్ష్మణరావు, తుమ్మల వెంకయ్య, మద్దుకూరి రాంబాబు, కానూరి కిషోర్‌కుమార్, కొఠారు రామారావు, నర్రా సీతారాములు, కంచేటి గీతారాణి, సూరపునేని శైలజ, అట్లూరి సుధారాణి, కె కవిత, కొత్తపల్ల కోటేశ్వరరావు, కళ్యాణం మురళి తదితర సభ్యులు పాల్గొన్నారు.



కాకతీయ కమ్మ సేవా సమితి కార్యాలయం ఎదుట కండ్లకు నలుపురంగు రిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తంచేస్తున్న సేవా సమితి నాయకులు, సభ్యులు.

## నూతన ఉపరాష్ట్రపతికి ఎంపి 'గల్లా' అభినందన

**గుంటూరు అర్బన్, ఆగష్టు 7, ప్రభాతవార్త :** భారత 14వ ఉపరాష్ట్రపతిగా జగదీప్ ధన్‌ఖడ్ నూతనంగా ఎన్నిక కావడం ఎంతో ఆనందంగా ఉందని గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌కు ఎంపి గల్లా టి ్వటర్ మాధ్యమం ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నక్యాంటీన్ నిర్వహణకు
### 100 బియ్యం టిక్కీల వితరణ

**జగ్గయ్యపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో టిడిపి విజయవాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ల



కొనసాగిస్తున్న అన్నక్యాంటిన్ నిర్వహణకు ఆదివారం పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామ ప్రజలు 25 కిలోలతో కూడిన 100 టిక్కీలను వితరణగా అందజేశారు. గ్రామ టిడిపి నాయకులు గింజుపల్లి వెంకటేశ్వరరావు (వెంకటయ్య) ఆధ్వర్యంలో ఈసేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పేదల ఆకలి తీరుస్తున్న సందర్భంగా తమ వంతు బాధ్యతగా వితరణ అందించిన వారికి మాజీ ఎంఎల్‌ఏ రాజగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగ యువత, బ్యాచిలర్ విద్యార్థులు, ఉద్యోగులు, అసంఘటిత రంగాల్లోని కార్మికులు, ఆసుపత్రుల్లో ఉంటున్న ప్రజలు ఈ అన్నక్యాంటిన్ సేవలు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీరాం ధనుంజయ, మేకా వెంకటేశ్వర్లు, నూకల కుమారరాజ, యలమంచిలి రాఘవ, గట్టెడి దుర్గాప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ఖిల్లాగా తీర్చిదిద్దుతాం
### : ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

**గుంటూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లాను క్రీడల ఖిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. ఈనెల 18 నుంచి నాలుగు రోజులు పాటు జరగనున్న ఏపీ స్టేట్ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ బాస్కెట్ బాల్ పోటీలకు సంబంధించి గోడపత్రిక ఆవిష్కరణ ఆదివారం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఎం. రేవతి ఆధ్యక్షతన స్థానిక ఎన్‌టీఆర్ స్టేడియంలో జరిగింది. ఈ సందర్భంగా నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ



క్రీడలను పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని రకాల చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడా రంగానికి పూర్వవైభవం తీసుకురావడానికి ప్రభుత్వం కృషిచేస్తోందని చెప్పారు. నర్సరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు పోటీల్లో ప్రతిభచాటి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాము, ఏఎంసీ ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, కార్పొరేటర్లు తనుబుద్ది కృష్ణారెడ్డి, సాంబిరెడ్డి, అందుగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయులు కుటుంబానికి రూ.7లక్షలు మంజూరు

**జొన్నలగడ్డ(గుంటూరు రూరల్), ఆగస్టు 7, ప్రభాతవార్త:** అప్పులపాలై ఆత్మహత్యకు పాల్పడిన ఆంజనేయులు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. మొత్తం రూ.7లక్షలను అతని కుటుంబ సభ్యుల అకౌంట్‌లో జమచేసింది. గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డకు చెందిన వికృతి ఆంజనేయులు అనే రైతు ఈ ఏడాది 18 ఏప్రిల్ న ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వ్యవసాయాధికారులు ఈ విషయాన్ని స్థానిక



ఎమ్మెల్యే మేకతోటి సుచరిత దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె ఆదేశాల మేరకు అధికారులు నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి అందించారు. అనంతరం ప్రభుత్వం అతని కుటుంబానికి పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం చేసింది. తమ కుటుంబాన్ని ఆదుకొన్నందుకు మృతుని భార్య బాలకుమారి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా ఆదివారం మండల వ్యసాయాధికారి వి. సుబ్రహ్మణ్యం మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ పంచాయతీ ఉప సర్పంచ్ వంగా నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరిగా శ్రీముత్యాలమ్మ దర్శనం

**జగ్గయ్యపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని చెర్వుబజార్‌లో గల శ్రీముత్యాలమ్మ ఆదివారం శాకాంబరిగా దర్శనమిచ్చారు. ఆలయ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో జరిగిన ఈసేవా కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని సేవించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటి అధ్యక్షులు అప్పన మణికుమార్, ఉపాధ్యక్షులు నోముల శివకుమార్, కార్యదర్శి కొత్తా రమేష్‌కుమార్, సహాయ కార్యదర్శి కొంకిమళ్ళ సురేష్, కోశాదికారి అప్పన వెంకటపిచ్చయ్య, మొరిశెట్టి నగేంద్ర, చేడే శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.



# బెదిరింపు రాజకీయాలు మానుకోవాలి

## -మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

**బాపట్ల, ఆగస్టు7, ప్రభాతవార్త:**బాపట్లలో బెదిరింపు రాజకీయాలు జరుగుతున్నాయని వాటిని మానుకోవాలని లేని పక్షంలో తాను ప్రజల పక్షాన పోరాటం చేస్తానని మాజి శానసన మండలి సభ్యులు,బిజేపి నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు.స్థానిక కాపు కళ్యాణమండపంలో అదివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని,తాను ఎప్పుడూ పార్టీ పదవులు ఆశించలేదన్నారు.విలువలతో కూడిన రాజకీయం చేశానన్నారు. కాని ప్రస్తుతం బాపట్లలో ప్రస్తుత శాసన సభ్యులు,డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి తన పనులను చేసుకుంటున్నారన్నారు.ఈ మూడు సంవత్సరాల్లో జరిగిన అన్యాయం,అవినీతి ఇంత వరకు చూడలేదన్నారు.అవినీతిని సహించేది లేదన్నారు. ప్రజలను మెప్పించి అభివృద్ధి పనులు చేయాలే కాని వారిని బెదిరించి చేయడం సరికాదన్నారు.ఎదైనా పని కావాలంటే నగదు చెల్లించాలా ఇది ప్రజా స్వామ్యమా లేకా నియంతృత్వ పాలనా అర్థం కావడంలేదన్నారు.తప్పును ప్రతిపక్షాలు,భాధ్యతగల పౌరులు ఎత్తి చూపాలి కాని ఇక్కడ అవిధంగా జరగటం లేదన్నారు.అందువలనే తప్పులు ఎత్తి చూపి ప్రశ్నించడానికి తాను సిద్ధపడ్డానన్నారు.ఉమ్మారెడ్డి నుంచి ఇప్పటి వరకు పాలన చేసిన నాయులు ఎవ్వరూ ఇటువంటి బెదిరింపులకు పాల్పడలేదన్నారు.అడిగే వారు లేరని ఇష్టాను సారంగా ప్రవర్తించటం మంచి పద్దతి కాదన్నారు.అధికారం ఎప్పుడూ ఒకరికి శాస్వతం కాదన్నారు.ప్రతి విషయాన్ని రాజకీయంతో ముడి పెట్టకూడదని,అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డు పెట్టకూడదనే ఉద్దేశ్యంతో తాను ఇప్పటి వరకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించలేదన్నారు.ఎవరైనా మాట్లాడితే వారి గొంతు నొక్కుతున్నారన్నారు.ప్రశ్నించిన వారిని ఎవిదంగా ఇబ్బ ందులు పెట్టాలో అవిధంగా ఇబ్బ ందులు పెడుతున్నారన్నారు.సతీష్ కంటే కోనా రఘుపతి మంచి చేస్తారనే బాపట్ల ప్రజలు రెండుసార్లు ఎమ్మెల్యే గెలిపించారని కాని ఓట్లు వేసి గెలిపించిన వారినే ఇబ్బ ందులకు గురి చేయడం సరికాదన్నారు.మీ అధికారం రెండు సంవత్సరాలు మాత్రమే మరళా ఇక ్కడ గెలిచే పరిస్థితి లేదన్నారు.పేదలు గృహాలు నిర్మించుకుంటే లంచం ఇవ్వాలా,రియల్ఎస్టేట్ వ్యాపారులు వెంచర్ వేస్తే ముడుపుల చెల్లించాలా ఇదెక్కడి న్యాయం అని అడుగుతున్నానన్నారు.పేదలు గృహం నిర్మించుకోవడానికి ఇసుక ట్రాక్టర్ కోసం ఎమ్మెల్యే అనుమతి అవసరమా అని అన్నారు.ప్రజలు ప్రభుత్వ అధికారులకు ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా లంచం అడిగితే తన దృష్టికి తీసుకువస్తే అవినీతి శాఖ అధికారులకు తాను స్వయంగా పిర్యాదు చేస్తానన్నారు.దేవుడికి చందాలు ఇవ్వాలంటే మీ ఇంటికి వచ్చి ఇవ్వాలా అని ప్రశ్నించారు.నేను నూతన రధానికి తన వంతు సహాయంగా రూ.15 లక్షలు ఇస్తే వాటిని వేరే వాటికి ఖర్చు చేస్తానని చెప్పడం ఏమిటన్నారు.అదికారులు రాజకీయ నాయకుల మెప్పు కోసం బాపట్ల ప్రజలను పీడించి వసూలు చేయడం మానుకోవాలన్నారు.నేను చేస్తున్నది రాజకీయ విమర్శ కాదన్నారు. ప్రజల సమస్యలను గురించి ప్రశ్నిస్తున్నానన్నారు.బాపట్లలో జరుగుతున్న అవినీతిపై ఢీల్లికి నివేధికను పంపించటం జరిగిందన్నారు.తాను త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెల్లడం జరుగుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజి శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్

**వారంరోజుల్లో బిజేపి జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేస్తాం:**నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో బిజేపి జిల్లా పార్టీ కార్యాలయాన్ని త్వరలో ప్రారంబించనున్నట్లు బిజేపి నాయకులుఅన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు.జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజేపి అభ్యర్ధిని ఎంపికచేసే పనిలో ఉన్నామని,మంచి అబ్యర్థి కోసం ఏదురు చూస్తున్నామన్నారు.కేంద్రన్యాయకత్వం పార్టీ జిల్లా కార్యాలయాన్ని ఏర్పాటుకు రూ.2,50కోట్లు జిల్లాకు కేటాయిస్తుందన్నారు.ఈమేరకు స్థలాన్ని పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు.

# చేనేత వస్త్రాలు కోనుగోలుచేయండి

**బాపట్లరూరల్, ఆగస్టు7, ప్రభాతవార్త:**చేనేత వస్త్రాలను కోనుగోలు చేసి చేనేత రంగాన్ని అదుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఏజి కళాశాల రోడ్డులోని స్వర్ణ కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన అప్కో విక్రయశాలను అధివారం అమె ప్రారంభించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం విరివిరిగా విక్రయాలుచేసి చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కలి ్పంచాలన్నారు.చేనేత వస్త్రాలు దరించటం వలన చాలా హుందాగా ఉంటుందన్నారు.జిల్లాలో ప్రజలందరూ చేనేత వస్త్రాలు కోనుగోలు చేసి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని అమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, ఆర్డివో రివీంద్ర,అసిస్టేంట డైరెక్టర్ ఆఫ్ హ్యాండులూమ్స్ రాజవర్ధన్,మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప ,ఆప్కో సిబ్బంది,బి,సుశీల,డిఎల్ నరశింహారావు తదితరులు పాల్గొన్నారు.



చేనేత వస్త్రాల ఎగ్జిబీషన్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,ఎమ్మెల్సీ పోతుల సునీత

# 13 నజరిగే జాతీయ మెగాలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**బాపట్లరూరల్, ఆగస్టు7, ప్రభాతవార్త:**కక్షిదారులు ఈనెల 13న జరిగే జాతీయ మెగాలోక్ అధాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ జాతీయ మెగా లోక అధాలత్ కార్యక్రమం గురించి కక్షదారులకు అవగాహన కల్పిస్తూ ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.అదే విధంగా జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్,సివిల్,రోడ్డు ప్రమాదాలు,కుటుంబ తగాదాలకు సంబందించిన కేసులలో ఇరు పక్షాల సమ్మతితో పరిష్కరించాలని అధికారులను అదేశించారు.కోర్టువారు ఇచ్చిన నివేధిక ప్రకారం రాజీపడటానికి అవకాశం ఉన్న కేసులలో కక్షిదారులకు నోటీసులు జారీ చేసి ఇరు పక్షాల వారికి లోక అధాలత్ గురించి అవగాహన కల్పిచాలన్నారు.నోటీసులు అందిన కక్షిదారులు లోక్ అధాలత్‌లో కేసులను పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలన్నారు.కేసులురాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ ఏళ్ళబడి తిరిగే సమయం,శ్రమ,డబ్బు అధా అవుతుందని ఆయన తెలిపారు.రాజీ ద్వారా ఇరుపక్షాల మద్య స్నేహపూరిత సంబందాలు ఉంటాయని ఆయన తెలిపారు.కాబట్టి కక్షిదారులు లోక్ అధాలత్ ను సద్వినియోగం చేసుకుని కేసులను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

# వైకాపా నేతకు ఎమ్మెల్యే 'నంబూరు' పరామర్శ

**కోసూరు ఆగస్టు 7 ప్రభాత వార్త :** క్రోసూరు మండలానికి చెందిన సొసైటి అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి తండ్రి జోగిరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై గుంటూరులో లలిత సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన్ను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరామర్శించారు. అనంతవరం డాక్టర్లతో మాట్లాడుతూ మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఈ సందర్భంగా సొసైటి అధ్యక్షుడు కోటిరెడ్డికి ధైర్యం చెప్పారు.

# దొడ్లేరులో 505 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు

**క్రోసూరు ఆగస్టు 7 ప్రభాత వార్త :** క్రోసూరు మండలంలోని దొడ్లేరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర మల్టి స్పెషాలిటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 505 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు మరియు ఇతర పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ సాయి కృష్ణ, రావిపాటి ఫణి కుమార్, శివారెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం మంచి శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# మహిళపై లారీ డ్రైవర్ అత్యాచారయత్నం

## టిప్పర్ లారీని అడ్డుకున్న గ్రామస్తులు

**రాజుపాలెం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** రాజుపాలెం మండల పరిధిలోని బీరవల్లిపాయ గ్రామానికి చెందిన మహిళ కథనం ప్రకారం గురువారం రాత్రి ఇంటికి వెళ్తుండగా అటుగా వెళ్తున్న లారీ డ్రైవర్ తన స్కూటీని క్రాస్ చేసి అడ్డుకొని ఆమె పై అత్యాచారం చేయబోయాడు. మహిళ తప్పించుకొని గ్రామంలోని తమ బంధువులకు ఫోన్ చేయడంతో వారు హుటాహుటిన అక్కడికి చేరుకోవడంతో అక్కడ్నుంచి డ్రైవర్ పారిపోయాడు. జరిగిన విషయం గ్రామ పెద్దలకు తెలియజేయడంతో వారు మట్టి తవ్వకాలు జరుపుతున్న సదరు వ్యక్తికి తెలియజేశారు. డ్రైవర్‌ను పిలిపిద్దామని చెప్పడంతో గ్రామస్తులు సద్దుమణిగారు. రెండు రోజులైనా ఎటువంటి ఉపయోగం లేకపోవడంతో రహదారిలో నడిచే లారీ డ్రైవర్లను, లారీలను ఆదివారం గ్రామస్తులు నిలిపివేశారు.

# 'ముర్రుపాలతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి'

**క్రోసూరు ఆగస్టు 7 ప్రభాత వార్త :** తల్లిపాలతోనే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పిల్లలకు తల్లిపాలు ఎంతో మేలు చేస్తాయని ఐసిడిఎస్ క్రోసూరు సూపర్ వైజర్ మాధవి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి తల్లి పాల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాధవి మాట్లాడుతూ తల్లిపాలలో పిల్లలకు ఎదుగుదల, పోషణకు కావాల్సిన పోషకాలు సంవృద్దిగా అందుతాయని అన్నారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రిపాలు పట్టించాలని అన్నారు. తల్లిపాలు తాగిన బిడ్డకు జీర్ణకోశ వ్యాధులు, విరోచనాలు, జ్వరం వాంతులు అనేవి దరిచేరవని అన్నారు. తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవని చిన్న పిల్లలకు తల్లిపాలు అందించడం వలన ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆదివారం తెలిపారు. పుట్టిన గంటలోపు తల్లిపాలు, ముర్రిపాలు అందించడం వలన పిల్లలు ఇన్‌ఫెక్షన్ బారిన పడకుండా ఉంటారని చెప్పారు. ఆగస్టు 2,3,4 తేదిలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లులు భోజనం చేయాలని సూచించడం జరిగింది. 5 వ తేదిన గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన, పోషకాహారం సంస్థాగత ప్రసవాలు అనగా ఆసుపత్రి ప్రసవాలకు ప్రాముఖ్యత ఇవ్వడం గురించి చెప్పడం జరిగింది. బయ్యావరం సెక్టార్ లెవల్లో అంగన్‌వాడీ కేంద్రం నందు నిర్వహించిన తల్లిపాల కార్యక్రమంలో తల్లులకు, గర్భిణీలకు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మాధవి, తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలు, వైఎస్ఆర్ పోషణలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలోనే భోజనం చేయాలని ఆమె సూచించారు.



# 'అచ్యుత' సేవలు ఆదర్శనీయం

## - నెలవారీ గౌరవ వేతనాన్ని ఆపన్నులకు అందిస్తున్న కౌన్సిలర్

**సత్తెనపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** పట్టణంలోని 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ ఆదర్శనీయమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పురపాలక సంఘంలో కౌన్సిలర్‌గా ఎన్నికైన నాటి నుండి ప్రభుత్వం అందిస్తున్న గౌరవ వేతనాన్ని ప్రతి నెల తన వార్డులో ఆర్థికంగానూ, సామాజికంగానూ, ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి ఆయన అందిస్తున్నారు. ఈ నెల గౌరవ వేతనాన్ని జవంగుల వెంకటరావు కుటుంబానికి అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించారు. మున్సిపల్ కౌన్సిల్ లో కొనసాగినంత కాలం 24వ వార్డులో పేదలకు అందిస్తానని అచ్యుత శివప్రసాద్ తెలియజేశారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు గాత్రం కోటేశ్వరరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, జవంగుల సాయిమహేష్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రావిక్రింది మల్లికార్జునరావు, దొగిపర్తి సత్యనారాయణ, కాకర్ల రమేష్, శృంగవరపు వీరాంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ విద్యార్థులకు కూడా నాణ్యమైన పుస్తకాలు

## - మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్

**పొన్నూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా నాణ్యమైన పుస్తకాలను ప్రభుత్వ ధరకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగా విడతల వారీగా పుస్తకాలను ఎమ్మార్సీకి తరలిసు ్తందని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలను అందజేశామన్నారు. ఇక ప్రైవేట్ పాఠశాలలకు ఎవరైతే చలాను చెల్లించారో వారందరికీ పాఠ్యపుస్తకాలను అందజేస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. పాఠశాలల్లో అవసరమైన మౌళిక వసతులు కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసినట్లు చెప్పారు.



# చేనేతపై జిఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలి

## --తెదేపా రాష్ట్ర అధికారి ప్రతినిధి గంజి చిరంజీవి

**మంగళగిరి, ఆగష్టు 7, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం చేనేతపై విధించిన జిఎస్టీని పూర్తిగా తొలగించి చేనేతకు జీరో జిఎస్టీ అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం నేతన్న నేస్తం చేనేత కార్మికులందరికీ వర్తింప చేయాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి చిరంజీవి అన్నారు.పట్టణ తెలుగునాడు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్లో చేనేతకు పదివేల కోట్లు కేటాయించాలని,రాష్ట్ర ప్రభుత్వం నేతన్న నేస్తం పధకాన్ని రాష్ట్రంలోని మూడున్నర లక్షల చేనేత కార్మికులకు అందజేయాలని సంక్షేమ పథకాలు పునరుద్దరించాలని తీర్మానాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర చేనేత నాయకులు,రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు ప్రవేశపెట్టిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గంజి చిరంజీవి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఎన్నేళ్ళయినా చేనేత వారి కష్టాలు తీరలేదన్నారు.తెలుగుదేశం పార్టీ చేనేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పధకాలను అమలుచేసిందన్నారు.జనతావస్త్ర పధకాన్ని ప్రవేశపెట్టి ఎన్టీ రామారావు చేనేతను బ్రతికించారన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి పొట్లాబత్తుని లక్ష్మణరావు,తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి తమ్మిశెట్టి జానకీదేవి,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం పట్టణంలోని 20మంది చేనేత కళాకారులకు సన్మానం చేసి నగదు బహుమతులు అందజేశారు.




# పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**కారంపూడి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** గ్రామాలలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు పారిశుద్ధ్యం లోపించిందని, నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి ఆదివారం తెలిపారు. మండలంలోని గ్రామాలలో పారిశుద్ధ్య పనులను వెంటనే చేయాలని గ్రామ కార్యదర్శులను ఆయన ఆదేశించారు. బ్లీచింగ్, ఫాగింగ్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. వర్షాల వలన గ్రామాలలో వర్షపు నీరు నిల్వ చేరిందని మురుగు కాల్వలలో పూడిక తీయాలని, మురుగునీరు నిల్వ చేరటం వలన దోమలు విలయతాండవం చేస్తున్నాయని, గ్రామస్థుల నుంచి ఫిర్యాదులందాయన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో మురుగు కాల్వల పూడిక తీయించి స్ప్రే చేయించాలని ఆయన కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాలలో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, సర్పంచ్‌లను, కార్యదర్శులను ఆయన కోరారు.



ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి

# ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా విద్యార్థుల ర్యాలీ

**కారంపూడి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సం॥రాలు అయిన సందర్భంగా జాతీయ జెండాను ప్రతీ ఇంటికి వెళ్ళాలనే ఆలోచనతో హర్ ఘర్ తిరంగా అనే నినాదంతో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా విద్యార్థులు ఆదివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్, ఎస్‌టి బాలుర, బాలికల విద్యార్థులు చెక్‌పోస్టు సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకసిరి వెంకటేశ్వర్లు, ఎస్‌టి బాలుర హాస్టల్ ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపి కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయించటం సరికాదు..

## నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి

**కారంపూడి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** టీడీపి కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయించి వారిని బెదిరించటం సరైన విధానం కాదని నియోజక వర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం కారంపూడిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తోట చంద్రయ్య పై అక్రమ ఆయుధాల కేసు నమోదు చేయటం సరైన విధానం కాదన్నారు. టిడిపి కార్యకర్తలను టార్గెట్ చేస్తూ వైసిపి నాయకులు ఒంటెద్దు పోకడలు పోతున్నారన్నారు. సభ్యసమాజం సిగ్గుపడేలా ఓ మహిళ పట్ల ఎంపీ గోరంట్ల మాధవ్ వీడియోకాల్ చేసి నీచంగా వ్యవహరించటం, దీనిని సిగ్గులేకుండా వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు వారేదో గొప్ప పని చేశారని వంతపాడటం ఎంతో సబబన్నారు. మండలంలో పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేశామని, పార్టీ అభివృద్ధికి కమిటీలు సక్రమంగా పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి వస్తే అక్రమ కేసులు బనాయించిన పోలీసుల పై కఠినచర్యలు తప్పవన్నారు. విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, పంగులూరి అంజయ్య, గోళ్ళ సురేష్ యాదవ్, పంగులూరి పులన్లయ్య, చప్పిడి రాము, తండా మస్తాన్ జాని, షేక్ జానీ భాషా, షేక్ నన్నేసా, టిహెచ్ జానీబాష, పేరయ్య తదితరులున్నారు.

# ఉరివేసుకుని యువకుని ఆత్మహత్య

**దుర్గి, ఆగస్టు 7, ప్రభాతవార్త :**కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నెహ్రూనగర్‌తండాలో జరిగింది. తండాకు చెందిన రమావత్ రమేష్‌నాయక్‌కు /30/ వెల్దుర్తి మండలం పిచ్చయ్యబావితండాకు చెందిన అంజలిభాయితో ఏడు సంవత్సరాల క్రితం వివాహమైంది. భార్యభర్తల మద్య తరుచూ కలహాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల భార్యభర్తల మద్య వచ్చిన విభేదాల కారణంగా అంజలిభాయి పుట్టింటికి వెళ్లింది. అత ్త,మామలు, పెద్దలు ఇరువురు మద ్య సఖ ్యత చేసేందుకు ఇటీవల పంచాయితీ చేశారు. పెద్దల చేసిన పంచాయితీ నచ్చక తనకు అన్యాయం జరుగుతుందని మనస్తాపం చెంది స్వగ్రామం చేరాడు. ఇంట్లో ఏవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి మంత్రునాకయక్, భర్మానాయక్ కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దుర్గి యస్.ఐ పాల్ రవిందర్ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరిపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టానికి శవాన్ని మాచర్లకు తరలించారు.

# పేదలకు సేవ చేయడం ఒక వరం : ప్రిన్సిపాల్ చౌదరి

**విజయపురిసౌత్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** పేదలకు సేవ చేయడం ఒక వరమని ఆంధ్రప్రదేశ్ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై.ఎన్.ఎస్. చౌదరి అన్నారు. ఆదివారం సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ సేవా సమితి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమితి కార్యదర్శి పలుకూరి జోసఫ్‌బాబును అభినందించారు. కార్యక్రమంలో మరో ప్రిన్సిపాల్ చందు ఆంజనేయులు, సత్యనారాయణరెడ్డి, ఇత్తడి సుదర్శన్, రాజారావు, జయరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జాబ్‌మేళా

**వినుకొండ, ఆగస్టు7, ప్రభాతవార్త:** నేడు స్థానిక గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో హెటెరో ఫార్మసీ సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాలేజి ప్రిన్సిపల్ కె. శ్రీనివాసరావు తెలిపారు. జూనియర్ కెమిస్ట్, జూనియర్ ఆఫీసర్, మెయింటెనెన్స్ ఇంఛార్జి ఉద్యోగాల ఎంపికకు ఇంటర్వ్యూలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పదవ తరగతి నుంచి డిగ్రీ (కెమిస్ట్రీ), ఎంఎస్‌సి (కెమిస్ట్రీ) చదివిన వారు హాజరుకావచ్చున్నారు. ప్రారంభ వేతనం రూ. 12 వేలు నుంచి రూ. 17వేలు వరకు ఉంటుందని ఆసక్తి గల వారు ఉదయం 10 గంటలకు విద్యార్హత పత్రాలతో హాజరుకావాలన్నారు. వివరాలకు సెల్: 9290930917, 8074870504 సంప్రదించగలరన్నారు.

# బలహీన వర్గాల కోసం పోరాడిన 'వయ్యకంటి'

**వినుకొండ, ఆగస్టు7, ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గంలో పేద, బడుగ, బలహీన వర్గాలు, కార్మికుల అభ్యున్నతికై అలుపెరుగని పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి సీపీఐ నాయకులు వయ్యకంటి శివప్రసాద్ అని పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ. మారుతీ వరప్రసాద్ కొనియాడారు. వయ్యకంటి శివప్రసాద్ సంస్మరణ సభ స్థానిక శివయ్యభవన్‌లో పట్టణ మాజీ కార్యదర్శి పఠాన్ లాల్‌ఖాన్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ నాయకులు మారుతీ వర ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమాలు చేసిన మహనీయులు వయ్యకంటి అని ఆయన్ను పేద ప్రజలు గుండెల్లో నింపుకొని పూజిస్తున్నారన్నారు. ఆదర్శమూర్తి వయ్యకంటి శివప్రసాద్ కమ్యూనిస్టు పార్టీ ఆశయాల సాధనకు తన జీవితాన్ని ధారపోశారని ఆయన స్ఫూర్తిగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బూదాల శ్రీను, సంద్రపాటి సైదా, వెంకటేశ్వర్లు, చిన్న సుబాని, పాపారావు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# కొచ్చర్లలో పోలేరమ్మ కొలుపులు

**ఈపూరు, ఆగస్టు7, ప్రభాతవార్త:** మండలంలోని కొచ్చర్ల గ్రామంలో పోలేరమ్మ కొలుపులు ఘనంగా ఆదివారం జరిగాయి. కొలుపుల సందర్భంగా గ్రామంలోని మహిళలు పసుపు, కుంకుమలతోపాటు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అమ్మవారి చల్లకుండతో ఇంటింటికి వెళ్లి గ్రామస్తుల వద్ద నుంచి నైవేద్యం స్వీకరించడంతో జాతర ప్రారంభించారు. అమ్మవారి విగ్రహన్ని వీధులలోని ప్రతి గడపకు తిప్పుతూ ఊరేగింపుగా గుడి వరకు భక్తులు తీసుకువెళ్లారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వీడని వాన- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**కొల్లిపర, అగస్టు 7 ప్రభాతవార్త:** వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవటంతో గత 10 రోజులుగా మండలంలో భారీగా వర్షాలు పడుతున్నాయి..కొన్ని ఎస్సీ,ఎస్టీ,బిసి కాలనీలలో పల్లపు ప్రాంతాలలో ఉన్న గృహాలలోకి నీరు చేరాయి.కొన్ని పల్లపు ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల ఆవరణ వరకు నీరు చేరుకుంది.దీంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళటానికి ఇబ్బందులు పడ్డారు.అదే విధంగా కొన్ని పల్లపు రోడ్లులో అధికంగా నీరు చేరటంతో చెరువులను తలపిస్తున్నాయి.కొన్ని కాలనీలలో ఇంకా కొన్ని డొంకరోడ్లు ఉండటంతో నీరు అధికంగా చేరింది.బురదనీటిలో కాలనీవాసులు బయటకు రాలేకపోతున్నారు.రాత్రి పూట బయటకు రావటానికి కాలనీవాసులు బయపడుతున్నారు.ఇదిలా ఉంటే ఎడతెరిపిలేని వర్షాలు వల్ల మండలంలో వెదసాగు పంటపొలాల్లో నీరు ఎక్కువైంది.మొలిచిన మొక్కలు ఎక్కువ రోజులు నీటమునిగి ఉంటే దెబ్బతినే అవకాశం ఉందని రైతులు తెలిపారు.అయితే మెట్ట పంటలు కంద,పసుపు పంటలకు మాత్రం ఈ వర్షం మేలు చేసిందని ఏపుగా మొక్కలు పెరుగుతున్నాయని రైతులు తెలిపారు.ఏదైనప్పటికీ వర్షాలు ఇంతటితో ఆగితే కానీ మాగాణీలో సాగు చేసిన వెదసాగుకు మేలు జరుగుతుందని రైతులు తెలియజేసారు.

# గోరంట్ల మాధవ్‌పై చర్యలు తీసుకోవాలని ఉద్యమిస్తాం

## : బిజెపి మహిళా మోర్చా

**సత్తెనపల్లి, ఆగష్టు 7 ప్రభాతవార్త :** వైకాపా పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ పై చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని పల్నాడు జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉల్లి రమాదేవి హెచ్చరించారు. పట్టణంలోని తాడువాయి రాములు భవన్‌లో సత్తెనపల్లి బిజెపి పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ మహిళలను ఓటు బ్యాంక్ గా భావిస్తున్నారే తప్ప వారి పట్ల గౌరవ భావం లేదన్నారు. గోరంట్ల మాధవ్ అసభ్య వీడియోను ప్రజలందరూ చూశారని, చేసిన తప్పును కప్పిపుచ్చుకోలేరన్నారు. సిఎం జగన్‌కు మహిళలను గౌరవించే ఉద్దేశం ఉంటే వెంటనే మాధవ్‌పై చర్యలు తీసుకొని పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉపాధ్యక్షురాలు బోడాల సీతాదేవి, మరో ఉపాధ్యక్షుడు కట్టా శంకరరావు, చందోలు వెంకటమల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పచ్చలతాడిపర్రులో గడప గడపకు కార్యక్రమం

**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాల ఫలితాలను తెలుసుకొనేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం సాయంత్రం 3.30గంటలకు మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో జరుగుతుందని ఎంపిడిఓ సుధారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ముఖ్య అతిధిగా పాల్గొంటారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపిడిఓ కోరారు.

## దివ్యాంగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:** దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మురుగుల సాంబశివరావు డిమాండ్ చేశారు. స్థానికంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు తీసేసిన పెన్షన్‌ను తక్షణమే అమలు చేయాలని, వికలాంగులకు ఇచ్చే బస్సు పాసులను సూపర్ లగ్జరీలో కూడా ప్రయణించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. జగనన్న కాలనీల్లో ఇచ్చిన ప్లాట్లకు ప్రభుత్వం మెరుగైన ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. 2010లో సదరన్ సర్టిఫికెట్ రాని వాళ్ళకి వెంటనే విడుదల చేయాలని. చిరు వ్యాపారాలు చేసుకొనే వారికి రూ.లక్ష నుంచి రూ.5లక్షల వరకు సబ్సిడీ లోను ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి సాంబశివరావు, డి.రామారావు, షేక్ సుబాని, షేక్ మస్తాన్, పవన్‌కుమార్, పఠాన్ కరీముల్లా, ఎం.సురేష్, పి.వాసు, కె.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా బ్రాహ్మణి

**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:** ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. నూతన అధ్యక్షురాలిగా బ్రాహ్మణి, కార్యదర్శిగా శబలాదేవిలచే పిడిసి కె.పద్మజ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు బ్రాహ్మణి మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్ ద్వారా గతంలోని అధ్యక్షులను, కమిటి సభ్యులను ఆదర్శంగా తీసుకొని పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పిబియన్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమబిందు, డాక్టర్ సజ్జా హేమలత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ ఇంటి నిర్మాణాలు చేపట్టాలి: కిలారి

**చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 7,ప్రభాతవార్త:** నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ళు పథకంలో నివేశన స్థలం పట్టా పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కోరారు. మండల పరిధిలోని మంచాల గ్రామంలో ఓ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అక్కడి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతోనే ఇంటి నివేశన స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టేందుకు కూడా రూ.1.80లక్షలు ఇస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ సీతారామాంజనేయులు(లాలు పురం రాము) మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యధికంగా వున్న పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఏ మేరకు అర్హులందరికీ అందాయో తెలుసుకొనేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజలందరూ ఈ ప్రభుత్వం చేస్తోన్న మంచి పనులను ఆదరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.



గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి, జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ లాలుపురం రాము తదితరులు

## 'హర్ ఘర్ తిరంగా'ను విజయవంతం చేయాలి

**పొన్నూరు, ఆగస్టు 7,ప్రభాతవార్త:** మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ సైనిక సంక్షేమం సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహనా ర్యాలీ పట్టణంలో నిర్వహించారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి పరిస్థితులను ప్రతి ఒక్కరికీ తెలిసేలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కెప్టెన్ మస్తాన్, కెప్టెన్ మీరా, కెప్టెన్ సుబాని, కెప్టెన్ గుమ్మడి ప్రసాద్, రఫీ, అక్బర్, వల్లి, జాన్, గౌస్, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), పట్టణాభివృద్ధి కమిటి కన్వీనర్ షేక్ యాసిన్‌బాబా తదితరులు పాల్గొన్నారు.




ఆజాది కా అమృత మహోత్సవ్ ర్యాలి నిర్వహిస్తున్న మాజీ సైనిక సంక్షేమ స ంఘం నాయకులు, మాజీ సైనికులు తదితరులు

## తెదేపా మైనార్టీసెల్ కమిటీ నియామకం

**చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 7,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం కమిటినీ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదివారం ప్రకటించారు. రానున్న కాలంలో పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు నరేంద్ర చెప్పారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంపై పూర్తిస్థాయిలో అసంతృప్తి మొదలైందన్నారు. ప్రజలు ఆశించిన మేర పాలన అందించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఆయన మంత్రి వర్గం పూర్తిస్థాయిలో విఫలమైందన్నారు. చేబ్రోలు మండల మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా అబ్దుల్ సలాం, ఉపాధ్యక్షుడిగా షేక్ ఇమామ్, ప్రధాన కార్యదర్శిగా షేక్ మస్తాన్‌వలి, కోశాధికారిగా షేక్ సత్తార్, కార్యనిర్వహణ కార్యదర్శులుగా వరుసగా సయ్యద్ ఖాజా, పఠాన్ కరీముల్లా, షేక్ శాబుద్దీన్, కార్యదర్శులుగా వరుసగా షేక్ మౌలాలి, పఠాన్ ఇర్ఫాన్‌లను నియమిస్తూ నరేంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అనుబంధ కమిటి సభ్యులను కోరారు.

## అనాధలకు మోపిదేవి అభిమానుల చేయూత

**రేపల్లె, ఆగస్టు 7, ప్రభాతవార్తః** రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు జన్మదినం సందర్భంగా మోపిదేవి వీరాభిమానులు కొక్కిలిగడ్డ ప్రశాంత్‌కుమార్, పీతా శ్రీకాంత్, కొక్కిలిగడ్డ వినోద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో గరువురోడ్‌లోగల అభ్యుదయ అనాధ పిల్లల ఆశ్రమంలో 50 మంది బాలబాలికలకు 60వేల విలువైన డ్రెస్సులు అందించారు. పుస్తకాలు తీసుకువెళ్ళేందుకు రూ.15వేల విలువైన బ్యాగులను అందించారు. నెల రోజులకు సరిపడా రూ.15వేల విలువైన నిత్యావసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## 'చేనేత పరిశ్రమ అభివృద్ధికి సిఎం కృషి'

**రేపల్లె, ఆగస్టు 7, ప్రభాతవార్తః** చేనేత పరిశ్రమ అభివృద్ధికి సిఎం జగన్ కృషి అభినందనీయమని చేనేత శాఖ ఇన్స్పెక్టర్ కె శేఖర్‌బాబు అన్నారు. ఆదివారం ఇసుకపల్లి చేనేత సహకార ఉత్పత్తి విక్రయ పరపతి సంఘం వద్ద జాతీయ చేనేత దినోత్సవం అధ్యక్షుడు కౌతరపు వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ మేనేజర్ కె శోభన్‌బాబు మాట్లాడుతూ మగ్గం ఉన్న ప్రతివారికి సంవత్సరానికి రూ.24వేలను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. పేటేరులో 186 మందికి, పట్టణంలో 86 మందికి సహాయం అందుతుందన్నారు. మరో 40 మందికి త్వరలో సహాయం అందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పట్టెం శ్రీనివాసరావు, కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ, సిడిఈ భవానిశంకర్, డైజైనర్ ప్రసన్న పాల్గొన్నారు.

## 'ఆలయ పునః ప్రతిష్ఠలో భక్తులు భాగస్వాములు కావాలి'

**చెరుకుపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్తః** మండలంలోని పొన్నపల్లి శివారు అగ్రహారంలో శ్రీ సత్యప్రసూనాంబ సమేత సోమేశ్వరస్వామివారి ఆలయ పునః ప్రతిష్ఠా కార్యక్రమం ఆదివారం వేద పండితులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణం చేపట్టేందుకు ముందుగా స్వామివార్లకు జీర్ణోద్ధరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కారంచేటి సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో పలువురు వేద పండితులు స్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు కావలి శ్రీధర్‌శర్మ మాట్లాడుతూ ఆలయ పునః ప్రతిష్ఠను నేటి నుంచి నిర్వహిస్తున్నట్లు ఇందులో భాగంగా స్వామివార్ల విగ్రహాలను, శివలింగాన్ని జీర్ణోద్ధరణచేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మందిరంలో ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర దేవాదాయధర్మాదాయ శాఖ సహకారంతో, దాతల సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణం అత్యంత వైభవంగా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామస్థులు, భక్తులు ఈ నిర్మాణ కార్యక్రమంలో భాగస్వాములై తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, త్వరితగతిన ఆలయ నిర్మాణానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాంపల్లి ఆంజనేయశర్మ, అన్నదానం సత్యనారాయణ, మల్లెల కృష్ణమూర్తి, పలువురు గ్రామపెద్దలు భక్తులు, అగ్రహారస్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో జాతీయతా భావం పెంపొందాలి

### : ఎమ్మెల్యే 'అన్నాబత్తుని'

**తెనాలి, ఆగస్టు 7, ప్రభాతవార్తః** ప్రతి ఒక్కరిలో జాతీయతా భావం పెంపొందాలని ఎమ్మెల్యే అన్నా బత్తునిశివ కుమార్ పిలుపు నిచ్చారు. పురపాలక సంఘ ఆధ్వర యంలో ఆదివారం మున్సిపల్ సిబ్బంది, పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతయ జెండాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. స్థానిక గాంధీ చౌక్‌లో విద్యార్థులు, అధికారులు, మానవహారంగా ఏర్పడి జాతీయతా భావాన్ని పెంపొందించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాలతో పట్టణంలో ర్యాలీ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ ఎం జస్వంతరావు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ కాలేదా నశీం, తహశీల్దార్ రవిబాబు, ఎన్‌సిసి విద్యార్థులు, పాల్గొన్నారు.



జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

## 'ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి'

**తెనాలి, ఆగస్టు 7, ప్రభాతవార్తః** పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు చిలకా కిరణ్‌మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కొత్తపేటలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణ బిల్లు ఆమోదించి మాదిగలకు అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ఎంఆర్‌పిఎస్ నేతలు పాల్గొన్నారు.

## 'డాక్టర్ శారదా సర్వీస్ సొసైటీ సేవలు అభినందనీయం'

**తెనాలి, ఆగస్టు 7, ప్రభాతవార్తః** కాన్సర్ రహిత సమాజమే ధ్యేయంగా డాక్టర్ శారదా సర్వీస్ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక అమరావతి కాలనీలోని కమ్యూనిటీ హాలులో ఆదివారం పట్టణ 27-31 వార్డులకు సంబంధించిన మహిళలకు ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిభిరాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ఉచిత వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి మహిళలకు డాక్టర్ శారద అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ కాలేషా నశీం, అసిస్టెంట్ కమీషనర్ గోపాలరావు, వైద్యశాల సిబ్బంది, పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు. సేవలందిస్తున్న



మెడికల్ క్యాంప్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

## కంచర్లపాలెంలో జడలమ్మ తల్లి కొలుపులు

**తెనాలి, ఆగస్టు 7, ప్రభాతవార్తః** మండలంలోని కంచర్లపాలెం గ్రామంలో వేంచేసియున్న జడలమ్మతల్లి దేవస్థానంలో ఆదివారం గ్రామస్థులు అమ్మవారి కొలుపులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి చల్లని దీవెన గ్రామస్థులపై ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో భారీ వర్షం



**నిజాంపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్తః** మండలంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు భారీ వర్షం కురవటంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. వర్షపు నీరు భారీగా రోడ్లపైనే నిలిచింది. వర్షాలు ఎడతెరపిలేకుండా కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిజాంపట్నం, అచ్యుతపురం, పుర్లమెరక, ఆముదాలపల్లి, మట్లపూడి అడ్డరోడ్, తదితర గ్రామాలలో ప్రధాన రహదారిపైనే వర్షపు నీరు నిలిచి ఉండటంతో రహదారిపై ప్రయాణించే వాహన చోదకులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మహిళలు మరీ ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో ఒక చోట నుంచి మరో చోటుకు వెళ్ళే మహిళలు నీటిలో నడవటానికి ఇబ్బంది పడుతూ చేసేదిలేక అలాగే నడుస్తున్నారు. గుంటలు ఎక్కడ ఉన్నాయో తెలియక వాహన చోదకులు తమ వాహనాలను నడుపుతూ గుంటల్లో పడుతున్నారు. రహదారులపై రోజుల తరబడి నీరు నిలిస్తున్నా నీటిని బయటకు పంపేందుకు అధికారులు సరైన చర్యలు తీసుకోవటంలేదు. దీంతో రోడ్లు మరింత దెబ్బతిని పోతున్నాయి. ఇకనైనా రోడ్లపై నీరు నిలబడకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

## బాలికలకు అభ్యున్నతి పై అవగాహన

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** స్థానిక లింగంగుంట్ల పరిధిలోని శంకరభారతీపురం హైస్కూల్ నందు ఆదివారం లిటిల్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో బాలికలకు అభ్యున్నతి పై అవగాహన సదస్సు ప్రాజెక్ట్ 'ఆర్తి' నిర్వహించడం జరిగింది. 'ఆర్తి ప్రాజెక్ట్ ప్రధానంగా వివిధ రూపాల్లో బాలికా విద్య కోసం దృష్టి సారించి పని చేస్తుందన్నారు. ఇప్పటివరకు ఆర్తి ప్రాజెక్ట్ ద్వారా వివిధ పాఠశాలల్లో మూడు వేల మందికి పైగా బాలికలకు విద్యను అందించడం జరిగిందని ఎల్.హెచ్.ఓ.సంస్థ ప్రతినిధి తెలియజేశారు. పరిశుభ్రత, విద్య, పౌష్టికాహారం, ఋతు పరిశుభ్రత, సాంకేతిక నైపుణ్యాలు, స్వీయ స్వతంత్ర నైపుణ్యాలు, స్వీయ రక్షణ కోసం కరాటే వంటి విభిన్న నైపుణ్యాలను ఆడ పిల్లలకు అందించడం ఈ ప్రాజెక్ట్ యొక్క లక్ష్యమన్నారు. 2023 చివరి నాటికి ప్రాజెక్ట్ కింద శిక్షణ పొందే 10 వేల మంది బాలికలు లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.



## రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు

### : ఎమ్మెల్యే గోపిరెడ్డి



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నాయకత్వంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో ఇళ్ళ స్థలాల పంపిణీ, ఇళ్ళ నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను ప్రారంభించిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది ఇళ్ళను, ఇంటి స్థలాలను లబ్ధిదారులకు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఒక్క నరసరావుపేట పట్టణంలో 5100 మందికి జగనన్న కాలనీ పేరుతో ఇళ్ళ స్థలాలను అందించినట్లు తెలిపారు. అందులో వెయ్యి మంది లబ్ధిదారులు ఇప్పటికే ఇళ్ళు నిర్మించుకుంటున్నారని తెలిపారు. వంద ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసుకున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. మరో వైపు రెండవ విడతలో మరింత ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చేందుకు ఉప్పలపాడు గ్రామ సమీపంలోనే ప్రభుత్వం మరికొంత పొలాన్ని ఇళ్ళ స్థలాల కోసం సేకరిస్తుందన్నారు. అదే విధంగా ఇళ్ళు నిర్మించుకునే వారికి ప్రభుత్వం తన వంతుగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇటుక, సిమెంట్, ఇసుక, స్టీల్ అందిస్తుందన్నారు. ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. టిడ్కో ఇళ్ళలో 1507 మంది లబ్ధిదారులకు మేలు జరుగుతుందన్నారు. టిడ్కో ఇళ్ళు టిడిపి హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. గడిచిన మూడేళ్ళ కాలంలో టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వం అత్యధిక నిధులను వ్యయం చేసిందన్నారు. లబ్ధిదారులకు అవసరమైన మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించేందుకు ఇప్పటికే అనేక పర్యాయాలు వివిధశాఖలతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రజలకు ఇంటి స్థలాలు, ఇళ్ళు అందిస్తుంటే చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు అసత్యాలను ప్రచారం చేస్తున్నారన్నారు. కళ్ళు తెరిచి జరుగుతున్న అభివృద్ధిని, లబ్ధిదారులకు జరుగుతున్న మేలును అంగీకరించాలని పేర్కొన్నారు.

## తెదేపాలో యువతదే కీలకపాత్ర : జి.వి.

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీలో యువతదే కీలకపాత్ర అని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి. ఆంజనేయులు అన్నారు. ఆదివారం స్థానిక కోటప్పకొండరోడ్డులో జిల్లా తెలుగుయువత ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్యఅతిథిగా జి.వి.ఆంజనేయులు, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు హాజరై మాట్లాడారు. రానున్న 2024 ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా తెలుగుయువత తీవ్రంగా శ్రమించాలన్నారు. మొక్కుబడిగా పార్టీ కార్యక్రమాలకు హాజరు కాకుండా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని అధికారం నుండి తొలగించేందుకు కృషి చేయాలన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా తాము అండగా ఉంటామన్నారు. తెలుగుయువత కీలకపాత్ర పోషిస్తేనే విజయం లభిస్తుందన్నారు. అధికారంలోకి రాగానే యువతకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా తెలుగుయువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, నాయకులు శివారెడ్డి, శివ, మారుతీ, శ్రీనివాసరావు, ఎస్.కె.జిలానీమాలిక్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు

## నూతన హాస్పటల్ ప్రారంభం

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** గుంటూరు నగరంలోని కొత్తపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సంకల్ప మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పాల్గొన్నారు. శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, లక్ష్మణరావు, లక్ష్మణరావుతో కలిసి ఎమ్మెల్యే గోపిరెడ్డి రిబ్బన్ కట్ చేసి హాస్పటల్‌ను ప్రారంభించారు. అనంతరం హాస్పట్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను పరిశీలించారు. హాస్పటల్ అభివృద్ధి పథంలో సాగాలని, పేదలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ఏఐఎస్‌ఎఫ్ కార్యదర్శికి సిపిఐ నేతల పరామర్శ

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** విద్యార్థి సంఘం నాయకుడు, నరసరావుపేట నియోజకవర్గ ఏఐఎస్‌ఎఫ్ కార్యదర్శి కామ్రేడ్ మేకల సంపత్‌కుమార్ అనారోగ్యంతో బాధ పడుతున్నారు. సంపత్‌కుమార్ అనారోగ్య విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు ఆదివారం సంపత్‌కుమార్ స్వగ్రామమైన పత్తేపురం వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. సంపత్‌ను పరామర్శించిన వారిలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ కార్యవర్గ సభ్యులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్ తదితరులు ఉన్నారు.

## ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం

**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** ఆజాదీ కా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్‌ఎస్‌ఎన్ కళాశాలలో సుమారు 700 ఫోటోలతో ఫోటో ఎగ్జిబిషన్‌ను శనివారం కలెక్టర్ ఎల్.శివశంకర్ ప్రారంభించారు. ఎగ్జిబిషన్‌ను తల్లిదండ్రులు, విద్యార్థులు వీక్షించి స్వాతంత్ర్య సముపార్జనకు ఏ విధంగా కృషి చేసింది తెలుసుకొని అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ శివశంకర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుండి మండల స్థాయి, జిల్లా స్థాయి వరకు వివిధ రకాల కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు, ఏకపాత్రాభినయం వంటి వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నేటి నుండి 15 వరకు ఫోటో ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందన్నారు. ఎగ్జిబిషన్‌ను చూసి స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తి పొందాలని, వారి త్యాగాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎగ్జిబిషన్‌ను వీక్షించిన పలువురు ప్రముఖులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్‌లో 1998 లో ఒక యూరోపియన్ అయిన వాస్కోడిగామా భారత్ ను గుర్తించిన నాటి నుంచి స్వాతంత్ర్యం వచ్చిన నాటి వరకు పలువురు చేసిన కృషిని తెలిపే విధంగా ఫోటో ఎగ్జిబిషన్‌ను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఉన్న వారితో కలిసి ఫోటోలు తీసుకున్నారు.



ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో కలెక్టర్ శివశంకర్

## ప్రభుత్వ అవినీతికి రహదారుల దుస్థితే ప్రతిరూపం

### : డాక్టర్ అరవింద్‌బాబు విమర్శ



**నరసరావుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో రోడ్లన్నీ ప్రభుత్వ అవినీతికి ప్రతిరూపాలుగా మారాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం మండలంలోని కోటప్పకొండలో ప్రజా చైతన్యయాత్రలో భాగంగా బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ళలో రాష్ట్రంలోని రోడ్లకు మరమ్మత్తులు చేయకపోవడం, కొత్తగా రోడ్లు వేయాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు. గ్రామీణ, పట్టణ రోడ్లన్నీ అస్తవ్యస్థంగా తయారయ్యాయన్నారు. కనీసం తట్ట మట్టి పోసి అయినా గుంతలు పూడ్చకుండా ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక చేసిందేమిటి అడుగుకో మడుగు ..ఘడియకో అవినీతి తప్ప ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. టెండర్లు పిలిచినా బిల్లులు రావని కాంట్రాక్టర్లు పారిపోతున్నారని డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'నా జీవనయాత్ర' ఆవిష్కరణ

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 7, ప్రభాతవార్త :** చలపాక ప్రకాష్ తన సామాజిక సాహిత్యయాత్రను ఒక దీర్ఘకావ్యంగా తీసుకురావడం అభినందనీయమని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ రాచపాలెం చంద్రశేఖరరెడ్డి అన్నారు.ఆదివారం సాయంత్రం గుంటూరులోని ఓ హోటల్లో జరిగిన కార్యక్రమంలో చలపాక ప్రకాష్ రచించిన "నా జీవనయాత్ర"దీర్ఘ కవిత పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## ఘనంగా గ్రంథాలయ పుస్తక ప్రదర్శన

**పెదనందిపాడు, ఆగష్టు 7, ప్రభాతవార్త :** ప్రజల్లో విజా ్ఞనాన్ని పెంచి విలువైన ఆలోచనలను పంచడంలో గ్రంథాయాలు క్రియాశీలకపాత్ర పోషిస్తున్నాయని ఆదివారం పెదనందిపాడు శాఖా గ్రంథాలయాలు వారధిగా పనిచేస్తున్నాయని ఎస్‌టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా



మోహనరావు పేర్కొన్నారు.శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మోహనరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషించాయని నాటి జాతీయ ఉద్యమానికి ఊతంగా ఊపిరిగా నిలిచిన చరిత్ర గ్రంథాలయాలకు ఉందని ఆయన తెలిపారు.గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి మాట్లాడుతూ నేటి యువత విద్యార్థులు ప్రజలందరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు గారపాటి రమేష్,గుగ్గిలం సాయిబాబు,ఎస్‌టి యు కాకుమాను మండల శాఖ అధ్యక్షులు సుబ్బారావు,జి.మంజుల,గణేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యజమానుల ప్రయోజనార్ధం బిల్డర్లు కృషిచేయాలి

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 7, ప్రభాతవార్త :** రెసిడెన్ి ్షయల్,కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిరా ్మణంలో బిల్డర్స్ కేవలంన లాభాపేక్షతో కాకుండా యజమానుల ప్రయోజనాలకు కూడా తప్పనిసరిగా ప్రాధాన్యత



ఇవ్వాలని,ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం వెనుకాడదని గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు మద్దాళి గిరి పేర్కొన్నారు.ఆదివారం స్థానిక మంగళగిరి రోడ్డు "హరేకృష్ణ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" ఆధ్వర్యంలో "హరేకృష్ణ వెల్ఫేర్ మార్కెట్ సొసైటీ" కార్యాలయాన్ని శాసనసభ్యులు గిరి,ఆర్థోపెడిక్ డాక్టర్ అమర్‌నాథ్,మాస్టర్ మైండ్స్ డైరెక్టర్ మట్టుపల్లి ప్రకాష్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడాల సాయిబాబా,.అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఉమామహేశ్వరరావు,కార్యదరి ్శ మట్టుపల్లి మల్లికార్జునరావు,కోశాధికారి కె.దుర్గాప్రసాద్,డాక్టర్ రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి'

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 7, ప్రభాతవార్త :** డయాబెటిస్,బిపి,థైరాయిడ్ లాంటి వా ్యధులు సీరియస్ అయినవే కానీ అదుపులో ఉంచుకోగలిగినవేనని వాటి గురించి పూర్తిగా తెలుసుకొని అదుపులో



ఉంచుకోవడం ఎలాగో తెలుసుకోవాలని అవగాహన సంస్థ ఆరోగ్యసభలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ పోసా రఘురామ్ అన్నారు.అవగాహన సంస్థ కార్యాలయంలో ఆరోగ్యసభ జరిగింది.ఆరోగ్యసభలో డాక్టర్ పోసా రఘురామ్ మాట్లాడుతూ శరీరానికి తగుశ్రమ,వ్యాయామం లేకపోతే ఆహారం విషయంలో సరైన పద ్ధతులు పాటించకపోతే మధుమేహ వ్యాధి,బిపి,థైరాయిడ్‌లు ఏవయస్సులో వారికైనా రావచ్చన్నారు. అధ్యాపకులు సుబా ్బరెడ్డి,చంద్రశేఖర్,సాయిరామ్‌లు ప్రసంగించారు.

## అవగాహన...లో ఆజాదీ కా అమృత మహోత్సవ్

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 7, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆజాదీ కా అమృత మహోత్సవ్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ ఉత్సవంలో జాతీయ జెండాలతో దేశనాయకుల చిత్రపటాలతో అవగాహన సంస్థ సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి , సంస్థ సీనియర్ సభ్యుడు మమత చంద్రశేఖర్ , స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను వారి చరిత్రలను ప్రత్యేకంగా ప్రదర్శనగా ఏర్పాటుచేశారు.స్వాతంత్ర సమరయోధుల జీవితాలు,పోరాటాల గురించి అధ్యాపకులు సుబా ్బరెడ్డి,సాయిరాం,సత్యవతి,తదితరులు తెలియజేశారు.

## జాతీయ జావలిన్ డే పోటీలకు విశేష స్పందన

**గుంటూరు స్పోర్ట్ ్స, ఆగష్టు 7, ప్రభాతవార్త :** అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా,సహస్ర ఆర్థో అండ్ న్యూరో సెంటర్ ఆధ్వర్యంలో జాతీయ జావలిన్ డే ను పురస్కరించుకొని బి.ఆర్.స్టేడియంలో నిర్వహించిన గుంటూరు జిల్లా జావలిన్ త్రో పోటీలకు విశేష స్పందన లభించింది.ఈ పోటీలను తొలుత శాప్ ఎస్‌ఓ జి.వేంకటేశ్వరరావు ప్రారంభించారు.ఈ పోటీల్లో పురుషుల విభాగంలో జి.జె.కిషోర్ (బంగారు), పి.సుబ్బారావు (వెండి), ఆర్ శరత్‌చంద్ర(కాంస్య) పతకాలు సాధించారు.విజేతలకు సహస్ర ఆర్థో అండ్ న్యూరో సెంటర్ ప్రముఖవైద్యులు



డాక్టర్ ఎం.శివకుమార్,శాప్ ఎస్‌ఓ జి.వేంకటేశ్వరరావులు మెడల్స్,సర్టిఫికేట్‌లను బహుకరించారు.ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించిన భారత క్రీడాకారుడు నీరజ్‌చోప్రా పేరుమీద ఆగస్టు 7వ తేదిన జాతీయ జావలిన్ డే ను నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు.అనంతరం మాజీ జాతీయ జావలిన్ త్రోయర్లు జి.జె.కిషోర్,కె.వి.శంకరరావులను ఘనంగా సన్మానించి,జ్ఞాపికలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో పిఈటి పి.సుబ్బారావు,రాజి,శిరీష,శివారెడ్డి,సాంబశివరావు,ఏ.వి.ఆంజనేయులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పుష్పరాజ్‌కు ఘననివాళి

**చిలకలూరిపేట,ఆగస్టు7,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అభివృద్ధికోసం ఎన్నో కష్టాలు అనుభవించి ఎంతో కృషిచేసిన నాయకుడు మాజీమంత్రి జెఆర్ పుష్పరాజు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గుంటూరు పట్టణంలో మూడు బొమ్మల



**మాజీమంత్రి జె ఆర్ పుష్పరాజు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి**

సెంటర్‌లోగల లూదరన్ చర్చిలో ఆదివారం జరిగిన జెఆర్ పుష్పరాజు సంస ్మరణ సభా కార్య క్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుష్పరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిడిపి లో పుష్పరాజు లేడు అనేమాట తీరని నష్టం అన్నారు. గత కొద్దిరోజుల క్రితం ఆయన ఆరోగ్యం బాగలేకపోతే చంద్రబాబునాయుడు గారితో కలిసి వెళ్లి పుష్పరాజును పలకరించి, పరామర్శించి వచ్చామన్నారు. ఆయన కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు, ముఖ్యనాయకులు పాల్గొని పుష్పరాజు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## 'యువతను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం'

**చిలకలూరిపేట,ఆగస్టు7,ప్రభాతవార్త:** రాష్ట్రానికి బంగారు భవిష్యత్‌గా భావించే యువతకు ప్రభుత్వం అనా ్యయం చేస్తుంది అని తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి మద్దిబోయిన శివ అన్నారు. ఆదివారం కోటప్పకొండ రోడ్డులోని నవయుగ పంక్షన్‌హాల్‌లో తెలుగుయువత ఆత్మీయ సమ్మేళనా




**సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిబోయిన శివ**

కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ సంక్షేమం పేరుతో అసత్యాలు చేస్తున్న ప్రభుత్వం అని అన్ని వర్గాలను ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఉద్యోగాల భర్తీపై జగన్ ఇచ్చిన మాట ఎమైందని ప్రశ్నించారు. ప్రతి ఎడాది జనవరిలో క్రమం తప్పకుండా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న ప్రభుత్వం హామీ ఎక్కడ ఉందని ఆయన నిలదీసారు. సియం జగన్ ఇచ్చిన ఈ హామి ఇంకెప్పటికి అమలవుతుందని, మూడేళ్లగా యువత ఎదురుచూస్తున్నారని గుర్తుచేశారు. అక్రమ కేసులపై పెట్టే ఫోకస్ యువతకు మంచి చేయడంపై పెట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జివి ఆంజనేయులు, నరసరావుపేట టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ అరవందబాబు, తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో చేనేత దినోత్సవం

**చిలకలూరిపేట,ఆగస్టు7,ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రోటరికమ్యూనిటి హాల్‌లో చేనేత దినోత్సవం, స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా ఎర్పాటుచేసిన సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుడైన బిట్రా పోలయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరి అసిస్టెంట్ గవర్నర్ గల్లా సాంబశివరావు, క్లబ్ డైరక్టర్లు మానం శ్రీనివాసరావు, గోగినేని నాగేశ్వరరావు,చెరుకూరి కాంతయ్య, డాక్టర్ పివి సుబ్బారావు, డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, దండా లక్ష్మీనారాయణ, కందిమళ్ల అంజిబాబు, కాపు వెంకట్రావు, తోటకూర వెంకటనారాయణ, ఆళ్ల వేమనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'సామాజిక న్యాయం భాజపాతోనే సాధ్యం'


**చిలకలూరిపేట,ఆగస్టు7,ప్రభాతవార్త:** సామాజిక న్యాయం భారతీయ జనతాపార్టీతోటే సాధ్యపడుతుందని ఉపరాష్ట్రపతిగా ధనకర్‌తో తేలిందని రాష్ట్ర బిజెపి ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్



అన్నం శ్రీనివాసరావు అన్నారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఒక బిసి సామాజిక వర్గానికి చెందిన ధనకర్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసి గెలిపించి బిజెపి తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అన్నపురెడ్డి లక్ష్మణ్, కొత్తూరి బ్రహ్మానందం, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, జె రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జెవివి ఆధ్వర్యంలో రవీంద్రనాద్ ఠాగూర్ వర్ధంతి

**చిలకలూరిపేటటౌన్,ఆగస్టు7,ప్రభాతవార్త:** ఆజాదీకా అమృత్ మహోత్సవంలో ఆదివారం జెవివి ఆధ్వర్యంలో స్దానిక శాఖా గ్రంధాలయంలో విశ్వకవి రవీంద్రనాద్ ఠాగూర్ వర్దంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ పివి సుబ్బారావు మాట్లాడుతూ ఠాగూర్ జీవిత చరిత్రలోని ముఖ్య విషయాలను వివరించారు. తొలుత విశ్వకవి రవీంద్రనాద్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో చుక్కా విన్సెంట్‌పాల్, అవనిగడ్డ గురులింగం, దార్ల బుజ్జిబాబు, గ్రంధాలయ పాఠకులు పాల్గొని విశ్వకవికి నివాళులు అర్పించారు.



## పంచకర్మ సెంటర్‌లో ఉచిత వైద్యశిబిరం

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 7, ప్రభాతవార్త :** స్థానిక లాలాపేట మెయిన్‌రోడ్డులోని పూలకొట్ల సెంటర్‌లో గత 14దశాబ్ధాలుగా సేవలందిస్తున్న పచారీ మెడికల్ షాప్,ధన్వంతరి కుమార్ బిల్డింగ్‌లో



డాక్టర్ జి.వి.కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ గోకవరపు శివభాస్కర్,డాక్టర్ జి.లక్ష్మీశ్రావణిలు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.సుమారు 200మంది రోగులను పరీక్షించి ఉచిత మందులు పంపిణీ చేశారు. డాక్టర్ జి.వి.కుమార్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం ప్రజలయు చేరువచేసి ప్రజల ఆరోగ్యసమస్యలను సైడ్ ఎఫెక్ట్ ్స లేకుండా చేయడమే లక్ష్యంగా ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు.

## కారు ఢీకొని ఒకరి మృతి

**ఎ కొండూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త :**
విజయవాడ తిరువూరు జాతీయ రహదారిపై మండల కేంద్రమైన ఎ కొండూరు పోలీస్ స్టేషన్ సమీపంలో యాదవబజార్‌కు వెళ్లే రహదారిలో హైవేపై ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై అంకారావు తెలిపిన కధనం ప్రకారం ఎ కొండూరు యాదవ బజారుకు చెందిన పటాపంచల పాపయ్య, అతని భార్య సుబ్బమ్మతో కలసి టివిఎస్ మోపెడ్‌పై పచ్చిగడ్డిమోపుతో పొలం నుండి ఇంటికి వెళ్లే నిమిత్తం హైవే రోడ్డు క్రాస్ అవుతుండగా తిరువూరు వైపు నుండి మైలవరం వైపు వెళుతున్న కారు ఓవర్ స్పీడ్‌తో వచ్చి మోపెడ్‌ను ఢీకొనగా భార్యభర్తలిరువురు తీవ్రంగా గాయపడగా, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తుండగా పాపాయ్య (57) మృతి చెందినట్లు, సుబ్బమ్మ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ప్రమాదానికి గురిచేసిన వ్యక్తి పరారైనట్లు ఎస్సై అంకారావు తెలిపారు.

## కోడూరులో ఉచిత వైద్య శిబిరం

**ఎ కొండూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త:**
ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆదేశాల మేరకు ఎ కొండూరు మండల కోడూరు గ్రామంలో స్థానిక పెద్దల సాకారంతో సర్పంచ్ తేళ్లూరి సురేష్ ఆధ్వర్యంలో విజయవాడ అనూ హాస్పిటల్ డాక్టర్లచే ఆదివారం గ్రామ పంచాయితీ ఆఫీస్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కిడ్నీ, హృదయ సంబంధ వ్యాదులు బిపి, షుగర్, చిన్నపిల్లలు మరియు మోకాళ్ల నొప్పులకు సంబంధించి ఆయా విభాగాల డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వాహణకు కారణమైన తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధికి, స్థానిక సర్పంచ్ సురేష్‌కు వందల సంఖ్యలో ఉచిత వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకున్న రోగులు, గ్రామ ప్రజలు, సీనియర్ సిటీజన్లు కృతజ్ఞతలు తెలిపారు.

## కట్టలేరు వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం జరిగేనా?

**ఎ కొండూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త:**
ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం వినగడప కట్టలేరు వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని, దానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అసెంబ్లీలో సమావేశాల్లో సిఎం దృష్టికి తీసుకెళ్ళినట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి నెలలు దాటినా నేటి వరకు ఈ కట్టలేరు వాగుపై వంతెన నిర్మాణం చేపట్టకపోవడం పట్ల ఆంధ్రా, తెలంగాణ ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలు ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరిని విమర్శించారు. ఈ కట్టలేరుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం గత తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా చేపట్టలేదు. ఈ నియోజకవర్గం ఎమ్మెల్యే గత 8 సంవత్సరాలుగా పనిచేస్తున్నా అప్పటి టిడిపి హయాంలో గాని ప్రస్తుతం అధికార వైసిపి ప్రభుత్వం ఏర్పడి 3 సంవత్సరాలు కావుస్తున్నా, వైసిపి ఎమ్మెల్యేగా ఉండికూడా హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టక పోవడం ఎమ్మెల్యే ప్రజా సమస్యలు, నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధికి కృషి చేయకపోవడం బాధ్యతారాహిత్యానికి అద్ధం పడుతుందని నియోజవర్గ ప్రజలు తెలంగాణ ప్రజలు విమర్శించారు. ఈ కట్టలేరు వాగుపై బ్రిడ్జి లేకపోవడం, తాత్కాలిక మరమత్తులు చేయడం ఎగువ ప్రాంతాల్లో ప్రతి వర్షాకాలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొట్టుకుపోవడం ఆంధ్రా తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 100 గ్రామాల ప్రజలకు రాకపోకలు స్థంబించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర పార్టీ నేతలు సైతం సిఎం'ను కలిసి ఈ బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని వినతి పత్రం అందచేయడం, నేటి వరకు బ్రిడ్డి నిర్మాణాన్ని ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు సైతం పరిశీలించి వెళ్ళడం తప్ప నిర్మాణ పనులు చేపట్టకపోవడం గమనార్హం. ఇకనైనా ఈ కట్టలేరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు కోరుతున్నారు.

## అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**ఎ కొండూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త:**
ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఐడిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఎ కొండూరు మండలం ఎ కొండూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివకుమారి ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని చీమలపాడు పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మెంబర్ మండల వైసిపి కన్వీనర్ భూక్యా గనియా నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా శిశు సంర క్షణ కొరకు కోట్ల రూపాయల నిధుల ఖర్చు పెడుతుందని అందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీస్కూల్స్‌గా మార్పు చేసి, వాటి అభివృద్ధికి అలాగే గర్భవతులు, బాలింతలకు ఈ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టడంతో పాటు వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తూ రక్తహీనత లేని సమాజాభివృద్ధికి కృషి చేస్తుందని గనియా అన్నారు. సూపర్‌వైజర్ శివకుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను గర్భవంతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని, మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. అలాగే తల్లిపాలు బిడ్డకు అద్భుతం అని, తల్లిపాల ఆవశ్యకతను సూపర్‌వైజర్ శివకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు, ఎంపిటిసి మెంబర్ కోలా నాగమణి, డాక్టర్ నరసింహారావు, ఎఎన్‌ఎం జి.పద్మ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**పిడుగురాళ్ళ, ఆగస్టు 7, ప్రభాతవార్త:** జాతీయ చేనేత దినోత్సవ వేడుకను ఆదివారం పిడుగురాళ్లలో ఘనంగా నిర్వహించారు.. ఈసంద్భంగా ఇక్కడి విజ్ఞాన్ హైస్కూలులో చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో చేనేతల ఔనత్యం, చేనేత దినోత్సవ ప్రాముఖ్యత, చేనేత కార్మికుల స్థితిగతులు, ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాలు గురించి వక్తలు వివరించారు.. దేశ సంస్కృతికి, నాగరికతకు , మానవజాతి మాన సంరక్షణకు ప్రతీకగా చేనేతలు నిలిచాయన్నారు. దేశ సంపద సృష్టితోపాటు, జాతీయ ఉద్యమ సారధ్యాన్ని కూడ ముందుండి నడిపారన్నారు.. వీరి త్యాగాలకు, చారిత్రక వారసత్వానికి , సంస్కృతి సంప్రదాయాలకు సూచికంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని భారత ప్రభుత్వం 2015లో ప్రకటించిందన్నారు. ప్రభుత్వం చేనేత వృత్తిని ఆదుకుని వారికి పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. చేనేత కులాలన్నీ ఐక్యంగా ఆర్థికంగా, విద్యాపరంగా ఎదగాలని సూచించారు.. అనంతరం పద్మశాలి, తోగట వీర క్షత్రియ, దేవాంగ కుల పెద్దలను ఈసందర్భంగా ఘనంగా సత్కరించారు.. కార్యక్రమంలో కస్తూరి వెంకటేశ్వర్లు, గుర్రం చిన్న వీరయ ్య, జోకా రామదాసు, వల్లపు కోటేశ్వరరావు, మాచర్ల వీరరాఘవయ్య, ముశ్యం సీతారామయ్య, బోకా శ్రీనివాసరావు, పూజల నాగేశ్వరరావు, గుర్రం శ్రీనివాసరావు, సాముల హనుమంతరావు, పాతస్వామి, మారం శ్రీరామమూర్తి, అడిగొప్పల మల్లేశ్వరి, దామర్ల పట్టాభి తదితరులు పాల్గొన్నారు.



# కిడ్నాప్ అయిన తొమ్మిదేళ్లకు తల్లిని చేరిన బాలిక

**ముంబయి,ఆగస్టు 7:** తొమ్మిదేళ్లక్రితం కిడ్నాప్ అయిన బాలిక సుదీర్ఘకాలం తర్వాత ఒక ఆచూకీకోసం పోస్టుచేసిన డిజిటల్‌పోస్టర్ ఆయువతిని తన కుటుంబసభ్యులవద్దకు చేర్చింది. తొమ్మిదేళ్లక్రితం పూజా అనే బాలికను హెన్రీడిసౌజా ఆతని భార్యకు పిల్లలు లేకపోవడంతో పూజాను కిడ్నాప్‌చేసి తీసుకుపోయారు. 2013 జనవరి 22వ తేదీ ఏడేళ్ల వయసున్న పూజాతన సోదరుడితో స్కూలుకువెళ్లి మళ్లీ తిరిగిరాలేదు. హెన్రీజోసెఫ్ డిసైజా ఆమెకు ఐస్‌క్రీమ్ ఆఫర్ ఇచ్చి ఆమెను కిడ్నాప్‌చేసాడు. తనకు పిల్లలు లేకపోవడంతోనే



తాను పూజాను కిడ్నాప్‌చేసినట్లు నిందితుడు పోలీసులకు సైతం చెప్పాడు. హెన్రీ పూజాను కర్ణాటకలోని ఒక హాస్టల్‌కు పంపించాడు. ఆమెపేరును కూడా అన్నీ డిసైజాగా మార్చివేసాడు. ఆ తర్వాత ఆ దంపతులకు పిల్లలు కలగడంతో ఆమెను మళ్లీ వెనక్కి తీసుకువచ్చారు. అయితే ఆమెను సక్రమంగా చూసుకోకుండా ఇంటిపని మొత్తం ఆమెచేతనే చేయిస్తూ వేధింపులకు గురిచేసేవారని తేలింది. ఆబాలిక వయసు ఇపుడు 16 ఏళ్లకు వచ్చింది. ఆమె తన అసలు కుటుంబీకులగురించి పూర్తిగా మరిచిపోయినట్లే అనసుకోవాల్సినతరుణంలో హెన్రీ ఒకసారి తాగిన మత్తులో ఆమెకే తమకూతురుకాదని చెప్పేసాడు. దీనితో ఆమె తన గతం గురించి ఆరాతీయడం ప్రారంభించింది. ఆమె స్నేహితురాలితో కలిసి పూజా మిస్సింగ్ పేరిట ఇంటర్నెట్‌లో సోధించడం మొదలుపెట్టారు. దీనితో ఆమెకు 2013లో ఒక మిస్సింగ్ పోస్టర్ లభించింది. ఐదుగురు సభ్యులున్నారు. వారిలో నలుగురు ఇప్పటికీ ఎలాంటి ఉద్యోగాల్లోను లేరు. అదృష్టం కొద్దీ ఒకతను మాత్రం పూజా కుటుంబం పొరుగుననే నివసిస్తున్న రఫీక్ ఆచూకీ లభించింది. ఆబాలిక ఆతని నంబరు సంపాదించి వెంటనే కాల్‌చేసింది. ఆశ్చర్యానికి గురయిన రఫీక్ ఆమెతో విడియోకాల్‌లోమాట్లాడి ఆమెను గుర్తించాడు. పూజా ఆమె తల్లితో కూడా మాట్లాడించాడు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. 16 ఏళ్ల యువతిని ఆమె కుటుంబంతో కలిపేందుకు రఫీక్ సాయం చేసాడు. దీర్ఘకాలం తల్లితండ్రులను వదిలేసి ఉండటంతో పూజా తన తండ్రిని కోల్పోయింది. ఆమె తల్లి, సోదరుడు మాత్రమే ఉంటున్నారు. సీనియర్‌పోలీస్ అధికారి మిలింద్ కుర్దర్ మాట్లాడుతూ హెన్రీని అరెస్టుచేసామని, ఆతని భార్యను కూడా ఈకేసులో నిందితురాలిగా చేర్చినట్లు తెలిపారు.

# మహారాష్ట్రలో కేబినెట్ విస్తరణకు షిండే నిర్ణయం



## 15 మందిని కేబినెట్‌లోకి తీసుకోవాలని కసరత్తులు

## దేవేంద్ర ఫడ్నవిస్‌కు హోంశాఖ అప్పగింతకు ప్రతిపాదన

**ముంబయి,ఆగస్టు 7:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే తన మంత్రివర్గాన్ని విస్తరించనున్నారు. ఈనెల 15వ తేదీలోపే కేబినెట్ విస్తరణచేసి కనీసం 15 మంది మంత్రులను తీసుకోవాలని నిర్ణయించారు. డిప్యూటి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కు కీలకమైన హోంపోర్టుఫోలియో ఇస్తారని అంచనా. ఒబిసి రిజర్వేషన్ల కారణంగా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతున్నాయి. రిజర్వేషన్ల ఖరారయినతర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం ఈకేసు సుప్రీంకోర్టులో నడుస్తోంది. తీర్పు వచ్చినతర్వాత అక్టోబరులో బహుశా ఎన్నికలు జరగవచ్చని అంచనా. ఈలోపు కేబినెట్‌ను విస్తరించేందుకు ఏక్‌నాథ్‌షిండే నిర్ణయించారు. గత జూన్ 30వ తేదీన షిండే ముఖ్యమంత్రిగాను, ఫడ్నవిస్ డిప్యూటి ముఖ్యమంత్రిగాను ప్రమాణస్వీకారంచేసారు. అప్పటినుంచి వీరిద్దరే కేబినెట్‌గా నడుస్తోంది. దీనితో విపక్షాలనుంచి తీవ్రస్థాయి విమర్శలు ఎదురయ్యాయి. ఎన్‌సిపి నేత మాజీ డిప్యూటి సిఎం అజిత్‌పవార్‌నుంచి కూడా విమర్శలు వచ్చాయి. అజిత్‌పవార్‌ప్రభుత్వంలో ఉన్నపుడు కేవలం ఐదుగురు మంత్రులు మాత్రమే మొట్టమొదటి 32రోజులు పనిచేసారని ఫడ్నవిస్ ఈసందర్భంగా గుర్తుచేసారు. 2024 లోక్‌సభ ఎన్నికలనాటికి మహారాష్ట్రలో తన ఉనికిని మరింత పటిష్ఠంచేసుకునేదిశగా బిజెపి నడుస్తోంది. మొత్తం 16 పార్లమెంటరీ నియోజకవర్గాలను గుర్తించి వాటినిసైతం గెలుచుకునేదిశగా అడుగులువేస్తోంది. శివసేన, ఇతర విపక్షనేతలున్న నియోజకవర్గాలపైనే ఈసారి ఫోకస్‌పెడుతోంది.

ఈ 16 నియోజకవర్గాల్లోను కేంద్ర బిజెపి దృష్టిసారించి పార్టీ పనితీరును మరిం తమెరుగుపరుస్తుందని దేవేంద్ర ఫడ్నవిస్ తెలిపారు. ప్రత్యేకించి బారామతి నియోజకవర్గంలో సుప్రియా సూలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

గత ఎన్నికల్లో బిజెపికి గణనీయంగా ఓట్లు వచ్చినందున ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈనియోజకవర్గం ప్రత్యేక పర్యవేక్షణచేస్తున్నారని చెప్పారు. సుప్రియా సూలే ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్‌కుమార్తె. ఈ స్థానం పవార్‌కుటుంబానికి పెట్టనికోటగా కొనసాగుతున్నది.

### ప్రతి పదిలక్షల జనాభాలో

# 75,583 మందికి కరోనా

- ప్రపంచంలో 58.91 కోట్లకు పెరిగిన కరోనా కేసులు
- 64.36 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా,ఆగస్టు7:** ప్రపంచదేశాలను కరోనా మరింత భయపెడుతోంది. చిన్నచిన్నదేశాల్లో మరింతగా కేసులు నమోదవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గత 24 గంటల్లో 4.26 లక్షలకుపైగా కేసులునమోదయ్యాయి. ప్రతి పదిలక్షలకు కరోనా కేసులు 75,583కి పెరిగాయి అలాగే మరణాలు కూడా 826కు చేరుకున్నాయి. ప్రపంచదేశాల్లో ఆదివారం నాటికి 58.91 కోట్లమందికి కరోనాసోకి 64.36 లక్షలమంది చనిపోయారు. మరో 43,825 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 56.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.25కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.72కోట్లమందికి ఇకరోనాసోకి 18.83 లక్షలమంది చనిపోయారు. మరో 9108 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 70.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో చికిత్సలుపొందుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.15 కోట్లమందికి కరోనాసోకి 15.08 లక్షలమంది చని పోయారు. మరో 10,078 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.44 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడు తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.37 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 14,51 లక్షలమంది చనిపోయారు. మరో 12,895 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.46 కోట్లకుపైగా నమోదుకాగా 76.33 లక్షలమంది ఇప్పటికీ ఆసు పత్రుల్లోనే చికిత్సలుపొందుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.26 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 13.18 లక్షలమంది చనిపోయారు. మరో 10,573 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.01కోట్లకుపైగా నమోదుకాగా 11.71 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు.

ఆఫ్రికా దేశాల్లో మొత్తంకరోనా కేసులు 1.25 కోట్లకుపైగా నమోదయ్యాయి. వారిలో 2,57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.72 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. ఇక మిగిలిన 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.16 కోట్లమందికి పైగా కరోనా బాధితులున్నట్లు తేలింది. వారిలో 17,453 మంది చనిపోయారు. రికవరీలు 1.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,36,100 మంది ఇప్పటికీ వెంటిలేటర్‌సాయంతోనే చికిత్సలు పొందుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

### చెల్లెలికి కలలో వచ్చిన నంబరుకు లాటరీ

## అక్క కొనుగోలు చేసిన టికెట్‌కు రూ.20 లక్షలు గెలుపు

**ల్యాండ్(అమెరికా),ఆగస్టు 7:** అమెరికాలోని మేరీల్యాండ్‌లో 68ఏళ్ల వృద్ధురాలికి అనుకోని అదృష్టం దక్కింది. ఆమెసోదరి ఏదో చిత్రమైన నంబర్ ఉన్న బస్సులో ప్రయాణిస్తున్నట్లు చెల్లెలికి కలవచ్చింది. రూ.40 పెట్టి ఆనంబర్‌లాటరీ టికెట్ కొన్న అక్కకు 25 వేల డాలర్ల జాక్‌పాట్ తగిలింది. తన అదృష్టాన్ని పరీక్షించుకుంటూ లాటరీ టికెట్లు కొనుగోలుచేస్తూనే వచ్చింది. ఇటీవలే ఆమె చెల్లెలికి ఒక కల వచ్చింది. అక్క 23815 నంబర్‌ఉన్న బస్సులో ప్రయాణిస్తున్నట్లుగా కలలో కనిపించింది. చెల్లెలు ఆమరునాడు ఆ విషయాన్ని అక్కకు చెప్పడంతో ఆమెకు ఏదో ఆలోచన వచ్చింది. చెల్లెలికి కలలో కనిపించిన నంబర్ లాటరీ నంబర్ అయి ఉండవచ్చని భావించి తన దగ్గరిలోని ఓ లాటరీ ఏజెంట్‌దగ్గరికివెళ్లి 23815 సీరియల్ నంబర్ ఉన్న లాటరీ టికెట్‌ను, మరో రెండు లాటరీ టికెట్లను కొనుగోలుచేసింది. వాటిధర కేవలం రూ.40 మాత్రమే. అంటే అక్కడి కరెన్సీలో 50 సెంట్లు అరడాలర్.

చిత్రమేమిటంటే జులై29న జరిగిన డ్రాలో అదే నంబర్‌కు ఏకంగా 25 వేల డాలర్లు అంటే సుమారు 20 లక్షలు బహుమతి తగిలింది. దీనితో అక్క ఆనందానికి హద్దేలేకుండాపోయింది. మొదటి రెండు టికెట్లను చెక్‌చేసుకున్నా కానీ ఏమీ తేలలేదు. మాసోదరి చెప్పిన నెంబరు ఉన్న మరో టికెట్‌ను చెక్‌చేసుకోగానే ఒక్కసారిగా షాక్ వచ్చినంతపనైంది. కాసేపు నన్నునేనే నమ్మలేకపోయాను. అని సదరుమహిళ పేర్కొంది. ఇటీవలే వర్జీనియా ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి తన కలలో వచ్చిన నంబరు లాటరీ టికెట్‌ను కొనుగోలుచేస్తే ఏకంగా రూ.1.97 కోట్లు బహుమతి లభించింది.

# ఆకాశ ఎయిర్ మొట్టమొదటి విమాన సర్వీసు షురూ!



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ఆకాశ ఎయిర్ కొత్త ఎయిర్‌లైన్స్ తన మొట్టమొదటి విమాన సర్వీసును ప్రారంబించింది. ముంబయి అహ్మదాబాదరూటులో మొదటి విమానం ఆదివారం టేకాఫ్ అయింది. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సహాయ మంత్రి జనరల్ వికెసింగ్‌లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. భారత్‌లోని కొత్త ఆకాశ ఎయిర్ గత శుక్రవారంనుంచే టికెట్ల బుకింగ్ ప్రారంభించింది. మొట్టమొదటి వాణిజ్య విమానాలను అహ్మదాబాద్, బెంగళూరు, ముంబయి, కోచి ప్రాంతాలకు తిప్పాలని నిర్ణయించింది. ప్రాథమిక స్థాయిలో ఆకాశ ఎయిర్‌కు కోడ్ క్యాపిగా ఇచ్చారు. ముంబయి అహ్మదాబాద్‌కు 28 వారం వారం సర్వీసులు నిర్వహించేందుకు నిర్ణయించింది. ఈనలె 13 నుంచి ఎయిర్‌లైన్స్ అదనపు 28 వారాంతపు విమానాలను బెంగళూరు, కోచి మధ్య నడుపుతుంది. ఇప్పటికే టికెట్లు కూడా జారీచేయడం ప్రారంభించింది. ఉన్నతమైన కస్టమర్‌సేవలతో ఆకాశ సిబ్బంది తమ కస్టమర్ల సేవలకు పునరంకితులవుతున్నారని, ఆకాశ ఎయిర్‌లోప్రయాణం కొత్త అనుభూతినిస్తుందని సిఇఒ వినయ్‌దూబే వెల్లడించారు. భారత్‌లో స్టాక్ గురు రాకేష్ ఝున్‌ఝున్‌వాలా ఆధ్వర్యంలోని ఎయిర్‌లైన్స్ ఎయిర్ ఆపరేటర్ సర్టిఫికేట్‌ఖు కూడా సాధించింది. డిజిసిఎ అనుమతులుఇచ్చింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 18,738, మృతులు 40

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,41,45,732

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 18,738 కేసులు నమోద య్యాయి. 40 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,41, 45,732కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4, 34,84,110మంది కోలుకోగా 1,34, 933మంది దేశంలోని వివిధ ఆసు పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,689కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.50 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,57,920కి చేరగా,78,97,907మంది వరకు కోలు కున్నారు. 1,48,138మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,28,697కి చేరింది. అందులో 66,47,037మంది కోలు కున్నారు. 70,557మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,18,250కి చేరింది. అందులో 39, 66,739మంది కోలుకున్నారు. 40, 156మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,51,641కి చేరింది.అందులో 35,03,347మంది కోలుకున్నారు. 38,033మంది మర ణించారు.

# కెనడాలో అందుబాటులో భారీ ఎత్తున ఉద్యోగాలు

## ఖాళీలు 10 లక్షల పైనే, వెల్లడించిన లేబర్ ఫోర్స్ సర్వే

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** కెనడాలో భారీ ఎత్తున ఉద్యోగాలు అందుబాటులో ఉన్నట్లు ఆ దేశ లేబర్ ఫోర్స్ సర్వే వివరాలు వెల్లడిస్తున్నాయి. 2022 మేతో పోలిస్తే మరో 3 లక్షల ఖాళీలు పెరిగి మొత్తం 10 లక్షలను దాటేశాయి. చాలా పరిశ్రమల్లో కార్మికుల కొరత తీవ్రంగా ఉన్నట్లు సర్వే పేర్కొంది. దీనికి తోడు కెనడాలో ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వారిలో చాలా మంది రిటైర్మెంట్ వయసుకు దగ్గరపడటంతో విదేశీ కార్మికులకు డిమాండ్ పెరుగుతోంది. ఈ యేడాది కెనడా అత్యధికంగా 4.3 లక్షల మంది పౌరసత్వం ఇచ్చే అవకాశం ఉంది. ఈ లక్ష్యం 2024 నాటికి 4.5 లక్షలకు చేరవచ్చని అంచనా. ఈ పరిస్థితుల్లో ఉద్యోగావకాశాలు కూడా ఎక్కువగా ఉండటం వలసదారులను ఆకర్షిస్తోంది. వృత్తి నిపుణులు, సైంటిఫిక్, టెక్నికల్ సేవలు అందించేవారు, రవాణా, గోదాములు, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, వినోదరంగం, రియల్ ఎస్టేట్ రంగంలో అత్యధిక ఖాళీలు ఉన్నాయి. వీటితో పాటు నిర్మాణ రంగంలో కూడా 89,900 ఖాళీలు ఉన్నాయి. విద్యారంగంలో 9,700 ఖాళీలు ఏర్పడ్డాయి. ఇక ఆహార సేవల రంగంలో ఖాళీలు ఫిబ్రవరి నుంచి 10 శాతం పెరిగాయి. రానున్న పదేళ్లలో దాదాపు 90 లక్షల మంది రిటైర్మెంట్‌కు దగ్గర కానున్నారు. వాస్తవానికి కెనడాలో చాలా చిన్న వయసులోనే రిటైర్మెంట్లు తీసుకొంటారు. ప్రతి రిటైర్మెంట్‌లో మూడు ముందుగానే తీసుకునేవే ఉంటాయి.

# గాజాపై కొనసాగుతున్న దాడులు మృతుల్లో ఆరుగురు చిన్నారులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** గాజాపట్టీపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ గ్రూప్‌కు చెందిన మిలిటెంట్ నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నాయి. దీంతో ఇక్కడ మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు మొత్తం 28 మంది మరణించినట్లు సమాచారం. వీటిల్లో పిఐజె నాయకులు ఖలీద్ మన్సూర్, తైసీర్ జబారీ ఉన్నారు. మరో ఆరుగురు చిన్నారులు కూడా ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. 400కు పైగా రాకెట్లు, మోర్టార్ షెల్స్‌ను ఇజ్రాయెల్‌పైకి గాజా నుంచి ప్రయోగించారు. పిఐజె నుంచి తీవ్ర ముప్పు పొంచి ఉండటంతో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు. 2021 మే నెల తర్వాత ఇజ్రాయెల్, గాజా మధ్య చోటు చేసుకున్న అత్యంత హింసాత్మక ఘటనలు ఇవే. నాడు జరిగిన హింసలో 200 మంది పాలస్తీనా వాసులు, 12 మందికిపైగా ఇజ్రాయెల్ వాసులు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ దళాలు బ్రేకింగ్‌డాన్ పేరిట ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఇది సుమారు వారం రోజులకు పైగా కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు.

# సిఎస్ఐఆర్‌కు మొదటి మహిళా డైరెక్టర్ జనరల్



## నల్లతంబి కలైశెల్వి బాధ్యతలు స్వీకారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** భారతశాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనాసంస్థ (సిఎస్ఐ ఆర్)కు మొట్టమొదటిసారిగా ఒక మహిళ డైరెక్టర్ జనరల్‌గా నియమితు లయ్యారు. దేశంలో సిఎస్ఐఆర్‌కు అనుబంధంగా పనిచేస్తునన 38 పరిశోధనాసంస్థలను కూడా ఆమె పరిధిలోనే పర్యవేక్షిస్తారు. నల్లతంబి కలైశెల్వి శనివారం సిఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్‌గా నియమితులయినట్లు కేంద్రం ప్రకటించింది. లిథియం ఇయాన్ బ్యాటరీల్లో ఆమె చేసిన కృషికి ఆమెకు విశేష గుర్తింపు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం సిఎస్ఐఆర్ సెంట్రల్ ఎలక్ట్రోకెమికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆమె డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ సంస్థ తమిళ నాడులోని కరైకుడిలో ఉంది. ఏప్రిల్‌లో పదవీవిరమణచేసిన శేఖర్ మండే స్థానంలో ఆమె ఇపుడు డైరెక్టర్ జనరల్‌గా వచ్చారు. ఈమధ్యకాలంలో బయోటెక్నాలజీ విభాగం కార్యదర్శి రాజేష్ గోఖలే అదనపు బాధ్యతలు నిర్వహించారు. కలైసెల్వి శాస్త్రపారిశ్రామిక పరిశోధనా శాఖకు కార్యదర్శిగా కూడా పనిచేసారు. బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి ఆమె రెండేళ్ల పాటు ఈ పోస్టులో కొనసాగుతారు. లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆమె డైరెక్టర్‌జనరల్‌గా ఉంటారని వ్యక్తిత్వ వికాస మంత్రిత్వ శాఖ ప్రకటించింది. తమిళనాడు మొదటి మహిళా డైరెక్టర్‌గా పనిచేసారు.

### ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్ ఎన్నిక ధృవీకరణ పత్రం జారీ

# 14వ ఉపరాష్ట్రపతిగా 11న ధన్‌ఖడ్ ప్రమాణం

**న్యూఢిల్లీ,ఆగస్టు 7:** భారత ఎన్నికల సంఘం ఆదివారం ఎన్‌డిఎ అభ్యర్థి జగదీప్ ధంకర్ దేశ 14వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైనట్లు వెల్లడించింది. ఈమేరకు ఒక అధికారిక ధృవపత్రం కూడా జారీచేసింది. ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎలక్షన్ కమిషనర్ అనూప్‌చంద్ర పాండేలు ఈ సర్టిఫికేట్‌పై సంతకంచేసారు. అధికారిక కాపీని కేంద్ర హోంశాఖ కార్యదర్శికి సీనియర్ డిప్యూటి ఎన్నికల కమిషనర్ ధర్మేంద్ర శర్మ, నరేంద్ర ఎన్ బుటోలియా సీనియర్ ప్రిన్సిపల్‌కార్యదర్శులు అందచేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. 11వ తేదీ ధంకర్ ఉపరాష్ట్రపతిగా ప్రమాణంచేస్తారు. ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు పదవీకాలం ఈనెల పదవ తేదీతో ముగుస్తున్న సంగతి తెలిసిందే.కాగా పార్లమెంటు వర్షాకాల సమావేశాలుమొత్తం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలపైనే ఎక్కువ నడిచాయి. అలాగే రికార్డుసంఖ్యలో సభ్యులు కూడా సస్పెన్షన్‌కు గురయ్యారు. సభలో ప్లకార్డులుప్రదర్శించడం, నిరసన నినాదాలుచేయడం, సభలోప్రవేశపెట్టిన ప్రతులను చించి ఎగురవేయడం, అన్‌పార్లమెంటరీ పదాలు వినియోగించడం వంటి వాటితో సభా కార్యకలాపాలకు పూర్తిగా అంతరాయం జరిగింది. అధికారపక్ష సభ్యులకు విపక్ష సభ్యులకుమధ్య పెద్ద ఎత్తున వాదప్రతివాదాలుచోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈనెల 18వ తేదీవరకూ సమావేశాలుజరుగుతున్నందున కొత్త ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్ తనదైన శైలితో సభను నడిపించగలరన్న నమ్మకం అధికార బిజెపి సభ్యుల్లో ఉంది. చట్టసభల వ్యవహారాల్లో పూర్తి అవగాహన,పరిజ్ఞానం ఉన్న నిపుణుడు కావడంతో ధంకర్ రాజ్యసభను పటిష్ఠంగా ముందుకు తీసుకెళ్లగలరని ప్రధానిమోడీ కూడా ఆయన అభినందన సందేశంలో పేర్కొన్నారు.





# రష్యాదాడిలో ఉక్రెయిన్‌లోని అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రం ధ్వంసం

## ఐరోపా ఖండంలోనే అతిపెద్ద ప్లాంటు

**న్యూఢిల్లీ, ఆగస్టు7:** తమ దేశానికి చెందిన జపరోషియా అణు విద్యుత్తు కేంద్రం రష్యా దాడుల్లో తీవ్రంగా దెబ్బతిందని ఉక్రెయిన్ పేర్కొంది. దక్షిణ ఉక్రెయిన్‌లో ఉన్న ఈ ప్లాంట్ ఐరోపా ఖండంలోనే అతిపెద్ద అణు విద్యుత్తు కేంద్రాల్లో ఒకటి. దాడుల్లో ఈ ప్లాంట్ తీవ్రంగా దెబ్బతిన్నది. దీనిలోని నైట్రోజన్, ఆక్సిజన్ ప్లాంట్లు, ఓ సహాయక భవనం తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది. ఈ ఘటనపై కీవ్, మాస్కో పరస్పరం నిందారోపణలు చేసుకుంటున్నాయి. ఈ దాడుల్లో ఒక పవర్ కేబుల్ దెబ్బతినడంతో ఓ రియాక్టర్‌ను మూసివేయాల్సి వచ్చింది. అయినప్పటికీ హైడ్రోజన్, రేడియోధార్మిక పదార్థాలు లీకయ్యే ముప్పు పొంచి ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కాల్పులు జరుగుతుండటంతో ఈ ప్లాంట్‌ను సురక్షితంగా నిర్వహించడం కత్తిమీద సాములా మారింది. ఉక్రెయిన్‌పై యుద్ధం మొదలుపెట్టగానే జపరోషియా ప్లాంట్‌ను రష్యా దళాలు ఆక్రమించాయి. ఆ తర్వాత రష్యా దళాలు అక్కడ భారీ ఆయుధాలను భద్రపరచాయని ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలను రష్యా ఖండించింది. ఉక్రెయిన్ దళాలే ప్లాంట్లపై దాడులు చేస్తున్నాయని చెబుతోంది. మరోవైపు జపరోషియా ప్లాంట్ వద్ద రష్యా సైనిక కార్యకలాపాలు చేపట్టడాన్ని ఐరోపా సమాఖ్య తీవ్రంగా ఖండించింది. ఈ విషయాన్ని సమాఖ్య దౌత్యవేత్త జోసఫ్ బొరెల్ ట్విటర్‌లో పేర్కొన్నారు. అణు భద్రతను రష్యా బాధ్యతారాహిత్యంతో ఉల్లంఘించిందని పేర్కొన్నారు. ఐఎఇఎ తమ సిబ్బందిని పంపి పరిస్థితిని అంచనావేసేందుకు గత కొన్ని వారాల నుంచి తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

### ఫైర్‌సిబ్బంది ఇంట్లోనే అగ్నిప్రమాదం

## 10 మంది కుటుంబ సభ్యులు సజీవ దహనం

**పెన్సిల్వేనియా(అమెరికా),ఆగస్టు 7:** విషాదాలు ఎటునుంచి ఎటు కమ్ముకొస్తాయో చెప్పలేని పరిస్థితి నెలకొంటుంది. ఉన్నట్లుండి మనుషులను చుట్టేస్తాయి. వాటినుంచి తేరు కోవడం కూడా చాలా కష్టంగానే ఉంటుంది. అమెరికాలోని పెన్సిల్వేనియాలో జరిగిన ఈఘటన గుండెలు పిండేస్తోంది. హృదయాలను బరువెక్కించింది. నెస్కోపెక్‌లో ఓ తెల్లవారు ఝామున ఒక ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించినట్లు అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ వచ్చింది. ఫోన్ రిసీవ్‌చేసుకున్న ఉద్యోగి వారు చెప్పిన అడ్రస్‌ప్రకారం అది తమ సంబంధీకులు ఉండే పొరుగిల్లే అని నిర్ధారించుకుని వెంటనే సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి వెళ్లాడు. అక్కడికి వెళ్లిచూడగానే ఆయన గుండె ఆగిపోయినంత పనైంది. ప్రమాదం జరిగిన ఇల్లు తన కుటుంబ సభ్యులు, బంధువులు ఉండే ఇల్లేనని గుర్తించాడు. ఏంచేయాలో పాలుపోక కన్నీళ్లు పొంగిపొర్లాయి. హరోల్డ్ బెకర్ వలంటీర్ ఫైర్‌కంపెనీ ఉద్యోగి తన ఇంట్లోజరిగిన ఘోర ఘటనపై కన్నీటి పర్యంతం అయ్యాడు. ఆయన కుటుంబ సభ్యులతో సహా మొత్తం 10 మంది ప్రాణాలు కోల్పోయాడు. వారిలో 5,6,7 ఏళ్ల వయసున్న చిన్నారులతోపాటు 79 ఏళ్ల వయసున్న వారు కూడా ఉన్నారు.

# మణిపూర్‌లో ఐదురోజులపాటు ఇంటర్నెట్‌సేవలు నిలిపివేత

**గువాహతి, ఆగస్టు 7:** మణిపూర్‌లో తలెత్తినశాంతిభద్రతల సమస్యలతో అక్కడి ప్రభుత్వం ఇంటర్నెట్‌సేవలను ఐదురోజులపాటు నిలిపివేసింది. ఆదివారం ఉదయం నుంచి రాష్ట్రం మొత్తం ఇంటర్నెట్‌సేవలునిలిచిపోయాయి. రాష్ట్ర హోంశాఖ ఇందుకు సంబంధించి ప్రకటన జారీచేస్తూ చట్టవ్యతిరేకశక్తులు కొన్ని మతపరమైన విద్వేషాలను రెచ్చగొడుతూ విద్వేషపూరిత ప్రసంగాలను సోషల్‌మీడియాలోపోస్టుచేస్తుండటంపై ఇంటర్నెట్‌సేవలు నిలిపివేసారు. అలాగే బిష్ణుపూర్‌లో సిఆర్‌పిసికింద సెక్షన్ 144ను అమలుచేస్తున్నారు. చురచంద్‌పూర్‌జిల్లాలోకూడా రెండునెలలపాటు 144వ సెక్షన్ అమలుచేస్తున్నట్లు తెలిపారు. అల్లరిమూకలు రెండు వేరువేరు సంఘటనలో రెండు వాహనాలను దగ్ధంచేసారు. ఆల్‌ట్రైబల్ స్టూడెంట్స్ యూనియన్ మణిపూర్ (ఆట్సు మ్) ఆధ్వర్యంలో నిరవధిక ఆర్థిక స్తంభనకు పిలుపునిచ్చింది. జాతీయ రహదారులపై కొండ ప్రాంతజిల్లాల్లో ఈచర్యలుచేపట్టింది. మణిపూర్ కొండప్రాంత జిల్లామండలి ఆరవ, ఏడవ సవరణబిల్లులను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అసెంబ్లీ ప్రతిపాదించిన ఈ మండళ్ల సవరణబిల్లుకు తీవ్రనిరసన వ్యక్తంచేస్తో పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగింది. ఆట్సు మ్ సంఘం సుదీర్ఘకాలంగా మణిపూర్ కొండప్రాంతాల స్వయంప్రతిపత్తి జిల్లా మండలి సవరణ బిల్లు 2021ను ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేస్తోంది. దీనివల్ల



కొండప్రాంతాలకు ఆర్థిక, పరిపాలనాపరంగా స్వయంప్రతిపత్తి లభిస్తుందనివాదిస్తోంది. అయితేప్రస్తుతంప్రభుత్వంప్రవేశపెట్టిన బిల్లులు గిరిజనుల ఆకాంక్షలను నెరవేర్చలేవని ఆట్సు మ్ వాదిస్తోంది. ఇంఫాల్‌లోయలోకి నిత్యావసరాల సరఫరాను కూడా నిలిపివేసారు. ఈ లోయచుట్టూ గిరిజన జనాభాయే ఎక్కువ మంది ఉంటారు. ఈ విద్యార్థి సంఘానికి సంబంధించి ఐదుగురిని పోలీసులు అరెస్టులుచేసారు. ప్రస్తుతం వారు జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్నారు. తమ డిమాండ్‌నెరవేర్చేంతవరకూ తాము జాతీయ రహదారులను స్తంభింపచేస్తామని ఆట్సు మ్ చెపుతోంది. గిరిజనులపట్ల ప్రభుత్వం సవతిప్రేమ చూపిస్తోందని వారు వాదిస్తున్నారు. మణిపూర్‌లో సుదీర్ఘకాలంగా కొండప్రాంతాలు, మణిపూర్ లోయప్రాంతాలమధ్య విభజన కొనసాగుతోంది. కాంగ్రెస్ హయాలో అనేక పర్యాయాలు రహదారుల స్తంభన, ఆర్థిక స్తంభనలకు దారితీసింది. వీటినుంచే 2011లో యునైటెడ్ నాగా కౌన్సిల్ ఉద్భవించింది. ఆరోజుల్లోనే వందరోజులపాటునిరసన కొనసాగించారు. 2017లో మణిపూర్ ఎన్నికల తర్వాత బిజెపి ఓటర్లలోకి వచ్చింది. ఎలాంటి ప్రతిష్ఠంభన లేకుండా చూస్తామని హామీలిచ్చింది. పార్టీ అధికారంలోకి రాగానే వీటిని తొలగిస్తామని చెప్పింది. మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి ఎన్‌బీరేన్‌సింగ్ కొండప్రాంతాలకువెళ్లండి అన్న కార్యాచరణప్రారంభించారు. గిరిజనప్రాంతాలు, లోయలోని ఇతర ప్రాంతాలమధ్య ఉన్న వ్యత్యాసాలను తగ్గించేందుకు గోటు హిల్స్ నినాదం ఇచ్చారు.

# ఎంపి మాధవ్.. న్యూడ్‌లో మహిళ నేను కాదు


గాండ్లపెంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న అనితారెడ్డి

**- తనపై సోషల్ మీడియాలో దుమారం రేపిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**- గాండ్లపెంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనితారెడ్డి**

**కదిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త:** హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌కు సంబంధించి న్యూడ్ వీడియోలో ఉన్న మహిళ తాను కాదని, తన ఫోటోలు మార్ఫింగ్ చేశారంటూ ఆదివారం గాండ్లపెంట పోలీస్‌స్టేషన్ ఎం.అనితారెడ్డి అనే వివాహిత ఫిర్యాదు ఎస్ఐ మల్లికార్జునరెడ్డికి ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు సదరు ఫిర్యాదు చేసిన అనితారెడ్డి తన ఫోటోలు మార్ఫింగ్ చేసి టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు తనపై దుమారం రేపి దుష్ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా ఎంపి మాధవ్ న్యూడ్ వీడియోలను మాలతిరెడ్డి అనే మహిళ ట్విట్టర్ ద్వారా ట్యాగ్ చేసి చందు, వేణు, రమణ, నవీన్‌కుమార్ అనే వ్యక్తులు అందరికీ షేర్ చేసి తన వ్యక్తిగత ప్రతిష్టలకు భంగంకలిగించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ వెల్లడించారు. గత మూడు రోజుల క్రితం మారుతిరెడ్డి ట్వి ట్టర్ నుంచి, కరీ ముల్లా అనే వ్యక్తి ట్విట్టర్ ఖాతా నుంచి సంబంధిత వీడియోలను ట్యాగ్ చేసి రాష్ట్ర, దేశ వ్యాప్తంగా సోషియల్ మీడియాల వేదికగా పంపడం జరిగిందన్నారు. తనపై అనవసరమైన నింధలు వేయడంతోపాటు హిందూపురం పార్లమెంట్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపిపై బురద జల్లేందుకు, ఆయనను అప్రతిష్టపాలు చేసేందుకు మీరంతా పన్నాగం పన్ని తనను పావుగా వాడుకుని బలి పశువును చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తొలుత డిఎస్పీ వద్దకు వెళ్లగా ఆమె మీ సొంత గ్రామంలోకి వెళ్లి ఫిర్యాదు చేయమనిచెప్పగా గాండ్ల పెంటకు వచ్చి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

కాగా తాను అధికార పార్టీ వైసిపి చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులను తన సొంత ట్విట్టర్, ఫేస్‌బుక్ ద్వారా సోషల్ మీడియాలో పంపుతూ తాను ప్రభుత్వపథకాలను ప్రజలకు వివరించడంలో భాగంగా సొంత ట్విట్టర్‌లో పనిచేసుకుంటూ వెళ్తున్నానన్నారు. కాగా తనపై కక్ష కట్టిన ఈ నలుగురుముద్దాయిలను వెంటనే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.

అనితారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. కాగా ఈమె స్వగ్రామం కొత్తచెరువు మండలమని అయితే ఆమె వివాహం చేసుకుంది గాండ్ల పెంట అయినందున ఇక్కడకు వచ్చి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# వాగులో కొట్టుకుపోయిన కారు - ఒకరు మృతి

**నంద్యాల, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో ఒక కారు కొట్టుకుపోవడంతో ఒకరు మృతిచెందిన సంఘటన నంద్యాల జిల్లా పాణ్యం మండలం గగ్గటూరు ప్రాంతంలో జరిగింది. కుందూనదికి ఉధృతంగా వరదనీరు రావడంతో ప్రవాహానికి కారు కొట్టుకుపోయింది. సుదూర ప్రాంతానికి పోయిన కారును తాడుతో లాగే ప్రయత్నం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్నూలుకు చెందిన నలుగురు స్నేహితులు స్టాఫ్‌వేరు ఇంజనీర్ కావడం విశేషం. ఒక కారుతో కొత్తూరు సుబ్రమణ్యేశ్వేస్వామి దర్శనానికి బయలుదేరారు. గోస్పాడు మండలం రాయపాడు నుంచి గగ్గటూరు గ్రామానికి మార్గమధ్యలో ఉన్న బ్రిడ్జివద్దకు చేరుకోగా ఆ సమయంలో కుందూనది బ్రిడ్జిపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. కారులో నలుగురు వాగు దాటేందుకు ప్రయత్నించగా నీటి ప్రవాహానికి కారు కొట్టుకుపోయింది. భారీవర్షపునీరు అధిక వర్షాలు కురియడంతో ఉధృత ప్రవాహాన్ని గమ నించ కుండా వెల్లడంతో కారు అదుపు తప్పి వాగులో కొట్టుకు పోయింది. గమనించిన స్థానికులు వారిని కాపాడే ప్రయత్నం చేసి ముగ్గురిని ప్రాణాలతో రక్షించారు. దినేష్ అనే వ్యక్తిమృతి చెందారు. మృతుడు కర్నూలుకు చెందిన వ్యక్తిగా పోలీ సులు తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


కారును తాడుతో బయటకు తీస్తున్న గ్రామస్తులు

**ఊర చెరువులు, పాలేటిలో శిక్షణ..**

# జాతీయస్థాయిలో స్విమ్మింగ్ పోటీల్లో విజయదుందుభి



జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో 29 పతకాలు సాధించిన మధిర స్విమ్మర్స్ అసోసియేషన్

**- 8 స్వర్ణం 9 రజితం 12 కాంస్య పతకాలు గెలిచిన మధిర స్విమ్మర్లు**

**-10 స్వర్ణం 4 రజితం 2 కాంస్యం పతకాలు డ్రీమర్స్ కైవసం**

**జగ్గయ్యపేట, ఆగస్టు7, ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాల స్విమ్మర్లు ఫస్ట్ స్పోర్ట్ ్స ఎంగేజెస్ వారు హైదరాబాద్ విజయనగర్ కాలనీలోని జిహెచ్ఎంసి స్విమ్మింగ్‌పూల్‌లో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్-2022 పోటీల్లో విజయదుందుభి మ్రోగించారు. తెలంగాణాలోని ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని స్విమ్మర్స్ ఊర చెర్వులో శిక్షణ, సాధన చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు పాలేటిలో నిత్యశిక్షణ, సాధన కొనసాగిస్తున్నారు. స్విమ్మింగ్‌పూల్స్ సదుపాయానికి నోచుకోకపోయినా ప్రకృతి సిద్ధమైన జలాశయాల్లో వీరు చేసిన సాధనకు విజయలక్ష్మి వరించింది. రెండు అసోసియేషన్ల సభ్యులు సోదరభావంతో శిక్షణలు పొంది మారుమూల ప్రాంతాల నుండి కూడా జాతీయ స్థాయిలో సత్తా చాటే ప్రతిభ తమ సొంతం అంటూ నిరూపించారు. మధిర స్విమ్మర్లు 31 మంది బ్రెస్ట్‌స్ట్రోక్, బ్యాక్ స్ట్రోక్, బటర్‌ఫ్లై, ఫ్రీస్టైల్ విభాగాల్లో పోటీపడి 8 స్వర్ణం 9 రజిత రజితం 12 కాంశ్యం పతకాలు సాధించి మరోకసారి రికార్డు సృష్టించారు. జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు ఎనిమిది మంది స్విమర్లు పాల్గొని 10 స్వర్ణపతకాలు, 4 రజిత పతకాలు, 2 కాంశ్య పతకాలు గెలుచుకుని ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, డ్రీమర్స్ అసోసియేషన్ కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు, అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, పోలీస్ స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ మోటపోతుల కిషోర్‌బాబుల ప్రోత్సాహం రెండు టీమ్‌లకు తోడ్పాటు కావటంతో పతకాల పంట పండించారు.

**మధిర స్విమ్మర్స్ విజేతలు:** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రేగళ్ళ ఝాన్సీ 3 స్వర్ణాలు, తెల్ల గౌతమి 1 స్వర్ణం, 2 రజితాలు, ఈర్ల శ్రీశైలం 1 స్వర్ణం, 1 రజితం, 1 కాంశ్యం, చుక్కా రాంబాబు 1 స్వర్ణం, 1 రజితం, 1 కాంశ్యం, ఆదురి అబ్రహం 1 స్వర్ణం, 1 రజితం, భూక్యా హనుమా 1 స్వర్ణం, ఆవుల సంతోష్‌కుమార్ 1 రజితం, 2 కాంశ్యం, మేకల ఉపే ంద్ర 1 రజితం, 2 కాంశ్యం, దారా సుధాకర్ 1 రజితం, 2 కాంశ్యం, చలువాది రాజశేఖర్ 1 రజితం, బొడ్డుపల్లి ప్రియాంషు 2 కాంశ్యం, వట్టే సైదులు 1 కాంశ్యం, ఆవుల శాన్వి 1 కాంశ్యం, షేక్ గౌస్‌అహ్మద్ 1 కాంశ్యం సాధించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు, జింకల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మైనీడి పూర్ణచంద్రరావు, ప్రచార కార్యదర్శి లింగంపల్లి అప్పారావు, కార్యవర్గ సభ్యులు షేక్ జాని, కె ఆదాము, సబ్యులు బి సాంబిరెడ్డి, యు భాస్కరరావు, అబ్దుల్ హనీఫ్, ఎల్‌వి రెడ్డి, సముద్రాల ఉపేంద్ర, నందిగామ పురుషోత్తం, ఇరుకుళ్ళ సురేష్, మార్త శ్రీనివాసరావు, జి రమేష్ తదితరులు విజేతలను అభినందించారు.

**డ్రీమర్స్ స్విమ్మర్స్ విజేతలు:** జగ్గయ్యపేట డ్రీమర్స్ కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు తెలిపిన వివరాల ప్రకారం విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. పొట్టాబత్తిన లక్ష్మి 3 స్వర్ణం, పరిణం రమాదేవి 3 స్వర్ణం, పొట్టాబత్తిన పాండురంగారావు 1 రజితం, చిట్యాల మోహనరావు 2 స్వర్ణం, 1 రజితం, షేక్ సలీం 2 స్వర్ణం, 1 రజితం, రాయల సత్యనారాయణ 1 స్వర్ణం, 2 కాంశ్య పతకాలు సాధించారు. విజేతలను కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, పోలీస్ స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ మోటపోతుల కిషోర్‌బాబు, డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్ యలదండి శ్రీనివాసరావు, కార్యదర్శి కలాలి నరేష్, ప్రతినిధులు గడిపర్తి రామకృష్ణ, కళ్యాణ్, పలువురు పురప్రముఖులు అభినందించారు.

# బిజెపి, టిడిపి జోడితోనే రాష్ట్రంలో అధికారం

- కార్యకర్తలు,నాయకులు సమాలోచనలు
- చంద్రబాబు ఢిల్లీ పర్యటనతో ఎపిలో భిన్నాభిప్రాయాలు

**సచివాలయం, ఆగస్టు 7, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ,తెలుగుదేశం పార్టీ జోడితోనే ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమికి అధికారం దక్కటం ఖాయమని ఏపిలో నాయకులు,కార్యకర్తలతో పాటు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే దీనికి బలం చేకూరుస్తూ చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో దేశ ప్రధాన నరేంద్రమోడీ తోపాటు ,రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవటం వారి ద్వారా చంద్రబాబు సీనియారిటి విషయాలు వారు ప్రస్థావించడంపై ఏపి ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించి 1999లో, 2014లో సైతం భాజపా,టిడిపితోనే ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టటంతోపాటు 3వంతుల మంది ఏపిలో ఎంపిలను పార్లమెంట్‌కు వెళ్ళటం ఈ రెండు పర్యాయాలు తెలుగుదేశం పార్టీ ఎంపిలకు మంత్రుల పదవులు దక్కటం రాష్ట్ర రాజకీయాల్లో తెలిసిన విషయమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైతం భాజపాతో పొత్తు లేకుండా ఎన్నికలకు వెళ్ళిన ప్రతిసారి కూడా టిడిపి అధికారం దక్కించుకోలేక పోయిందనే నానుడి ప్రజల్లో వ్యక్తమవుతుంది. 2014తర్వాత సీనియర్ టిడిపి నాయకుడిగా ప్రతిపక్ష నాయకుడిగా కాం గ్రెస్‌తో కొంత సాన్నిహిత్యంగా ఉంటున ్న చంద్రబాబు నాయుడు ఏ విషయంలోను రాణించలేకపోయారు.దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ కూడా ఏడాది,ఏడాదికి రాజకీయాల్లో దిగజారిపోతూ అధికారాన్ని ఒకొ ్కక్క రాష్ట్రంలో కోల్పోతూ బలహీన పడుతూనే ఉంది.దీంతో ఇటీవల జరిగిన రాష్ట్ర పతి ఎన్నికల్లో ముందుగా టిడిపి అధ్యక్షుడు కాంగ్రెస్ కూటమికి మద్దతు పలికినా ఎన్నికల నాటికి భాజపా బలపర్చిన అభ్యర్థి ద్రౌపది ముర్ముకు మద్దతు పలికి ఆయన రాజకీయ సీనియారిటిని మరోసారి దేశప్రజలకు తెలియజేశారు.మరి ముఖ్యంగా ఢిల్లీ పర్యటనలో భాగంగా దేశప్రధాని,రాష్ట్రపతి,పలువురు కేంద్ర మంత్రులను కలవటంతో రాష్ట్ర రాజకీయాల్లో కీలకమార్పులకు శ్రీకారం చుట్టనున్నారనేది యదార్ధం

# రాష్ట్రం మీదుగా తిరిగే షాలిమార్ - చెన్నై షాలిమార్ రైళ్ల పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా కలకత్తా షాలిమార్-చెన్నై సెంట్రల్-కలకత్తా షాలిమార్‌ల మధ్య వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 9 నుంచి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కలకత్తా షాలిమార్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లే నెంబర్ 22825 వీక్లీ సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 9 నుంచి ప్రతి మంగళవారం మధ్యాహ్నం 12:10 గంటలకు కలకత్తా షాలిమార్ నుంచి బయల్దేరి కలకత్తా శాంత్రగచ్చి 12:22/24, ఖరగ్‌పూర్ 2:00/05, జళేశ్వర్ 3:01/02, బళాసోర్ 3:38/40, భద్రక్ సాయంత్రం 4:35/37, జాజ్పూర్ కియోంజార్ 5:11/13, కటక్ 6:15/20, భువనేశ్వర్ 7:00/05, ఖుర్దారోడ్ 7:30/45, బరంపురం రాత్రి 9:25/30, పలస 10:53/55, విజయనగరం అర్థరాత్రి 12:45/50, విశాఖపట్నం 1:50/02:10, సామర్లకోట తెల్లవారు జామున 04:19/20, రాజమండ్రి 04:55/57, ఏలూరు ఉదయం 6:09/10, విజయవాడ 07:45/8:05, ఒంగోలు 9:59/10:00, నెల్లూరు 11:34/35, గూడూరు మధ్యాహ్నం 12:48/50, నాయుడుపేట 1:13/15, సూళ్లూరుపేట 1:39/40, చెన్నై సెంట్రల్‌కు బుధవారం మధ్యాహ్నం 3:34 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై సెంట్రల్ నుంచి కలకత్తా షాలిమార్ వెళ్లే నెంబర్ 22826 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 10 నుంచి ప్రతి బుధవారం సాయంత్రం 4:25 గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయల్దేరి సూళ్లూరు పేట 5:38/40, నాయుడుపేట 6:03/05, గూడూరు 6:58/7:00, నెల్లూరు 7:24/25,

ఒంగోలు రాత్రి 8:49/50, విజయవాడ 11:30/40, ఏలూరు అర్ధరాత్రి 12:24/25, రాజమండ్రి 01:56/58, సామర్లకోట్ల 2:41/42, విశాఖపట్నం ఉదయం 6:15/35, విజయనగరం 7:35/40, పలాస 9:48/50, బరంపురం 10:55/11:00, ఖుర్దారోడ్ మధ్యాహ్నం 1:15/35, భువనేశ్వర్ 2:03/08,

కటక్ 2:33/38, జాజ్పూర్ కియోంజర్ 3:37/38, భద్రక్‌సాయంత్రం 4:38/40, బళాసోర్ 5:25/27, జళేశ్వర్ 6:02/03, ఖరగ్‌పూర్ 7:20/25, కలకత్తా శాంత్రగచ్చి రాత్రి 9:04/06, కలకత్తా షాలిమార్‌కు గురువారం రాత్రి 9:30 గంటలకు చేరుకుంటుంది.

# చంద్రబాబు దృష్టంతా సొంత లాభంపైనే

**చంద్రబాబుకు హస్తినే కాదు, అమరావతి దూరమే**

**వైఎస్సార్‌సిపి పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి**

**విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త:** దేశ రాజధాని న్యూఢిల్లీ ఎప్పుడో పాతికేళ్ళ క్రితం చక్రం తిప్పాను' అని ఇప్పటికీ మధురస్మృతిగా చెప్పుకునే తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడుకు ఎట్టకేలకు హస్తినలో గడిపే అవకాశం వచ్చిందని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటనపై ఆదివారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. భారత స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవాలు చంద్రబాబుకి మహద్భాగ్యం కల్పించాయని వ్యాఖ్యానించారు. దీంతో, మళ్లీ పాత వరవడిలోకి వచ్చే ప్రయత్నం చేశారు ఈ మాజీ హైటెక్ సీఎం అని పేర్కొన్నారు. 'మీరు తరచూ ఢిల్లీకి ఎందుకు రావడం లేదు?' అని చంద్రబాబును ప్రధాని నరేంద్ర మోడి అడిగారని టీడీపీ మౌత్ పీస్‌గా ఉపకరించే ఒక తెలుగు దినపత్రిక తెలిపిందని వివరించారు. ప్రధాని మోదీ అడిగినట్లు విభజిత ఆంధ్రప్రదేశ్ 'తొలి ముఖ్యమంత్రి' చంద్రబాబు ఢిల్లీకే కాదు, అమరావతికి రావడం లేదని ఎద్దేవా చేశారు. ఆయనకు ఢిల్లీకి రమ్మని పిలిచేవారు లేరు, అమరావతిలో ఉండాలని అడిగేవారూ లేరన్నారు. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు కాలంలో మాదిరిగా ఉత్తరాది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై కనీసం మాట్లాడే ప్రయత్నం చంద్రబాబు చేయడం లేదని, యూపీ, బీహార్‌ను గతంలో పరిపాలించిన పూర్వపు జనతా పరివార్ పార్టీలు సైతం చంద్రబాబును పట్టించుకోవడం లేదన్నారు. దీనికి కారణం ఈ పార్టీల వైఖరిలో మార్పు కాదు, చంద్రబాబు ఉభ్యపక్షి ధోరణే జాతీయ రాజకీయాల్లో ఆయనను ఏకాకిని చేసిందని వివరించారు. సీఎం పీఠంపై ఉంటే 'అమెరికా అధ్యక్షుడు జోసెఫ్ బైడన్‌తో సైతం మాట్లాడడానికి ప్రయత్నించే బాబు రాజకీయంగా నేడు ఒంటరి అయ్యాడని' ఎద్దేవా చేశారు. 1998న2004 మధ్య కేంద్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించానని చెప్పుకోవడం ఆయనకు అనవాయితీగా మారడమే కాదు, మళ్లీ 'అలాంటి రోజులు ఎప్పుడొస్తాయా?' అని ఆయన ఎదురుచూస్తున్నట్టు కనిపిస్తోందన్నారు.



# తెలుగు రాష్ట్రాల నేతలను టార్గెట్ చేసిన ఇడి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన క్యాసినో వ్యవహారం మరో మలుపు తిరిగింది. ఇప్పటి వరకు ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన వ్యాపారులు చీకోటి ప్రవీణ్, దాసరి మాధవరెడ్డి, ట్రావెల్ ఏజెంట్ సంపత్ సహా వారి అనుచరులు మరో ఐదుగురిని విచారించిన ఈడీ తాజాగా క్యాసినోలలో వీరి తో కలిసి పాల్గొన్న రాజకీయ నాయకులను టార్గెట్ చేసినట్లుగా తెలుస్తోంది. ప్రవీణ్, మాధవరెడ్డిలతో కలిసి శ్రీలంక, నేపాల్, ఇండోనేషియా, థాయ్‌లాండ్‌లలో అక్కడి క్యాసినోలకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ నేతలు, బడా బాబుల చిట్టాను ఇప్పటికే సేకరించిన ఈడీ వీరిని సోమవారం నుంచి విచారించేందుకు సిద్ధమవు తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కొందరు రాజకీయ నేతలకు ఈడీ ఇప్పటికే తాఖీదులు పంపిందని వార్తలు వస్తున్నాయి. ఈడీ నుంచి తాఖీదులు అందుకున్న వారి లో తెలంగాణకు చెందిన ఇద్దరు మంత్రులతో పాటు ఐదారుగురు ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు వున్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు ఎపి నుంచి ఇద్దరు ఎంఎల్ఎలు, ఇద్దరు ఎంఎల్‌సిలు కూడా ఈడీ నుంచి తాఖీదులు అందుకున్నట్లు సమాచారం. సోమవారం నుంచి క్యాసినో వ్యవహారంలో రాజకీయ నేతలను ఈడీ విచారిస్తే ఈ అంశం రాజ కీయ మలుపు తీసుకునే అవకాశం కనిపిస్తుంది.

క్యాసినోలు (అన్ని వసతులు కలిగిన ఖరీదైన జూద గృహాలు). వీటి గురించి రెండు వారాలుగా తెలుగు రాష్ట్రాలలో పెద్ద చర్చ జరుగుతుండడం తెలిసిందే. నగరంలోని సైదాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్, బోయిన్‌పల్లికి చెందిన దాసరి మాధవరెడ్డి, అదే ప్రాంతానికి చెందిన సంపత్‌లతో పాటు మరో ఐదుగురి ఇళ్లపై కేంద్ర దర్యాప్తు సంస్థ (ఈడీ) ఇటీవల దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున నగదు జప్తు చేయడం, పత్రాలు స్వాధీనం చేసుకోవడం, అనంతరం ఈ ఎనిమిది మందిని విచారించడం విదితమే. మొదట ఎనిమిది మందిని ఆ తరువాత ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్‌లను నాలుగు రోజుల పాటు గంటల తరబడి విచారించి వందల సంఖ్యలో ప్రశ్నలకు సమాధానా లు సేకరించిన ఈడీ వీటి ఆధారంగా మరికొందరిని విచారించే వీలుందని వార్తలు వచ్చాయి. ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్‌ల నుంచి సేకరించిన వివరాలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ నేతలు వుండడం సంచలనం రేపింది. మామూలుగా అయితే ఇది పెద్ద విషయమేమీ కాదు. క్యాసినోలపై తెలుగు రాష్ట్రాలతో పాటు అనేక రా ష్ట్రాలలో నిషేధం వున్నా గోవాలో వీటికి లైసెన్స్ వుంది. అక్కడ చట్టబద్ధంగా అనేక క్యాసినోలు వుండడంతో దేశ విదేశాలకు చెందిన వందలాది మంది నిత్యం వస్తుంటారు. అక్కడి క్యాసినోలకు వ్యాపారులను, బడా బాబులను, జూద ప్రియులను రప్పించేందుకు దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో లోకల్ ఏజెంట్లు వున్నారు. తెలుగు రాష్ట్రా లలో ప్రవీణ్, మాధవరెడ్డిల తరహాలో ఇతర రాష్ట్రాలలోను గోవా క్యాసినోలకు ఏజెంట్లు వున్నారు. వీరంతా గోవా క్యాసినోలకు తమ తమ ప్రాంతాలకు చెందిన వారిని ఎరవేసి తీసుకువెళ్లాలి. ఇలా చేసినందుకు అక్కడి క్యాసినో నిర్వాహకులు దండిగా కమీషన్ ఇస్తుంటటారు. ఒక్క గోవానే కాదు శ్రీలంక, నేపాల్ సహా ఇతర దేశాలలో వు న్న క్యాసినోలకు కూడా ఇదే తరహాలో ఏజెంట్లు వుంటారు. వారికి కూడా ఇలాగే కమీషన్ అందుతుంటుంది. ఇదంతా ప్రపంచ వ్యాప్తంగా జరిగే వ్యవహారమే. భారత్‌లో కూడా చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఇటీవల కాలంలో ఐటి, ఈడీ అధికారులు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలోని నేతలు, వ్యాపారులను, రియల్టర్లు, సినిమా రం గానికి చెందిన వారిపై వరుసగా దాడులు చేస్తుండడం చేస్తున్న ఘటనలు వరుసగా జరుగుతున్నాయి.

హైదరాబాద్‌కు చెందిన క్యాసినో ఏజెంట్లు ప్రవీణ్, మాధవరెడ్డి, ట్రా వెల్ ఏజెంట్‌లపై ఈడీ దాడులు కూడా ఈ కోవలోకే వస్తాయని పలువురు చెబుతున్నారు. ఈ దాడుల సందర్భంగా మొదట తనకు ఎలాంటి రాజకీయ నేతలతో సంబం ధాలు లేవని చెప్పినా ఆ తరువాత తనకు అనేక మంది రాజకీయ నాయకులతో పరిచయం వుందని ప్రవీణ్ మీడియాకు చెప్పడం హాట్ టాఫిక్‌గా మారింది. ఇదే సమయంలో క్యాసినోలకు వెళ్లడం నేరమేమి కాదని, ఎవరికి నచ్చిన దాంట్లో వారు పాల్గొనడం తప్పేమికాదని ప్రవీణ్ చెప్పడం కలకలం రేపింది. ప్రవీణ్, మాధవరెడ్డిల సెల్ ఫోన్లలో వున్న టెలిఫోన్ నంబర్లు, వాట్సాప్ చాటింగ్, మెసేజ్‌లను ఈడీ అధికారులు పరిశీలించి ఇందులోని నేతల వివరాలు సేకరించి వారిని విచారించేందుకు సిద్ధమ వుతున్నారని తెలిసింది.

ఈ విచారణ అంతా క్యాసినోలకు వెళ్లినందుకు కాకుండా వాటికి జరిగిన నగదు చెల్లింపులు ఎలా జరిగాయనే కోణంలో రట్టు చేసేందుకేనని ఈ డీ అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రవీణ్, మాధవరెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు చెందిన వందలాది మంది జూద ప్రియులను గోవాతో పాటు శ్రీలంక, నేపాల్ సహా ప లు దేశాలలో వున్న క్యాసినోలకు తీసుకువెళ్లినట్లు తేలడం తెలిసిందే. అయితే ఇందుకోసం పదుల కోట్ల రూపాయలు చేతులు మారడం కూడా విదితమే. ఈ డబ్బులు ఎ లా వెళ్లాయి...? అనేది ఇప్పటి వరకు తేలలేదు. మామూలుగా అయితే ఈ డబ్బులు హవాలా రూపంలోనే వెళుతుంటాయి. జూద ప్రియుల నుంచి హవాలా ఏజెం ట్లు నగదు తీసుకుని వాటిని ఆయా దేశాలలోని క్యాసినోల తరపు ఏజెంట్లకు పంపుతుంటారు. ఇలా చేయడం చట్ట విరుద్ధం. దీనివల్ల కేంద్రానికి రావాల్సి న పన్నుల వా టా రాదు. ఈ కోణంలోనే ప్రవీణ్, మాధవరెడ్డిలు విదేశాలలోని క్యాసినోలకు తరలించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ నేతలు, ఇతర బడాబాబులను ఈడీ వి చారించాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. కాగా ఈడీ విచారణలో క్యాసినోలలో పందాలు కాసిన డబ్బులు ఎలా తరలించారు...? ఇందుకోసం మీ వద్దకు వచ్చిన హ వాలా ఏజెంట్లు ఎవరు...? ఎంత మొత్తం తరలించారు...? ఎన్నిసార్లు తరలించారు...? ఇలా చేయడం చట్ట విరుద్ధమని మీకు తెలుసా...? అనే అంశాలే ఎక్కువగా వుండే అవకాశాలు వున్నాయి.

ఇదే సమయంలో ప్రవీణ్, మాధవరెడ్డిలతో ఎప్పటి నుంచి పరిచయం వుంది...? వీరితో కలిసి ఏ ఏ దేశాలలోని క్యాసినోలకు వెళ్లారు..? మీతో పాటు వచ్చిన ఇతర నేతల వివరాలు ఏమిటీ...? క్యాసినోలలో పాల్గొన్న సమయంలో మీరు గెలిచిన సొమ్ము ఎంత...? ఓడింది ఎంత...? అనే అంశాలపైనీ ఈ డీ విచారణ సాగే వీలుందని సమాచారం. క్యాసినోల వ్యవహారంలో నగదు తరలింపు హవాలా రూపంలో జరిగిందని ఇప్పటికే ఈడీ తేల్చడం తెలిసిందే. ఇందుకుగా నూ టోకెన్ల విధానం అమలయిన వైనాన్ని కూడా ఈడీ రట్టు చేయడం విదితమే. ఈ వివరాల ఆధారంగా క్యాసినోలకీకు హాజరైన రాజకీయ నేతలను ఈడీ ప్రశ్నలతో ఉ క్కిరిబిక్కిరి చేసే వీలుందని తెలుస్తోంది.

**క్యాసినో వ్యవహారం..**
**పలువురికి తాఖీదులు.. నేటి నుంచి విచారణ?**

## టీఆర్ఎస్‌కు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు గుడ్‌బై

**సొంత పార్టీలోనే నా అనుచరులపై కేసులు పెట్టారు**

**కాశిబుగ్గ, ఆగస్టు 7, ప్రభాతవార్త:** టీఆర్ఎస్ పార్టీకి మంత్రి ఎర్రబెల్లి దయా కర్ రావు సోదరుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు రాజీనామా చేశారు. ఆదివారం టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదివసంతాలు టిఆర్ఎస్ పార్టీలో సేవ చేసిన తనకు మోసాలతో కూడిన మర్యాద అవమానాలతో కూడిన ఆత్మగౌరవం మిగిలిందన్నారు.

రెండు దశాబ్దాల సామాజిక రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను, కష్ట నష్టాలను చూశానని తెలిపారు. తొమ్మిదేళ్ల టీఆర్ఎస్ అనుభవంలో గౌరవ మర్యాదలతో పాటు ఆత్మాభిమానం కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీలో ఉంటూ సొంత పార్టీ నాయ కులే తన కార్యకర్తలపై కేసులు పెట్టినా భరించానన్నారు. అయినా తనను నమ్ముకున్న కార్యకర్తలకు సముచిత న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ రాజకీయం కోసం ఇంకా నిర్ణయం తీసుకోలేదని, తన అనుచరులతో అభిమానులతో మాట్లాడి ఆదరించే పార్టీ వైపు వెళ్లానన్నారు. ఏ పార్టీలో చేరేదనే విషయం త్వరలో వెల్లడిస్తానని అన్నారు.

## ఏదీ ఇవ్వకుండా ఎగిరెగిరి పడుతున్న ప్రధాని మోడీ

**వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఏ పథకం ఇవ్వకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎగిరెగిరి పడుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో అమలు చేస్తున్నట్లు రైతు బంధు, కల్యాణలక్ష్మి, రైతు బీమా, కేసీఆర్ కిట్ వంటి పథకాలు మోదీ ఒక్కదాన్ని కూడా తీసుకురాలేదన్నారు. మహారాష్ట్ర లోని ధానే కేసీఆర్ డిగ్రీ కళాశాల, బోరివలి నలంద అకాడమీలో ఆదివారం నిర్వహించిన వనపర్తి నియోజకవర్గ గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాకతో తండాలలో గిరిజనుల ఆర్థిక శక్తి పెరిగిందన్నారు. అమ్మఒడి తదితర పథకాలు గిరిజనులకు అండగా ఉన్నాయని చెప్పారు. నేడు తండాలలో చదువు లేని విద్యార్థి ఎవరూ లేరని స్పష్టం చేశారు. తండాల్లో అన్ని వసతులూ కల్పిస్తున్నా మన్నారు. వచ్చే రెండు, మూడేళ్లలో తండాల్లో నిరుపేదలను గుర్తించి వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని పేర్కొన్నారు. కరోనాతో ఆర్థిక సమస్యలు ఏర్పడి కొన్ని పథకాలు జాప్యం అయ్యాయని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 70 శాతం పూర్తి చేశామని తెలిపారు.

# కెసిఆర్ సర్కార్ ఏ క్షణమైనా కూలిపోక తప్పదు

- ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ముఖ్యమంత్రి
- ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు




సమావేశంలో ప్రసంగిస్తున్న హుజూరాబాద్ శాసనసభ్యుడు ఈటల రాజేందర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 7, ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వం పేకమేడ అని, ఏ క్షణమైనా కూలిపోక తప్పదని హుజూరాబాద్ శాసనసభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. ఇక ఆ బ్రహ్మదేవుడు కూడా కాపాడ లేడు అని అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రెవెన్యూ మాసపత్రిక ఆధ్వర్యంలో 'రెవెన్యూ ఉద్యోగుల మనోధైర్యం- భవిష్యత్తు కార్యాచరణ' సభ తెలంగాణ తహశీల్దార్ల అసోసియేషన్(టిజిటిఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. చైతన్య వంతమైన సమాజం గల రాష్ట్రం తెలంగాణ అని, కాని ఆ చైతన్యాన్ని కెసిఆర్ చంపేశారని అన్నారు. 'ధరణి పోర్టల్ ఒక అష్టదరిద్రం అని, వేల ఎకరాల భూములు బినామీ, లెక్కలు తేలని భూములు చెరబట్టేందుకే ధరణి,అడ్డుగా ఉంటారని వీఆర్ఓ వ్యవస్థను రద్దు చేశారని అన్నారు. కష్టకాలంలో తీసివేయడం వల్ల వందల ఏండ్లుగా దున్నుకుంటున్న భూములు వారికి కాకుండా పోయాయని, అతిపేద రైతుల కళ్లలో మట్టికొట్టిన వ్యక్తి సిఎం కెసిఆర్ అని అన్నారు. ధరణిలో తప్పుబడితే సరిచేసుకోవడానికి ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదని, కోర్టుల చుట్టూ తిరిగే డబ్బులు రైతుల దగ్గర ఉంటాయా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని సిఎం కెసిఆర్ కోల్పోయారని, ఇక ఎటువంటి టక్కుటమారా విద్యలు ఉపయోగించినా ఫలితం లేదని, ఎప్పుడెప్పుడు ఎన్నికలొస్తాయా, ఏ విధంగా కెసిఆర్‌ను ఇంటికి పింపించేందుకు ఓటర్లు దరు సిద్దంగా ఉన్నారని అన్నారు. భూరికార్డులు కరెక్ట్‌గా ఉంటే ఆ రాష్ట్ర జీఎస్‌డిపి, ఆ దేశ జీడీపీ రెండు శాఖ ఎక్కువ ఉంటుందని చెప్పిన వ్యక్తి కెసిఆర్ అని, భూమి ఒక భరోసా, ఒక భద్రత, ఒక సోషల్ స్టేటస్ అని అన్నారు. అన్ని శాఖలను సమన్వయపరిచే శాఖ రెవెన్యూ శాఖ, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఓ, ఆర్‌డిఓ, ఎమ్మార్వో, ఆర్ఐ, విఆర్‌ఓ, విఆర్‌ఏ ఇంత పెద్ద వ్యవస్థను కెసిఆర్ నిర్వీర్యంచేశారని అన్నారు. యదారాజా తద ప్రజా అని, కెసిఆర్ ఉన్నట్టే స్కీం అంతా ఉందని, ఎలకల బాధకు ఇళ్ళు తగులబెట్టే రకం కెసిఆర్ నైజం అని, సిఎం ఆగ్రహానికి గురైన మొదటి శాఖ హౌజింగ్ శాఖ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ సంఘాలే లేకుండా చేశారన,ఇ ఆర్టీసిలో సంఘం లేకుండా చేశారని, 2015లో మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తే 1700 మందిని తీసివేశారని, మంత్రిగా ఉండి వారి సమ్మెకు మద్దతుగా నిలిచానని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు ఇందిరా శోభన్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు గోవర్ధన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం పూర్వ అధ్యక్షుడు లక్ష్మయ్య, రిటైర్డ్ డిఆర్‌ఓ రాజారావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఈశ్వరయ్య, రిటర్డ్ తహశీల్దార్ రమేశ్‌గౌడ్, తెలంగాణ సోషల్ మీడియా పోరం అధ్యక్షుడు దేశాయ్ కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టమాటా కిలో 5 రూపాయలే

## రోడ్లపై పారబోస్తున్న రైతులు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** వర్షాలతో పంటలు నాశనం అవుతుంటే, మిగిలిన పంటకు సైతం ధర లేక మరింతగా రైతులు నష్టపోతున్నారు. నెలల తరబడి శ్రమించి సాగు చేసిన పంట చేతికొచ్చిన తర్వాత ధర లేకపోవడంతో రోడ్డుపై వాటిని పారబోసే పరిస్థితి దాపురించింది. ఈ విధంగానే ప్రస్తుతం రాష్ట్రంలో టమాటా ధరలు ధామంటూ ఒక్కసారిగా పడిపోయాయి. కనీసం తోటల నుండి మార్కెట్లకు తీసుకువచ్చేందుకు అయ్యే ఆటో కిరాయి కూడా రాకపోవడంతో రైతులు టమాటాలను రోడ్లపై పారబోస్తున్నారు. ఇటీవల కాలం వరకూ టమాటా ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ధర కిలో 5 రూపాయలు పలుకుతోంది. దీంతో కొందరు రైతులు మార్కెట్లకు తీసుకువస్తే కనీసం కూలీ, కిరాయి ఖర్చులు కూడా రాకపోవడంతో పశువులకు మేతగా వదలివేస్తున్నారు. ఇక మార్కెట్లకు తీసుకవచ్చి ధరలు లేకపోవడంతో అక్కడే రోడ్లపై పారబోస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో అత్యధిక మంది రైతులు ప్రధానంగా కూరగాయల పంటలను సాగు చేస్తున్నారు. షాబాద్ మండలంలోని మల్లారెడ్డిగూడ గ్రామానికి చెందిన సుదర్శన్ అనే రైతు తన రెండు ఎకరాల్లో టమాటా తోటలు వేశారు. వచ్చిన దిగుబడిని చేవెళ్ల మార్కెట్‌కు అమ్ముకోవడానికి 100 బాక్సుల టమాటాలను తీసుకొచ్చారు. అయితే టమాటాకు ధర లేదని మార్కెట్‌లో కిలో 5 రూపాయలకు కొనుగోలు చేస్తామని వ్యాపారులు చెప్పడంతో ఆయన అక్కడే పారబోసి వెళ్లిపోవడం రైతుల దుస్థితికి అద్దం పడుతోంది. కొంత కాలంగా ఇతర రాష్ట్రాల నుండి హైదరాబాద్, రంగారెడ్డి తదితర జిల్లాలకు ఇబ్బడిముబ్బడిగా టమాటాలు దిగుమతి అవుతుండడంతో రాష్ట్రంలో పండిన వాటికి ధరలు పడిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు.

# కొలిక్కి రాని సినీసమస్యలు

## 16న మరోసారి డిస్ట్రిబ్యూటర్లతో ఫిల్మ్ ఛాంబర్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో థియేటర్ల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు ఒక కొలిక్కి రాలేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డిస్ట్రిబ్యూటర్లతో హైదరాబాద్‌లో ఆదివారం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ సమావేశమైంది. ఈ సమావేశంలో ప్రధానంగా థియోటర్ల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు, టికెట్ రేట్లు, రెవెన్యూ వాటాలు, వీపీఎఫ్ చార్జీలు తదితర అంశాలపై చర్చ జరిగింది. తెలుగు రాష్ట్రాలలోని కీలకమైన డిస్ట్రిబ్యూటరఫ్లు తమ సమస్యలన్నింటినీ ఫిల్మ్ ఛాంబర్ ముందుంచారు. అయితే నేటి చర్చల్లో ఆయా అంశాలకు సంబంధించి పరిష్కారం దొరక్కపోవడంతో ఈ నెల 16వ తేదీన మరోసారి డిస్ట్రిబ్యూటర్లతో సమావేశం జరపాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయించింది.

# ప్రజల కష్టాలు, కన్నీళ్లను వెలుగులోకి తెచ్చిందే ప్రజా నాట్యమండలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజల కష్టాలను, కన్నీళ్ళను పాటలుగా వివిధ కళారూపాల్లో ప్రదర్శించి, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందిస్తున్నది తెలంగాణ ప్రజా నాట్యమండలి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన ప్రజా నాట్యమండలి రాష్ట్ర 3వ మహా సభలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మన దేశానికి స్వాతంత్ర్య సాధించడానికి ముందే 1943లో ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్ (ఇఫ్టా) అవిర్భవించిందని నాటి నుంచి ప్రజల పక్షా న నిలబడి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నదని తెలిపారు.అంతకు ముందు ఇఫ్టా జాతీయ ఉపాధ్యక్షుడు కందిమల్ల ప్రతాప్‌రెడ్డి ప్రజా నాట్య మండలి పతాకాన్ని అవిష్కరించారు. కళాకారులకు దిశ నిర్ధేశించారు.

## 'పల్లె ప్రకృతి' పేరిట భూమి లాక్కున్నారంటూ

# యువ రైతు ఆత్మహత్యాయత్నం

## రూ.50 వేల విలువైన మిర్చి పంట ధ్వంసం చేసిన అటవీఅధికారులు



జింక శ్రీశైలం (ఫైల్)

**కౌడిపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తాతల నాటి నుండి వ్యవసాయ చేసు కుంటున్న ప్రభుత్వ ఆసైన్డు భూమిని పల్లె ప్రకృతి వనం పేరుతో 5 ఎకరాల భూమిని లాకుంటున్నారని తీవ్ర ఆవేదనకు గురై సెల్‌ఫోన్‌లో సెల్ఫీతో ఆత్మహత్యకు కారణాలు తెలుపుతూ యువరైతు జింక శ్రీశైలం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం దేవులపల్లిలో ఆదివారం జరిగింది. కుటుంబ వివరాల ప్రకారం.. దేవులపల్లికి చెందిన వితంతువు జింక కంసమ్మ ఒక్కగానొక్క కుమా రుడు శ్రీశైలం గ్రామ శివారులో సర్వే నం. 117లో ప్రభుత్వ ఆసైన్డు భూమిని తాతల నాటి నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం తలపెట్టిన పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు తన వ్యవసాయ భూమిని ఇవ్వాలన్న సర్పంచ్ కోరిక మేరకు శనివారం అటవీశాఖాధికారులు తన భూమిలో సాగు చేసుకుంటున్న మిర్చిపంటను బలవంతంగా జెసిబితో ధ్వంసం చేయసారని వారు తెలిపారు. జింక శ్రీశైలం, తన భార్య అటవీ అధికారుల కాళ్ల మొక్కిన కరుణించకపోగా ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోండి అంటూ పంటంతా ధ్వంసం చేశారని ఆరోపించారు. తన కుటుంబాన్ని పోషించుకోవడానికి ఉన్న కాస్తంత ఆసైన్డు భూమిని అటవీ శాఖ అధికారులు బలవంతంగా లాక్కోవడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడని కుటుంబీకులు తెలిపారు. కుటుంబీకులు హుటాహుటిన శ్రీశైలంను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చగా, వైద్యులు పురుగుల మందును కడుపులో నుండి తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. కౌడిపల్లి రేంజ్ అటవీ శాఖ ఎఆర్వో అధికారి రాజమణిని వివరణ కోరగా జింక శ్రీశైలం తనకున్న నాల్గు గుంటల భూమిలో మిర్చిపంట వేయడంతోపాటు పక్కనే ఉన్న ప్రభుత్వ అటవీ భూమిని చదునుచేసి మిర్చి పంటను సాగు చేస్తుండగా అడ్డుకొని, అధారాలు చూపించాలని కోరామని, అయితే మిర్చినారును తొలంగించి, జెసిబి తో భూమిని చదును చేసింది నిజమని తెలిపారు.

# కామన్వెల్త్ క్రీడల్లో నిక్కత్ జరీన్‌కు స్వర్ణం

## అభినందించిన మంత్రి శ్రీనివాసగౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హాంలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో మహిళల బాక్సింగ్ ఫైనల్లో తెలంగాణకు చెందిన నిక్కత్ జరీన్ స్వర్ణ పతకం సాధించడం పట్ల రాష్ట్ర అబ్కారీ, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిక్కత్ జరీన్ గెలుపుతో తెలంగాణ కీర్తి పతాక మరోసారి విశ్వవ్యాప్తమైందన్నారు. తెలంగాణ బిడ్డ దేశానికి కీర్తి ప్రతిష్టలు, గౌరవాన్ని తెచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసగౌడ్ బాక్సర్ నిక్కత్ జరీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సిఎంకు నీతి ఆయోగ్ ప్రాధాన్యత తెలియదు: ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు నీతి అయోగ్ ప్రాధాన్యత తెలియదని బిజెపి నేత ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. ఆదివారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రులు మమతాబెనర్జీ, అరవింద్‌కేజ్రీవాల్ రాజకీయంగా వ్యతిరేకించినా నీతి అయోగ్ సమావేశంలో పాల్గొన్నారన్నారు. నితీష్‌కుమార్ లాంటి ముఖ్యమంత్రులు పాల్గొన్ని దేశా అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ కేబినెట్ సమావేశంలో మంత్రులు పాలసీ నిర్ణయాలు మాట్లాడారా? అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అన్ని మాట్లాడతారు, సిఎస్ ఎజెండా చదువుతారు, మంత్రులు ఎప్పుడైనా మాట్లాడారా? అన్నారు.

# తెలంగాణ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతాం

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** త్వరలో తెలంగాణ సమగ్ర క్రీడా విధానం ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ చెప్పారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌లో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌ను పరిశీలించి రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం పలు క్రీడా సంఘాల ప్రతినిధులతో చర్చలు నిర్వహించి హైదరాబాద్ చేరు కున్నారు. ఆయనతో పాటు హైదరాబాద్‌కు చేరుకున్న జాతీయ హాండ్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావు, నవీన్‌లకు రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో క్రీడాభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులకు అత్యుత్తమ స్థాయిలో శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఇందులో భాగంగానే బర్మింగ్‌హామ్‌లో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌ను అక్కడి క్రీడా విధానాన్ని పరిశీలించినట్లు చెప్పారు.

# ఎస్‌బిఐకి 6.70 శాతం తగ్గిన లాభం

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలోని తొలి త్రైమాసికానికిగాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)కు లాభం గతం కంటే 6.70 తగ్గింది. మొదటి మూడు నెలలకు ఎస్‌బిఐ స్టాండ్‌ఎలోన్ లాభం 6,068 కోట్ల రూపాయలుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి ఆర్జించిన 6,504 కోట్ల రూపాయల లాభంతో పోలిస్తే 436 కోట్ల రూపాయలు తక్కువ కావడం విశేషం. అయితే బాండ్లలో పెట్టుబడులపై ఏర్పడిన మార్క్ టు మార్కెట్ కారణంగా నష్టాలు వచ్చి లాభంలో తగ్గిందని ఎస్‌బిఐ వెల్లడించింది. గడచిన మూడు నెలల్లో బ్యాంక్ వ్యాపారం, లాభదాయకత, ఆస్తుల నాణ్యత పరంగా సముచిత పనితీరునడు కనపర్చిందని ఎస్‌బిఐ ఛైర్మన్ దినేశ్‌ఖారా ఈ సందర్భంగా తెలిపారు.

అయితే బాండ్ల రిటర్నుల రేట్లు గణనీయంగా పెరగడంతో ఏర్పడిన మార్క్ టు మార్కెట్ నష్టాలు బ్యాంక్ నికర, నిర్వహణ లాభాలపై ప్రభావం చూపాయన్నారు. గత మూడు నెలలకు బ్యాంక్ మార్క్ టు మార్కెట్ నష్టాలు 6,549 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయని వెల్లడించారు.

## ఎస్‌ఐ పరీక్షరాసి ఇంటికెళుతుండగా

# లారీ ఢీకొని యువకుడి మృతి

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఎస్ఐ కావాలనే ఆశతో తమ్ముడి పెళ్లికిసైతం వెళ్లకుండా పరీక్ష రాసి ఊరికి తిరుగు ప్రయాణమైన ఓ యువకుడిని మృత్యువు ఓ ట్యాంకర్ రూపంలో కబలించింది. ఎస్ఐ పరీక్షరాసి నల్లకుంటలోని తన ఇంటికి వెళుతున్న యువకుడిని వెనకనుండి వచ్చిన నీటి ట్యాంకర్ బలంలో ఢీకొట్టడంతో కిందపడిపోయిన యువకుడి తలపైనుండి ట్యాంకర్ వెళ్లడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం.. నల్లకుంటకు చెందిన ఆంజనేయులు ఆలియాస్ అంజయ్య నగరశివారు దుండిగల్ పరిధిలోని ఎంఎల్ ఆర్ఐటిలో ఆదివారం ఉదయం జరిగిన సబ్ఇన్‌స్పెక్టర్ ప్రవేశపరీక్షకు హాజరై బైక్‌పై తిరిగి వెళుతున్నాడు. షాపూర్‌నగర్ సమీపంలోని టిఎస్ఐఐసి కాలనీ నుండి వెళుతుండగా ఆదేదారితో అతివేగంగా వచ్చిన వాటర్‌ట్యాంకర్ అదుపుతప్పి ఆంజనేయులు (32)ను ఢీకొనడంతో కిందపడిపోయాడు. అయితే అదే వేగంతో వాటర్‌ట్యాంకర్ అతని తలపై నుండి వెళ్లిపోయింది. దీనితో తీవ్రంగా గాయపడిన ఘటనాస్థలంలోనే మృత్యువాత పడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ పరారయ్యాడు. స్థానికుల సమాచారంలో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని పోస్టుమాస్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఆంజనేయులు తమ్ముడి పెళ్లి కూడా ఆదివారమే కావటంతో కుటుంబసభ్యుల్లో విషాదం చోటుచేసుకుంది. నిజామాబాద్‌లో తన తమ్ముడి పెళ్లి ఉన్నా ఎస్ఐ కావాలనే ఆశ ఆంజనేయులును కానరాని దూరతీరాలకు తీసుకువెళ్లింది. జీడిమెట్ల సిఐ పవన్ నాయకత్వంలో ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఆంజనేయులు (ఫైల్)

# న్యాయవాది హత్య కేసు నిందితుల అరెస్టు

## హత్యానేరాన్ని వారం రోజుల్లో ఛేదించిన పోలీసులు

## విచారణ అధికారులను అభినందించిన ఎస్పీ

**ములుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన న్యాయవాది మూలగుండ్ల హత్యా కేసును ములుగు పోలీసులు వారం రోజుల్లోనే ఛేధించారు. నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. న్యాయవాది హత్యకు రూ. 18 లక్షలు కిరాయి హంతకులకు ఇచ్చి హత్య చేసేందుకు సుఫారి ఒప్పందం కుదుర్చుకున్నట్లు ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ వివరించారు. జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టరలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఎస్పీ హత్య వివరాలను వెల్లడించారు. ప్రధాన నిందితులైన నర్సంపేట ప్రాంతం గాంధీ నగర్ గ్రామానికి చెందిన గోనెల రవీందర్, హన్మకొండ ప్రాంతానికి చెందిన పిండి రవి యాదవ్, కొడిశల కుంట గ్రామానికి చెందిన వంచ రామ్మోహన్ రెడ్డి భూ వివాదంలో న్యాయవాది మల్లారెడ్డిని హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు ఎస్పీ తెలిపారు. ప్రధాన నింది తులైన ముగ్గురి పథకం అమలు చేసేందుకు నారక్కపేట గ్రామానికి చెందిన తడక రమేష్ సంప్రదించి హత్య చేసేందుకు పథకం రచించినట్లు పేర్కొన్నారు. వీరు నలుగురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా కొక్కరంచ గ్రామానికి చెందిన ఈడిగ జయరాం, ఈడిగ వేణు, నంద్యాల జిల్లా పాములపాడు గ్రామానికి చెందిన బుక్క వెంకటరమణలతో పాటు హన్మకొండ జిల్లా గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన పెరుమాండ్ల రాజు, పెరుమాండ్ల రాకేష్, నారక్కపేట గ్రామానికి చెందిన వైనాల శివలతో సంప్రదించిన 2020 సంవత్సరంలోనే హత్యకు కుట్ర చేసినట్లు ఆయన వివరించారు. మల్లారెడ్డి హత్య కోసం పద్దెనిది లక్షలు సుఫారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఒప్పందం ప్రకారం కాకుండా అదనపు డబ్బులు వసూలు చేసి ఆగస్టు ఒకటవ తేదీన మల్లారెడ్డి కదలికలపై రెక్కీ నిర్వహించడంతో పాటు పథకం అమలు చేసేందుకు నలుగురు వ్యక్తులు పందికుంట క్రాస్ వద్ద కాపు కాయగా మరో ఇద్దరు మల్లారెడ్డిని అనుసరిస్తూ పందికుంట వద్దకు రాగానే వాహనం వేగం తగ్గగానే వెనుక వాహనంలో ఉన్న నిందితులు మల్లారెడ్డి వాహనాన్ని ఢీకొట్టి అనుమానం రాకుండా గొడవ పడటంతో పాటు మల్లారెడ్డి కారు దిగి రాగానే కాపు కాసిన నలుగురు మల్లారెడ్డిని చెట్ల పొదల్లోకి లాక్కొని వెళ్లి కత్తులతో పొడిచి హత్య చేసినట్లు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలిపారు. హత్య సమయంలో మల్లారెడ్డి ప్రతిఘటించడంతో జరిగన పెనుగులాటలో జయరాం గాయపడినట్లు ఎస్పీ వివరించారు. సంచలనం సృష్టించిన ఈ హత్య చేదించేందుకు ములుగు ఏఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకాన్, ములుగు ఓ ఎస్డీ గౌస్ ఆలం, ములుగు సిఐ శ్రీధర్, ఎస్సై ఓంకార్ యాదవ్ నిందితులను అదుపులోకి తీసుకొని విచారించి కేసును త్వరితగతిన పూర్తి చేసినందుకు ఎస్పీ అభినందించారు.

# టిఎస్ బి-పాస్‌తో 1,34,327 అనుమతులు

## రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో నిర్మాణదారుల ఆదరణ పొందుతున్న టిఎస్ బిపాస్ ద్వారా ఇప్పటి వరకూ రాష్ట్రంలోని 142 పురపాలక సంస్థల్లో 1,34,327 నిర్మాణ అనుమతులు ఇచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో పురపాలక శాఖ ఆధ్వర్యంలో జారీ అవుతున్న అనుమతుల్లో జాప్యం కాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడం జరిగింది. బిల్డింగ్ ప్లాన్, లేఅవుట్, ఆక్యుపెన్సీ, భూ వినియోగం మార్పు తదితర నిర్మాణపరమైన అనుమతులను సులభతరం, పారదర్శకం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యల్లో టిఎస్ బిపాస్ ఒకటని వెల్లడించింది. పలు శాఖల నుండి నిర్మాణ తదితర అనుమతుల కోసం ప్రజలు ఇంటి నుండి ఆన్‌లైన్‌లో సంబంధిత పత్రాలను టిఎస్ బిపాస్‌కు అప్‌లోడ్ చేస్తే నిర్ధేశిత సమయం లోపు ఆయా ధృవీకరణలు జారీ అవుతాయి. 75 చదరపు గజాల పైన, 600 చదరపు గజాలు, 10 మీటర్ల ఎత్తు వరకూ ఉన్న ప్లాట్ ఏరియా వ్యక్తిగత నివాస భవనానికి తక్షణం ఆమోదం లభిస్తుంది. అలాగే 500 చదరపు మీటర్ల కంటటే ఎక్కువ, లేదా 10 మీటర్ల కంటటే ఎక్కువ ఎత్తు ఉన్న అన్ని నివాస భవనాలు, నివాసేతర భవనాలకు సంబంధించి లేఅవుట్లు సింగిల్ విండో పద్దతిన ఆమోదం ఇస్తారని వివరించింది.

# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం: జి.చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేపడితే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి మాలలు తగిన గుణపాఠం చెపుతారని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఛైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య హెచ్చరించారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో లేని వర్గీకరణ ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే ఎందుకు చేయాలని ఆయన ప్రశ్నించారు. వర్గీకరణకు వ్యతిరేకంగా సమితి ఆధ్వర్యంలో 'హలో మాల- చలో ఢిల్లీ' వందలాది మంది కార్యకర్తలు ఆదివారం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహా ధర్నాలో ఆయన ప్రసంగిం చారు. దేశంలోని 28 రాష్ట్రాలు వర్గీకరణను వ్యతిరేకి స్తున్నాయని కాని తెలుగు రాష్ట్రాలలో వర్గీకరణ చేసి మాల, మాదిగల మధ్య మరింతగా చిచ్చుపెట్టాలని బిజెపి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఇటీవల కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, నారాయణస్వామి, మురుగున్ వర్గీకరణ చేస్తామని ఎంఆర్‌పిఎస్ సభలో ప్రసంగించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. వర్గీకరణ సాధ్యం కాదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, సుప్రీంకోర్టు, జాతీయ ఎస్సీ కమిషన్, పలు కమిషన్‌లు ప్రకటించాయని, చివరికి పార్లమెంట్‌ల సాంఘీక సంక్షేమ, సాధికారత శాఖ మంత్రి కూడా వర్గీకరణ సాధ్యం కాదని ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# ఆధునిక మైనింగ్‌ను మరింత పరిపుష్టం చేయాలి

- ఎన్‌ఎండిసి సిఎండి సుమిత్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా మైనింగ్ రంగాన్ని మరింత పరిపుష్టి చేయాల్సిన అవసరం ఉందని నేషనల్ మినరల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండిసి) సిఎండి, ఎమ్ఇఎ హైదరాబాద్ చాప్టర్ ఛైర్మన్ సుమిత్‌దేబ్ అన్నారు. ఆధునిక సాంకేతికత, మారిన ప్రభుత్వ విధానాలపై అవగాహన పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని ఎన్ఎండిసి సమావేశ మందిరంలో మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో మునుపెన్నడూ లేని విధంగా మైనింగ్ రంగం పురోభివృద్ధి చెందుతోందన్నారు. మరోపక్క అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, మారుతున్న ప్రభుత్వ విధానాలపై సరైన అవగాహనను, దృక్పధాన్ని కలిగించే బాధ్యత మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్‌లపైనే ఉందని స్పష్టం చేశారు. మైనింగ్ పరిశ్రమలో అనేక ఆధునిక పద్దతులు అమలవుతున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ వంటి వినియోగం బాగా పెరుగుతోందన్నారు. ఇదే సమయంలో ప్రభుత్వాలు మైనింగ్ లీజులు, కేటాయింపులు తదితర అంశాలపై కొత్త విధానాలను అమలు చేస్తున్నాయని చెప్పారు. ఈ రెండు ప్రధాన అంశాలపై సదవగాహన కలిగిస్తూ, దేశాభివృద్ధికి మైనింగ్ రంగం చేయాల్సిన కృషిపై దిశా నిర్దేశం చేయాల్సిన బాధ్యత ఇంజనీర్స్ అసోసియేషన్ వంటి సంస్థలపై ఉందని పేర్కొన్నారు. ఆయా అంశాలపై పరిశోధనలు జరిపి అటు ప్రభుత్వానికి, ఇటు పరిశ్రమలకు సూచనలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అలాగే మైనింగ్ రంగంలోకి వస్తున్న యువతకు కూడా సరైన అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. సమావేశాన్ని పురస్కరించుకుని పలు తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ప్రధానంగా ఫస్ట్ ఎయిడ్ టెస్టింగ్ సెంటర్‌ను మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు అనుబంధంగా నిర్వహించడానికి అనుమతించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. ఈ సందర్భంగా ఇటీవల బెంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి సదస్సులో విశిష్ట సేవలకు గుర్తింపుగా జీవన సాఫల్య అవార్డులు అందుకున్న ప్రముఖ మైనింగ్ మేధావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డైరక్టర్ బిఆర్‌వి సుశీల్‌కుమార్, అసోసియేషన్ జాతీయ కార్యదర్శి నరసయ్య, హైదరాబాద్ చాప్టర్ జనరల్ సెక్రటరీ బి మహేశ్, మాజీ అధ్యక్షులు విఎస్ రావు, ఎండి ఫషియుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎంఎస్ వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.




మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌ఎండిసి సిఎండి సుమిత్




# పెనాల్టీ షూటౌట్‌తో నెగ్గిన భారత్ మహిళల హాకీజట్టు

## న్యూజిలాండ్‌పై గెలిచి కాంస్యం సొంతం

## కెప్టెన్ సవితా పూనియా అద్భుత గోల్‌కీపింగ్

**బర్మింగ్‌హామ్:** భారత్ ఖాతాలో కామన్వెల్త్‌క్రీడల్లో మరోపతకం చేరింది. భారత మహిళల హాకీ జట్టు కాంస్యపతకం సాధించింది. న్యూజిలాండ్‌తో జరిగినపోరులో పెనాల్టీ షైటౌట్‌లో 2:1తేడాతో భారత మహిళలు విజయం సాధించారు. మ్యాచ్‌ముగియడానికి కొద్దిసెకన్లముందు న్యూజిలాండ్‌స్కోరును సమంచేసింది. దీనితో ఆట పెనాల్టీ షూటౌట్‌కు దారితీసింది. ఇందులోభారత్ అద్భుతమైన ప్రదర్శనచేసింది. పెనాల్టీ షూటౌట్‌లో న్యూజిలాండ్ ఒకే గోల్‌సాధించగా టీమిండియా రెండు గోల్స్‌తో కాంస్యపతకం చేజిక్కించుకుంది. ముందురోజు అర్థరాత్రిజరిగిన తర్వాత ఆస్ట్రేలియాతోజరిగిన సెమీస్‌లో భారత్ మహిళల హాకీజట్టును రిఫరీ తప్పిదం దెబ్బతీసిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లో భారత్ పెనాల్టీ షూటౌట్‌తో ఓడింది. సుదీర్ఘకాలం తర్వాత భారత మహిళల హాకీ జట్టు కామన్వెల్త్‌గేమ్స్‌లో కాంస్యం సాధించింది. కెప్టెన్ సవితా పూనియా అద్భుత గోల్‌కీపింగ్‌తోనే భారత్‌పతకం సొంతంచేసుకుంది.

తీవ్ర ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో సవితా పూనియా మరోసారి తన కీపింగ్ నైపుణ్యాలుప్రదర్శించి భారత మహిళల హాకీ జట్టు కలలను తీర్చింది. కాంస్యంపోరులో ఇరుజట్లు కూడా గోల్స్‌కు తీవ్రంగా కృషిచేసాయి. రెండో అర్థభాగంలో సలీమా గోల్‌చేయడంతో భారత్ 1:0తో ఆధిక్యంలోకివెళ్లింది. ఆతర్వాతకూడా భారత్ దూకుడు చూపింది. కివీస్‌కు గోల్‌చేసే ఛాన్స్‌లురాలేదు. చివరి క్వార్టర్ అదికూడా ఆట మరో30 సెకన్లలోముగుస్తుందనగా న్యూజిలాండ్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. పెనాల్టీకార్నర్‌ను క్లియర్‌చేసేక్రమంలో నవ్‌నీత్‌కౌర్‌బంతిని కాలితో తన్నింది. దాంతో రిఫరీ కివీస్‌కు స్ట్రోక్ ఇచ్చాడు. పెనాల్టీస్ట్రోక్ వినియోగించుకున్న ఒలీవియా స్కోరును సమంచేసింది. దాంతోమ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు చేరింది. అయినా కివీస్ ఐదో ప్రయత్నాన్ని సవితా అడ్డుకుంటే భారత్‌కు కాంస్య ఖాయం అవుతుందనే క్రమంలో సవితా చేసి చూపించింది. భారత్ పెనాల్టీ షూటౌట్‌లో 2:1తో నెగ్గింది. టోర్నీమొత్తం కెప్టెన్ మంచి ఆటను ప్రదర్శించింది.

## జావెలిన్‌లో అన్నూరాణికి కాంస్యం



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత్ పతకాల జాతరను కొనసాగిస్తోంది. ఇప్పటికే భారత్ ఖాతాలో 46 పతకాలు ఉండగా తాజాగా మరో మెడల్ వచ్చిచేరింది. ప్రస్తుత క్రీడల్లో జావెలిన్‌త్రోలో భారత్ తొలిపతకం సాధించింది. మహిళల కేటగిరీలో అన్నూరాణి జావెలిన్‌ను 60జ.03 మీటర్ల దూరం విసిరి కాంస్యపతకం గెలిచింది. కామన్‌వెల్త్‌క్రీడల చరిత్రలో మహిళల విభాగంలో భారత్‌కు ఇదే తొలిపతకం కాగా ఓవరాల్‌గా (మహిళలు,పురుషులు) మూడవది. అన్నూ మెడల్‌తో భారత్ పతకాలసంఖ్య 47కి చేరింది. కామన్‌వెల్త్‌క్రీడల పదోరోజుభారత్‌పతకాల సంఖ్య ఏడుకు పెరిగింది. మహిళల 48 కిలోల వెయిట్‌లో నీతూ గంగాస్, పురుషుల 48:51 కిలోల విభాగంలో అమిత్‌పంగాల్, ట్రిపుల్‌జంప్‌లో ఎల్డోస్‌పాల్ పసిడిపతకాలు సాధించగా పురుషులు ట్రిపుల్‌జంప్ ఈవెంట్‌లో అబ్దుల్లా అబూబాకర్ రజతం, మహిళల హాకీ పురుషులు పదివేల మీటర్లరేస్‌వాక్‌లో సందీప్‌కుమార్, మహిళల జావెలిన్‌త్రోలో అన్నూరాణి కాంస్యపతకాలుసాధించారు.

# విండీస్ బౌలర్లను ఆటాడుకున్న భారత్ బ్యాటర్లు

## చివరి టి20 మ్యాచ్‌లో 88 పరుగుల తేడాతో భారత్ విజయం

## 15.4 ఓవర్లలోనే విండీస్ ఆలౌట్



**బర్మింగ్‌హామ్:** భారత్ వెస్టిండీస్‌మధ్య జరుగుతున్న చివరి టి20 మ్యాచ్‌లో భారత్ బ్యాటర్లు వీరవిహారంచేసి విండీస్ బౌలర్లను ఉతికి ఆరేసారు.అంతేకాకుడా బౌలింగ్‌లోనూ విండీస్ బ్యాటర్లను కట్టడిచేసారు. 88 పరుగుల తేడాతో ఐదో టి20 మ్యాచ్‌ను కైవసంచేసుకుని సిరీస్‌ను స్వీప్‌చేసి భారత్ జట్టు విజయపరంపరకొనసాగించింది. తాత్కాలిక కెప్టెన్‌గా వచ్చిన హార్దిక్ పాండ్యా చివరిమ్యాచ్‌లో తన సత్తాను చూపించాడు. లక్ష్యఛేదనలో బ్యాటింగ్‌చేపట్టిన వెస్టిండీస్ జట్టు 15.4 ఓవర్లలోనే 100 పరుగులుమాత్రమే చేయగలిగింది. దీనితో 88 పరుగులు తేడాతో భారత్ విజయం నమోదయింది. ఐదుమ్యాచ్‌ల టి20 సిరీస్‌ను భారత్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే. ఇక చివరిదైన ఐదో టి20లో భారత్‌ప్రయోగాలుచేస్తోంది. టాస్‌గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్ వెస్టిండీస్ బౌలర్లను ఓ ఆటాడుకుంది. 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికిగాను 188 పరుగులుచేసింది. రోహిత్‌శర్మ సూర్యకుమార్‌యాదవ్‌లకు విశ్రాంతి కల్పించడంతో ఈమ్యాచ్‌లో ఇషాన్‌కిషన్ 11, శ్రేయస్ అయ్యర్ 40 బంతుల్లో 64 పరుగులుచేసాడు. అయ్యర్‌ఖాతాలో ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సర్లుకూడా వచ్చాయి. ఇషాన్‌కిషన్ విఫలమైనా శ్రేయస్ అయ్యర్ సూపర్‌షోతో అదరగొట్టాడు. ఆతడికి దీపక్ హుడా 25 బంతుల్లో 38 పరుగులు చేసి సహకారం అందించాడు. దీపక్ కూడా మూడుఫోర్లు, రెండుసిక్సర్లుసాధించాడు. దాంతో భారత్ చివరి టి20లో ప్రత్యర్థి విండీస్ ముందు భారీ స్కోరును లక్ష్యంగా నిర్దేశించింది. ఈమ్యాచ్‌లో ఇక శ్రేయస్ అయ్యర్‌కు వ్యక్తిగతంగా చావోరేవో లాంటి మ్యాచ్. ఆసియాకప్, టి20 ప్రపంచకప్ ఆడాలంటే ఆతడు తననుతాను నిరూపించుకోవాల్సి వచ్చింది. తొలిమూడు మ్యాచ్‌లోను శ్రేయస్ ఆశించినస్థాయిలో రాణించలేదు. దాంతో నాలుగో టి20లో శ్రేయస్‌కు ఆడే అవకాశం రాలేదు. అయితే ఈమ్యాచ్‌లో రోహిత్ సూర్యకుమార్,భువనేశ్వర్‌కుమార్, రిషబ్‌పంత్‌లకు విశ్రాంతి కల్పించడంతో తుదిజట్టులో ఆడే అవకాశం వచ్చింది. ఈమ్యాచ్‌ను శ్రేయస్ అయ్యర్ చక్కగా ఉపయోగించుకున్నాడు. ఓపెనర్‌గా వచ్చిన ఆతడు సూపర్‌బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. ఇషాన్‌కిషన్ విఫలం అయినా దీపక్‌హుడాతోకలిసి రెండో వికెట్‌కు కీలకమైన 76 పరుగుల భాగస్వామ్యం తెచ్చాడు. ఈక్రమంలోనే శ్రేయస్ అర్థసెంచరీపూర్తిచేసాడు. సంజుశాంసన్ 15,దినేశ్‌కార్తీక్ 12 పరుగులతో విఫలం అయ్యారు. చివరిలో తాత్కాలిక కెప్టెన్‌గా వచ్చిన హార్థిక్ పాండ్యా 28 పరుగులుచేసాడు. రెండుఫోర్లు, రెండు సిక్సులు కూడా సాధించాడు. అక్షర్‌పటేల్ తొమ్మిదిపరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆయన తొమ్మిదిపరుగుల్లోనే ఒక సిక్స్‌కూడా ఉంది. భారీ షాట్లు ఆడటంతో భారత్ 188 పరుగులు సాధించింది. వెస్టిండీస్ బోలర్లలో ఓడియన్‌స్మిత్ మూడు వికెట్లుతీసాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 13.2 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 89 పరుగులుమాత్రమే చేయగలిగింది. చివరి వికెట్లు పుంజుకుంటే 39 బంతుల్లో విండీస్ వందపరుగులు సాధిస్తేనే గెలిచే సత్తా ఉంటుంది. ప్రస్తుతం షిమ్రాన్ హెట్మేయిర్, హైడెన్ వాల్ష్‌లు బ్యాటింగ్‌చేస్తున్నారు.



## పక్కటెముకల గాయంతో హర్షల్ పటేల్ ఔట్!



**పోర్టాఫ్‌ప్రిన్స్:** వెస్టిండీస్ టూర్‌లో ఉన్న స్పెషలిస్టు బౌలర్ పక్కటెముకల గాయం బారినపడటంతో టి20 స్పెషలిస్టు పక్కకు తప్పుకున్నట్లు తేలింది. గాయం తీవ్రత అధికంగానే ఉంది. అందుకే విండీస్‌తో జరుగుతున్న టి20 సిరీస్‌లో ఆతడు ఇప్పటివరకూ ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు. ఆసియా కప్ 2022 యుఎఇ వేదికగా ఈనెల 27న ప్రారంభం అవుతోంది. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో ఈటోర్నీలో ఆడుతోంది. భారత్‌కు ఈమెగా టోర్నీ ముంగిట ఊహించని షాక్ తగిలింది. వెస్టిండీస్ పర్యటనలో ఉన్న పటేల్‌కు గాయం కారణంగా ఆసియా కప్‌కు హాజరు కాలేకపోవచ్చన్న వార్తలు వెలువడ్డాయి. ఆవేశ్‌ఖాన్ భారీ పరుగులు సమర్పించుకుంటున్నా ఆతడి స్థానంలో హర్షల్‌పటేల్‌ను తీసుకోకపోవడానికి ఇదేకారణమని తెలుస్తోంది. హర్షల్ గాయంనుంచి కోలుకోడానికి కనీసం మూడునెలలు పడుతుందని అంచనా. దీనివల్ల ఆసియాకప్‌తోపాటు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలతో జరిగే టి20 సిరీస్‌లకు కూడా దూరం అవుతున్నాడు. అంతేకాకుండా అక్టోబరులో ఆస్ట్రేలియా వేదికగా జరిగే టి20 ప్రపంచకప్‌లో ఆడటంకూడా అనుమానమే. టి20 స్పెషలిస్టు బౌలర్‌గా పటేల్ ఉన్నాడు. డెత్‌ఓవర్లలో వైవిధ్యమైన బంతులువేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టడంలో పటేల్ దిట్ట. హర్షల్‌పటేల్‌ను మరో భారత బౌలర్ దీపక్‌చాహర్‌తో భర్తీచేసే ఛాన్స్ ఉంది.

## బాక్సింగ్‌లో మరో రెండు పసిడి పతకాలు!



**బర్మింగ్‌హామ్:** కామన్‌వెల్త్‌గేమ్స్‌లో భారత బాక్సర్లు ఆదివారంమరో రెండు బంగారుపతకాలు సాధించారు. మహిళల 48 కిలోల విభాగంలో పోటీపడిన నీతు గంగాస్, పురుషుల 51 కిలోల విభాగంలో పోటీపడిన అమిత్ పంగాల్‌లు పసిడిపతకాల్ని భారత్‌కి అందించారు. ఈరోజు ఫైనల్‌లో ఇంగ్లండ్‌కి చెందిన కిరణ్ మెక్‌డొనాల్డ్‌ని 5:0తేడాతో అమిత్ ఓడించేయగా ఇంగ్లండ్‌కే చెందిన డేమీ జడేని 5:0తో నీతూ ఓడించి పసిడిని కైవసం చేసుకుంది. పదివే లమీటర్ల రేస్‌వాక్‌లోనూ సందీప్ కాంస్యపతకం గెలుపొందాడు. పురుషుల ట్రిపుల్‌జంప్‌లో ఎల్డోస్ పాల్ బంగారుపతకం సాధించాడు. ఇక వివాదాస్పద రీతిలో ఫైనల్‌కి చేరే అవకాశాన్ని చేజార్చుకున్న భారత మహిళల హాకీ టీమ్ ఆదివారం కాంస్యపతకంపోరులో న్యూజిలాండ్‌ని 2:1తో ఓడించేసింది. 2006 తర్వాత కామన్వెల్త్‌గేమ్స్‌లోభారత మహిళల హాకీ టీమ్ పతకం గెలవడం ఇదే తొలిసారి. కామన్వెల్త్‌గేమ్స్‌లోభారత్ పతకాల సంఖ్య 46కి చేరింది. ఇందులో 16 గోల్డ్ మెడల్స్ ఉండగా 12 రజతాలు 18 కాంస్యపతకాలున్నాయి. మొత్తంగా పతకాల పట్టికలో భారత్‌ప్రస్తుతం ఐదోస్థానంలో ఉంది. జాబితాలో ఆస్ట్రేలియా 158 పతకాలతో టాప్‌లో ఉంది. ఆ తర్వాత ఇంగ్లండ్ 155 పతకాలతోకొనసాగుతోంది.

# వర్క్ ఫ్రమ్ హోమ్‌కే ఐటి ఉద్యోగుల ఆసక్తి !

**ముంబై, ఆగస్టు 7:** కరోనా కేసులు గణనీయంగా తగ్గడంతో అత్యధికంగా టెలికం, కన్సల్టింగ్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తిరిగి కార్యాలయం నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ విషయంలో ఐటి కంపెనీల ఉద్యోగుల్లో అత్యధికులు ఇంటి నుంచే పని చేస్తున్నారని ప్రాపర్టీ కన్సల్టెంట్ కొలియర్స్ ఇండియా, కో-వర్కింగ్ ఆపరేటర్ ఆఫీస్ సంయుక్తంగా మే-జూన్‌లో చేపట్టిన సర్వేలో తేలింది. సర్వే ప్రకారం, ఫిబ్రవరి నుంచి కొవిడ్ కేసులు క్షీణించడంతో కార్యాలయాలకు ఉద్యోగుల రాక పెరిగింది. ఫలితంగా 34 శాతం కంపెనీలకు చెందిన ఉద్యోగుల్లో 75-100 శాతం మంది ఆఫీసులకు వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారు. 25శాతం మంది మాత్రమే కార్యాలయానికి వచ్చి పనిచేస్తున్నట్లు 41శాతం కంపెనీలు వెల్లడించాయి. టెలికం, కన్సల్టింగ్ రంగాల్లో 75-100 శాతం, ఐటి, నూతన తరం సాంకేతిక రంగాల్లో 25 శాతం వరకు ఉద్యోగులు కార్యాలయాలకు తిరిగి వచ్చి విధులు చేపడుతున్నారు. హైబ్రిడ్ విధానానికి 53 శాతం కంపెనీలు సై అంటున్నాయి. కార్యాలయాల వికేంద్రీకరణ విధానాన్ని స్వీకరించనున్నట్లు 74 శాతం కంపెనీలు వెల్లడించాయి. వికేంద్రీకరణలో భాగంగా వివిధ ప్రాంతాల్లో ఫ్లెక్స్ సెంటర్లను అద్దెకు తీసుకోవాలని భావిస్తున్నట్లు 49శాతం కంపెనీలు తెలిపాయి. పనిచేయడానికి అనువుగా ఉండే ఫ్లెక్సిబుల్ స్థలం మెట్రోయేతర నగరాల్లో 2022 డిసెంబర్ నాటికి రెండింతలకుపైగా అధికమై 55 లక్షల చదరపు అడుగులకు చేరుకుంటుందని అంచనా. వర్క్‌స్పేస్ వ్యూహం కింద 77 శాతం కంపెనీలు ఫ్లెక్స్ స్పేస్‌ను భాగంగా చేసుకుంటాయని కొలియర్స్, ఆఫీస్ వెల్లడించాయి. 2022 జనవరి-జూన్‌లో 2.75 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో స్థలాన్ని వివిధ కార్యాలయాలు అద్దెకు తీసుకున్నాయి. గతేడాది జనవరి-జూన్‌లో ఇది 1.03 కోట్ల చదరపు అడుగులు మాత్రమే. ఫ్లెక్సిబుల్ వర్క్ స్పేస్ వాటా 13శాతంగా ఉంది.



## బిజినెస్ ఇన్వెస్ట్ గ్రూపులతో జాగ్రత్త..

**ముంబై, ఆగస్టు 7:** పెట్టుబడి, సలహాలు ఇచ్చే వ్యక్తులతో సోషల్ మీడియా మొత్తం నిండిపోయింది. ముఖ్యంగా ఈ ప్లాట్‌ఫాంలలో పెద్ద సంఖ్యలో వ్యక్తులు చురుకుగా ఉన్నారు. వారు నిపుణులైనట్లుగా ప్రజలకు ఏవేంటో సలహాలు, సూచనలు ఇస్తారు. ఫలానా స్టాక్‌లో డబ్బు పెట్టుబడి పెట్టమంటూ వారికి సూచిస్తుంటారు. ప్రారంభంలో ఈ వ్యక్తులు ఉచితంగా చిట్కాలను ఇస్తారు. తర్వాత వారు రుసుము వసూలు చేయడం ప్రారంభిస్తారు. కొందరు వచ్చిన లాభంలో 40శాతం వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. కానీ నష్టం జరిగితే మాత్రం కన్నెత్తి కూడా చూడరు. వెంటనే అదృశ్యమవుతారు. భారతదేశంలోని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై ది గ్లోబల్‌స్టాటిస్టిక్స్‌డాట్‌కామ్ నివేదిక ప్రకారం దేశంలో 53 మిలియన్ల మంది వాట్సాప్ వినియోగదారులు, 370 మిలియన్ల మంది టెలిగ్రామ్ వినియోగదారులు ఉన్నారు. ఈ ఫోరమ్‌లలో పెద్ద సంఖ్యలో వ్యక్తులు చురుకుగా ఉన్నారు. ఈ కన్సల్టెంట్లలో ఎక్కువ మంది వినియోగదారుల నుంచి డబ్బు వసూలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాంటి వారిపై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి క్రమం తప్ప కుండా చర్యలు తీసుకుంటోంది. కొంతమంది వ్యక్తులు 1-2 విలువైన పెన్నీ స్టాక్‌లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి, ధరలను తారుమారు చేసి, బుకింగ్ ప్రాఫిట్‌ల తర్వాత నిష్క్రమిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. అటువంటి పరిస్థితిలో కొత్త పెట్టుబడిదారులు, నష్టాల ఊబిలో చిక్కుకుపోతారు. ఇంకా మరింత గందర గోళానికి కూడా గురయ్యే అవకాశం ఉంది.



## టూ వీలర్ సేల్స్ రివర్స్ గేర్



**ముంబై, ఆగస్టు 7:** దేశవ్యాప్తంగా రిటైల్‌లో వాహన అమ్మకాలు జులైలో 14,36,927 యూనిట్లు నమోదయ్యాయి. 2021 జులైతో పోలిస్తే ఇది 8శాతం తగ్గుదల. ఫెడరేషన్ ఆటో మొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఎఫ్ఎడిఎ) ప్రకారం, క్రితం యేడాదితో పోలిస్తే గత నెలలో ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 5శాతం తగ్గి 2,50,972 యూనిట్లకు వచ్చి చేరాయి. ద్విచక్రవాహనాలు 11 శాతం తగ్గి 10,09,574 యూనిట్లుగా ఉంది. ట్రాక్టర్ల అమ్మకాలు 28శాతం పడిపోయి 59,573 యూనిట్లకు చేరాయి. త్రిచక్ర వాహనాలు 80శాతం అధికమై 50,349 యూనిట్లకు, వాణిజ్య వాహనాలు 27శాతం పెరిగి 66,459 యూనిట్లకు పెరిగాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 95 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 117 |
| విత్ స్కిన్ | (with skin) | 170 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 193 |

## యూనికార్న్‌ల ఐపిఓ కసరత్తు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ఐపిఒకు రావాలనుకుంటున్న 10 యూనికార్న్‌లతో జెపి మోర్గాన్, జపాన్‌కు చెందిన సాఫ్ట్ బ్యాంకు ఇటీవల సమావేశాన్ని నిర్వహించాయి. బెంగళూరులో ఈ నెల 3, 4 తేదీల్లో ఇది జరిగింది. వచ్చే మూడేళ్లలో ఐపిఒకు వచ్చే సన్నాహాలతో ఉన్న స్విగ్గీ, అన్‌అకాడమీ తదితర యూనికార్న్‌లతోపాటు మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు కూడా ఇందులో పాల్గొన్నాయి. మామాఎర్త్, లెన్స్‌కార్ట్, అకో, మీషో, ఎలాక్టిక్‌రన్, ఇన్‌మొబి కూడా ఇందులో పాల్గొన్నాయి. హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, యాక్సిస్ మ్యూచువల్ ఫండ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, యూటిఐ తదితర 14 దేశాలు మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు కూడా పాలుపంచుకున్నాయి. పబ్లిక్ మార్కెట్ ఇన్వెస్టర్లను యూనికార్న్‌లు మెరుగ్గా అర్థం చేసుకునేందుకు, మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు, యూనికార్న్‌ల మధ్య మెరుగైన సమాచార సంప్రదింపులకు వీలుగా ఈ సమావేశం నిర్వహించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గతేడాది వచ్చిన పేటిఎం, జొమాటో సెకండరీ మార్కెట్లో గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న తరుణంలో జరిగిన ఈ భేటీకి ప్రాధాన్యం నెలకొంది.




## వాణిజ్యం

# ఫండ్స్‌లో పెరిగిన సిప్ ఇన్వెస్టర్ల ఖాతాలు

**ముంబై, ఆగస్టు 7:** జూన్ 2022 నాటికి సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) ఖాతాల సంఖ్య ఆల్ టైమ్ హై 5.54 కోట్లకు పెరిగిందని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా తన నెలవారీ పరిశ్రమ డేటాలో పేర్కొంది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ అనేది ఒక పెట్టుబడి ఎంపిక, ఇది పెట్టుబడి దారుడికి ఒకే సమయంలో ఒకేసారి పెట్టుబడి పెట్టడానికి బదులుగా రోజువారీ, నెలవారీ లేదా త్రైమాసిక ప్రాతిపదికన మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టే అవకాశాన్ని కల్పిస్తుంది. ఆమ్ఫీ డేటా ప్రకారం జూన్ 2022 చివరి నాటికి నిర్వహణలో ఉన్న సిప్ ఆస్తులు రూ.5.51 లక్షల కోట్లు కాగా, జూన్ 2022 లో కొత్త సిప్‌లు 17.92 లక్షలకు చేరుకున్నాయి. జులై 31, 2019 నుంచి జూన్30 2022 వరకు నెలవారీగా ఇన్వెస్ట్ చేసిన రూ.1000 సిప్ అంచనా ఆధారంగా టాప్ మ్యూచువల్ ఫండ్ స్కీములు, ఎక్స్‌టెండెడ్ ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్‌లో వాటి పనితీరు తెలుసుకుందాం.

ఈ ఫండ్ జనవరి 1, 2013న ప్రారంభమైంది. ప్రస్తుతం ఇది ఎయుఎంగా రూ.1,711.78కోట్లు కలిగి ఉంది. ఆగస్టు 3, 2022 నాటికి ఫండ్ ఎన్ఎవి రూ.133.11గా ఉంది. ఈ ఫండ్ జనవరి 1, 2013న ప్రారంభమైంది. ప్రస్తుతం దీనివద్ద ఎయుఎంగా 539.75కోట్లు ఉన్నాయి. ఎన్ఎవి ఆగస్టు 3, 2022 నాటికి రూ.22.75గా ఉంది.




# ఝున్‌ఝున్‌వాలా జాక్‌పాట్




**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ఆభరణాలు, వాచీలు, కళ్లద్దాలు తదితర వేరబుల్ ఉత్పత్తుల విక్రయంలోని ప్రముఖ కంపెనీ టైటాన్ జూన్ త్రైమాసికంలో పనితీరు పరంగా మెప్పించింది. దేశంలోని అతిపెద్ద బ్రాండెడ్ ఆభరణాల తయారీదారు అంతకుముందు యేడాది ఇదే కాలంతో పోలిస్తే లాభం 13 రెట్లు పెరిగి 790 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఆదాయం కూడా మూడు రెట్లు పెరిగి 9,487 కోట్ల రూపాయలకు చేరింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో లాభం 18 కోట్ల రూపాయలు, ఆదాయం రూ.3,519 కోట్ల చొప్పున ఉన్నాయి. జ్యుయెల్లరీ విభాగం ఆదాయం 8,351 కోట్ల రూపాయలుగా ఉంది. ఇది అంతకుముందు యేడాది ఇదే కాలానికి 3,050 కోట్ల రూపాయలుగా ఉంది. వాచ్‌లు, వేరబుల్ కేటగిరీ ఆదాయం 293 కోట్ల రూపాయల నుంచి 786 కోట్ల రూపాయలకు వృద్ధి చెందింది. కళ్లద్దాల విభాగం నుంచి ఆదాయం 183 కోట్ల రూపాయలకు పెరిగింది. అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లోనూ మొదటి త్రైమాసికంపై కరోనా మహమ్మారి ప్రభావం ఉందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌లో సాధారణ వ్యాపార కార్యకలాపాలు ఉండడం మెరుగైన పనితీరుకు దోహదపడినట్లు కంపెనీ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14